
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY


★★★★★★



20 అమరావతి కృష్ణా

మంగళవారం 1 ఆగస్టు 2017

● అదిరే కళాక్షేత్రం...



బెజవాడలోని సంగీత నృత్య కళాశాల ఆవరణలో అత్యాధునిక కళాక్షేత్రం రూపుదిద్దుకోనుంది. ప్రస్తుతం ఈ కళాశాల నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఎకరం విస్తీర్ణంలోని భవన సముదాయాన్ని మినహాయించి మిగిలిన మూడు ఎకరాల్లో రూ.10 కోట్లతో కళాక్షేత్రం ఏర్పాటు చేసేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రణాళికలను సిద్ధం చేసింది.

ఎండుతున్న మామిడి



19

దిగవల్లి గ్రామంలో ఎండిపోతున్న మామిడిచెట్లు

ప్రత్యామ్నాయంగా సీడ్ పత్తి

హంతకులను పట్టిచ్చిన కాల్ డేటా

● ఫేస్‌బుక్‌లో అమ్మాయి పేరుతో వల

● 8 మంది అరెస్టు 12

పరిష్కారమే ధ్యేయం


● భూ సమస్యలే లక్ష్యం

● నేటి నుంచి మీ ఇంటికి-మీభూమి

● రైతు సేవలో రెవెన్యూశాఖ

రైతు సమస్యల పరిష్కారానికి అధికారులే వారి ముగింటకు వెళ్లనున్నారు. ఇందుకోసం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం దోహదం కానుంది. నెల రోజుల పాటు రెవెన్యూశాఖ తో పాటు తదితర శాఖలు రైతు సేవలో నిమగ్నం కానున్నాయి. మంగళవారం నుంచి ఊరూరా గ్రామసభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భూములకు సంబంధించిన సమస్యలను గుర్తిస్తారు. ప్రాధాన్యతను బట్టి అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మొత్తంగా రైతుకు న్యాయం జరిగే విధంగా మీ ఇంటికి మీభూమి కార్యక్రమం జరగనుంది.

12



పవన్ జోష్



● గన్నవరం నుంచి సచివాలయం వరకు ర్యాలీ

● దారిపొడవునా అభివాదం

● ట్రాఫిక్ రద్దీతో వాహనాలను మళ్లించిన పోలీసులు

7 లో



అందుబాటులోకి ఎత్తిపోతల

● నాలుగు పథకాల పనులు పూర్తి

● ఆరుతడి పంటలకు సాగు నీరందే అవకాశం

● మరో ఆరు పథకాల ఏర్పాటుకు చురుగ్గా సన్నాహాలు

నందిగామ నియోజకవర్గంలో రూ.75 కోట్లతో చేపట్టిన నాలుగు సాగునీటి ఎత్తిపోతల పథకాలు అందుబాటులోకి వచ్చాయి. ఎట్టకేలకు పథకాల నిర్మాణం పూర్తి కావటంతో ఈ ఖరీఫ్‌లో ఆరుతడి పంటలకు సాగునీరు అందనున్నది. ట్రయల్ రన్‌లో పైపులైనులో లీకులు బయటపడినందున మరమ్మతులు చేసి సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. కొత్తగా మరో ఆరు పథకాలు ఏర్పాటు చేసేందుకు చురుగ్గా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

19



దురదృష్టం వెన్నాడి.. అయినవాళ్లు కానరాని లోకాలకు వెళ్లిపోతే.. వారి మృతదేహాలకు ప్రభుత్వాసుపత్రి మార్చురీలో జరగాల్సిన పోస్టుమార్టం విధి వంచితుల పాలిట శాపంగా మారుతోంది. ఎందుకంటే ఇక్కడ పంచనామా చేయాలంటే మామూళ్లు సమర్పించుకోవాలి. కావాల్సిన వారు చనిపోయి పుట్టెడు దుఖంలో ఉన్నవారి పట్ల ఓ వైద్యుని ధన దాహం అశాంతిని రేపుతోంది. మానసికంగా కుంగదీస్తోంది. ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారు ఎవరు? సామాన్య, మధ్యతరగతి ప్రజలే కదా?! కనీస స్పృహ కూడా లేకుండా మార్చురీలో ఓ వైద్యుడు శవ పోస్టుమార్టంకు కూడా బేరం పెడుతున్నాడు. శవ పంచనామా జరిగితే ప్రభుత్వ రాయితీలు అందుకోవచ్చని పాపం మృతుల బంధువులు ఆశిస్తే.. మీకు వచ్చే ప్రయోజనంలో నాకు ఇచ్చేది ఓ లెక్కా అంటూ శవాల మీద ఆ వైద్యుడు చేసే వ్యాపారం పాపం ఆ వంచితులను ఎంతగానో కుంగదీస్తోంది. ప్రభుత్వాసుపత్రి మార్చురీలోని ఓ వైద్యుడు సాగిస్తున్న అవినీతి దందాపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..



మార్చురీ లోపల దృశ్యం
స్ట్రెచర్‌పై మృతదేహం

శవాల మీద.. 'పైసా వసూల్'!

- పోస్టుమార్టం చేయాలంటే రూ. 10 వేలు సమర్పించాల్సిందే
- ఓ అధికారి ధనదాహం
- విధి 'వంచితుల ఆ'వేదన' తీర్చలేనిది
- అధికారుల ఆదేశాలు బేఖాతర్

(ప్రభుత్వాసుపత్రి)
ప్రభుత్వాసుపత్రిలో పంచనామా చేయటానికి పలు మృత దేహాలు వస్తుంటాయి. అనుమానాస్పద మృతి, ఎంఎల్‌సి, యాక్సిడెంట్ వంటి కేసులు వారు మృతి చెందినప్పుడు తప్పనిసరిగా పంచనామా చేయవలసి ఉంది. ఈ పంచ నామా నిర్వహించటానికి ఓ వైద్యుడు తనకు పది వేలు ప్రసాదంగా సమర్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు విశ్వ సనీయ వర్గాల సమాచారం. పోలీసు వారు కేసు వివ రాలు రాసి పంచనామాకు వైద్యుల వద్దకు పంపుతారు. ఒక హెచ్ఓడితో పాటు ముగ్గురు వైద్యులు పని చేస్తు న్నారు. వీరిలో ఒకరు శవాన్ని చూస్తే ప్రసాదం కొరకు ఉవ్విళ్లూరుతున్నారు. మృతదేహాన్ని పెట్టుకుని సంబంధి కులు రోదిస్తుంటే ఆ వైద్యుని ఆశలన్నీ ఆ శవ పంచనా మాకు వచ్చే ప్రసాదంపైనే ఉంటున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. నెలకు సుమారు 100 దాకా విభా గంలో శవపంచనామాలు జరుగుతున్నాయి. ఆ వైద్యుని వద్దకు పంచనామాకు శవం వెళ్లగానే సంబంధీకులను పిలిపించుకుని బేరసారాలు ఆడుతున్నారు. తనకు పది వేలు ఇస్తేగాని నీకు శవ పంచనామా నివేదిక ఇవ్వడం సాధ్యపడదని తెలుపుతున్నాడు. అయిన వారు చనిపోయి రోదనలో ఉండే వారి సంంబంధీకులు తప్పని పరిస్థితుల్లో అంత ఇచ్చుకోలేమని చెప్పినా, ప్రాధేయపడినా వారికి మీకు నేను శవ పంచనామా ఇవ్వడం కుదరదని చెబుతు న్నాడు. శవ పంచనామా జరిగితే ఆపద్బంధు, చంద్రన్న బీమా వంటి పథకాల ద్వారా మృతుని సంబంధీకులు ప్రయోజనాలు పొందుతారు. అయితే సదరు వైద్యుడు మీకు లభించే ప్రయోజనంలో నేను స్వీకరించేది కేవలం ఐదు శాతం మాత్రమేనని వారికి తాపీగా శెలవిస్తాడు. చనిపోయిన బాధలో తాము ఉంటే ఇదేమి బేరసారాలని శవంపై మరమరాలు ఏరుకునే రకంలా ఈ వైద్యుడున్నా రని పలువురు ఆరోపిస్తున్నారు. మరీ గట్టిగా ఇవ్వలేని వారి వద్ద నుంచి 5 వేలు స్వీకరిస్తున్నట్లు సమాచారం. ఆసుపత్రి సంబంధీకులకు కూడా ఈ విషయంలో ఎటు వంటి మినహాయింపులు లేవని ఖరాకండిగా చెబుతు న్నాడు. ఈ నిజాయితీ అతని విధులపై చూపితే బాగుం టుందని పలువురు బాధితులు రోదిస్తూ తెలియజేస్తు న్నారు. మీ దగ్గర తీసుకునే డబ్బు నా ఒక్కడికే కాదని పై స్థాయి వరకు పంపిణీ చేస్తే మిగిలేది తనకు రెండువేలే నని చెబుతాడు. ఈ విభాగంలో డబ్బులు అడిగిన వారిపై ఏసీబీకి తెలియజేయాలని నెంబర్లతో సహా రాసిన స్టిక్కర్లను ఇతనే తొలగించినట్లు కొందరు తెలియజేస్తు న్నారు. మహిళలు వెళ్లినా వారిపట్ల చులకనగా మాట్లా డుతూ నీకు నివేదిక కావాలంటే పైకం చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడం జరిగింది. వారు ఇతనిని మంద లించినా ఇతనిలో మార్పులేదని తెలుస్తుంది. తక్షణమే ఈ విషయంపై తగు చర్యలు గైకొనాలని బాధితులు తెలియ జేస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

- డాక్టర్ చక్రధర్, సూపరింటెండెంట్

రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాలేదు. అలాంటి ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఇక్కడికి వచ్చేవారు చైతన్యంగా ఉండాలి. ఎవరైనా లంచం అడిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసు కురావాలి.



ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ భవనం




మార్చురీ దగ్గర మృతుల బంధువుల పడిగాపులు



శవ పంచనామా చేస్తున్న పోలీసులు

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 11 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

మిర్చికి మద్దతు

- సత్ఫలితాలనిస్తున్న మార్కెట్‌యార్డ్‌లోని కేంద్రాలు
- బయ్యర్లు ఎక్కువగా హాజరు
- పోటీ పడి మరీ ధర పెంపు
- యార్డుకూ పెద్దయెత్తున ఆదాయం


నందిగామ యార్డులో మిర్చి జరుగుతున్న కొనుగోళ్లు

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మిర్చి కొనుగోలు కేంద్రం సత్ఫలితాలనిస్తోంది. మిర్చి ధరలు క్షీణించిన తరుణంలో ప్రభుత్వం నందిగామ, జగ్గయ్యపేట మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించిన సంగతి విదితమే. ప్రభుత్వం ప్రకటించిన 15 వందల రూపాయల ప్రోత్సాహకం గడువు ముగిసిన తరువాత కూడా రైతులు దళారులబారిన పడకుండా ఉండేందుకు నందిగామ యార్డులో సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఐదు రోజుల పాటు నిరంతరాయంగా కొనుగోళ్లు చేపడుతున్నారు. జూలై 1 నుంచి ఇప్పటి వరకూ మొత్తం 14,653 క్వింటాళ్ల మిర్చిని కొనుగోలు చేశారు. సుమారు ఆరు కోట్ల రూపాయల విలువైన మిర్చిని కొనుగోలు చేశారు. నిత్యం 15 మందికి పైగా బయ్యర్లు వేలంలో పాల్గొని నాణ్యతను బట్టి ధర అందించారు. బయ్యర్లు ఎక్కువగా హాజరు కావడం వల్ల పోటీ పడి మరీ ధర పెంచారు. ఈ ఏడాది అత్యధికంగా ఎనిమిది వేల రూపాయల ధర నందిగామ యార్డులో రైతులకు లభించింది. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు కూడా పెద్దయెత్తున ఆదాయం ఒనకూరుతోంది. ఈనెలలో కొనుగోళ్లు చేసిన మొత్తం నుంచి మార్కెట్ సెస్ రూపంలో ఆరు లక్షల రూపాయల ఆదాయం లభించింది.

స్టోరేజ్ యాజమాన్యాల దోపిడీకి చెక్

గతంలో స్టోరేజ్‌ల నుంచి వ్యాపారులు నేరుగా సరుకును కొనుగోలు చేసి సెస్ చెల్లించకుండా అక్రమ మార్గంలో సరుకును రవాణా చేసేవారు. దీని వల్ల యార్డు ఆదాయానికి గండి పడడంతో పాటు రైతులు కూడా వారి మోసాలకు బలయ్యేవారు. ఒక్కొక్క స్టోరేజ్ వద్ద ఒకరు లేదా ఇద్దరు బయ్యర్లు మాత్రమే ఉండేవారు. స్టోరేజ్‌ల యాజమాన్యంతో కుమ్మక్కై ధరలు తగ్గించి కొనుగోలు చేసేవారు. శాంపిల్ చూసి ధర నిర్ణయించిన తరువాత కాటాలకు సరుకు బయటకు తీసువచ్చిన సమయంలో సరుకు బాగా లేందటూ పేచీలు పెట్టేవారు. సరుకు బయటకు తీసుకువచ్చిన రైతులు తిరిగి లోపల పెట్టలేక ధర తగ్గించి అమ్ముకోవాల్సి వచ్చేది. స్టోరేజ్‌ల వద్ద జరిగే కొనుగోళ్లలో కాటాలలో కూడా పెద్దయెత్తున మోసాలు జరిగేవి. విషయం తెలిసి కూడా వారిని ప్రశ్నించలేక సామాన్య రైతులు తీవ్రంగా నష్టపోయారు. బయ్యర్లు, స్టోరేజ్‌ల యజమాన్యాలు, మధ్యవర్తులు కలసి ఈ తతంగం నడిపేవారు. ఒక్కొక్క లారీకి కనీసం 25 వేల రూపాయల వరకూ స్టోరేజ్‌ల యాజమాన్యాలకు అక్రమ మార్గంలో ఆదాయం వచ్చేది. కొందరు యార్డు సిబ్బంది కూడా ఇందుకు సహకారం అందించి అక్రమార్జనలో పాలు పంచుకునేవారు. యార్డులో కొనుగోళ్లు చేపట్టడం వల్ల ఈ తరహా దోపిడీకి చెక్ పడినట్లయింది. అక్రమార్జనకు అలవాటు పడిన కొందరు స్టోరేజ్ యజమానులు ఇప్పడు కూడా అడపా దడపా సరుకును అక్రమంగా తరలిస్తున్నారు. ఇటీవల యార్డు సిబ్బంది దాడులు నిర్వహించి ఎనిమిది లారీల సరుకును పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సెస్ వసూలుతో పాటు అపరాధ రుసుము కూడా విధించారు. ఈ తరహా వ్యవహారం నడపరాదంటూ ఇప్పటికే రెండు పర్యాయాలు స్టోరేజ్ యజమానులతో మార్కెటింగ్ డీడీ దాసు, కార్యదర్శి గోవిందులు సమావేశాలు నిర్వహించి హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా అక్రమ మార్గంలో సరుకు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలా చేస్తే సరుకు సీజ్ చేయడంతో పాటు స్టోరేజ్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ అనుమతితోనే స్టోరేజ్‌ల నుంచి సరుకు రవాణా జరగాలని హుకుం జారీ చేశారు. ఇదే విధానం కొనసాగితే మార్కెట్ యార్డుకు ఆదాయంతో పాటు రైతులకు కూడా మంచి ధర లభించే అవకాశం ఉంది.

ఇ-ఆఫీసుపై నిర్లక్ష్యం సహించం

అధికారులతో కలెక్టర్ సమీక్ష

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ఇ-ఆఫీస్ నిర్వహణపై నిర్లక్ష్యం తగదని కలెక్టర్ లక్ష్మీకాంతం హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం సందర్భంగా జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు ఇ-ఆఫీస్ అమలు చేయాలన్నారు. ప్రతి ఫైలు ఇ-ఆఫీస్ ద్వారానే రావాలని, మాన్యువల్‌గా పంపవద్దని ఆదేశించారు. దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను గుర్తిస్తామన్నారు. రెవెన్యూశాఖతో పాటు ఎంపీడీవోలు ఇ-ఫైల్స్ అమలులో మెరుగ్గా ఉన్నారని, మిగతా శాఖలు దృష్టి పెట్టాలన్నారు. కొన్నిశాఖలు జీరోలో ఉన్నాయని, తక్షణం స్పందించక పోతే చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలో ఇ-ఆఫీస్ అమలు నూరుశాతం జరగాలన్నారు. అధికారులంతా తమ శాఖల పురోగతికి కృషి చేయాలన్నారు. కోటి మొక్కలు నాటడానికి కృషి చేసిన డిఎఫ్‌వో తో పాటు పూడికతీత పనుల్లో ముందంజలో ఉన్న ఇరిగేషన్ శాఖ అధికారులకు అవార్డు ఇస్తామన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఎంపీడీవో లు బాగా పనిచేశారని కితాబిచ్చారు. కూలీల రోజు వేతనాన్ని 130 నుంచి 150 రూపాయలకు చేయాలన్నారు. ఆగస్టు 5న జిల్లా అధికారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం మచిలీపట్నంలో మెడికల్ క్యాంపులు జరుగుతాయని, అధికారులు హాజరు కావాలని కోరారు. ఆగస్టు 7 నుంచి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.

పట్టిసీమ నీరు చివరి భూములకు చేరాలి

పట్టిసీమ ప్రాజెక్టు నుంచి జిల్లాకు 8 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని, ఈ నీరు చివరి భూములకు సక్రమంగా చేరేందుకు ఆర్డీవోలు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా అధికారులతో మాట్లాడుతూ, పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సాగునీటి సమస్యపై మాట్లాడుతూ, పట్టిసీమ నీటి పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. వారాబందీ పద్ధతిలో కాలువలను పరిశీలిస్తూ అవసరమైన చోట మోటారు పంపు సెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఒక్క ఎకరం పంట కూడా ఎండి పోకూడదన్నారు. పరిస్థితిని బట్టి రెయిన్ గన్స్ వినియోగించాలన్నారు. ఇందుకు అవసరమైన వాటర్ పైపులు, ఆయిల్ ఇంజన్లు తదితర సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. మీ సేవలో పెండింగ్ దరఖాస్తులు ఉండకూడదన్నారు. పెండింగ్ ఉన్న అధికారులపై జరిమానా విధించే విధంగా చర్యలు చేపట్టబోతున్నట్టు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో నీటిపన్ను వసూళ్ళు నామ మాత్రంగా జరుగుతున్నాయన్నారు. 40కోట్లకు గాను 6 కోట్లు మాత్రమే వసూలు చేశారన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు పంట రుణాల పంపిణీ మరింత వేగవంతం కావాలన్నారు. సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, జెసి-2 బి. మార్కండేయులు, ఇన్‌చార్జి డీఆర్వో ఎం. వేణుగోపాలరెడ్డి, ఆర్డీవో సాయిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు విద్యార్థిని నాగమణికి అవార్డు



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ సివిల్ విద్యార్థినికి ప్రభుత్వం కోడె సీతాదేవి స్టేట్ అవార్డు ప్రకటించిందని ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.వి. రామాంజనేయులు చెప్పారు. రాష్ట్రస్థాయిలో పాలిటెక్నిక్ డిప్లమో విద్యలో సివిల్ మహిళా విభాగంలో అత్యంత విశేష ప్రతిభ కనబరిచిన మూడు సంవత్సరాల డిప్లమో విద్యలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి కోడె సీతమ్మ స్టేట్ అవార్డును ప్రభుత్వ మహిళా పాలిటిక్నిక్ కళాశాల వారు ప్రతి ఏటా ఇస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది తమ పాలిటెక్నిక్ సివిల్ విద్యార్థిని జి నాగమణి 96.63 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయి అవార్డును కైవసం చేసుకుందన్నారు. ఈ అవార్డు కింద రూ. 5 వేల నగదు, బంగారు పతకాన్ని ఆగస్టు 15 వ తేదీన కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అందజేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విద్యార్థిని క్యాంపస్ ఇంటర్వ్యూలో సెలక్టు అయి ప్రస్తుతం బెంగళూరు జెఎంసి ప్రాజెక్ట్‌వారి సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. ఆమెను కళాశాల యాజమాన్యం అభినందించారు.

అర్జీల తక్షణ పరిష్కారానికి ప్రాధాన్యం

మచిలీపట్నం-రూరల్: మీ కోసంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ప్రజల నుంచి కలెక్టర్ లక్ష్మీకాంతం అర్జీలు స్వీకరించారు. వాటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు.

● ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామానికి చెందిన పంతగాని కుమార్‌బాబు తన భూమి రిజిస్ట్రేషన్ నిలిచిపోయిందని అర్జీ ఇవ్వగా రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

● బందరు మండలంలోని కరగ్రహారానికి చెందిన షేక్ మౌలాలి ఆర్ఎస్.నెం.263/లో రెండు ఎకరాల 30 సెంట్లు ప్రభుత్వ భూమికి ఎన్‌ఓసి రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ఇప్పించారు.

● గుడివాడ 12వ వార్డుకు చెందిన టి.ఎన్.ఎస్ .రామాంజనేయరాజు కారుణ్య నియామకంపై ఆఫీసు సబార్డినేటు పోస్టుకు కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు అర్జిదారుడు జూనియర్ అసిస్టెంటు పోస్టు కావాలని కోర్టుకు వెళ్లి, మీ కోసంలో కూడా పోస్టు కావాలని దాఖాలు చేయగా నిబంధనల మేరకు వీలుపడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ● ఉయ్యూరు మండలంల ఆకునూరు గ్రామంలో ఆర్ఎస్‌నెం.99/3బిలో ఎం. 0.50 సెంట్లు భూమికి టైటిల్ డీడ్ కోసం పాలడుగు సురేష్ అర్జీ ఇవ్వగా కలెక్టర్ వెంటనే మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బందరు మండలంలోని పెదపట్నంలో అసైన్డ్ భూముల్లో పాత చెరువులు మరమ్మతులు చేసుకోవడానికి, మిగతా భూముల్లో రొయ్యల చెరువులు తవ్వుకోవడానికి అనుమతులు ఇప్పించ వల్సిందిగా రైతులు మీనవల్లి నాగేశ్వరరావు, జి.రవి తదితర రైతులు అర్జీ సమర్పించారు. ● బందరు మండలంలోని కరగ్రహారానికి చెందిన కొల్లాల అ ర్జునరావు వారసత్వంగా తండ్రి ఇచ్చిన భూమి అడంగల్‌లో తన పేరు చేర్చాలని కోరుతూ మీ కోసంలో అర్జీ దాఖలు చేశారు. ● మచిలీపట్నం 22వ వార్డు జవ్వారుపేటకు చెందిన ఎం.డి.ఫాతిమా షాజల్ గతంలో రాజీవ్ సృగృహ పథకంలో గృహ నిర్మాణానికి 3వేల రూపాయలు కట్టినట్లు, తిరిగి ఇప్పించాలని కోరుతూ మీ కోసంలో అర్జీ సమర్పించారు. ● జి.కొండూరులో ఎన్‌హెచ్-221 భూసేకరణలో 42 సెంట్లు పోయిందని, నష్టపరిహారం నేటికి చెల్లించలేదని ముడా శ్యామాలాదేవి మీ కోసంలో అర్జీ దాఖలు చేశారు. ● ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అవినీతీపై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మచిలీపట్నం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సంఘ నాయకులు అర్జీ సమర్పించారు.


మీ కోసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, చిత్రంలో జేసీ చంద్రుడు తదితరులు

● ఏప్రిల్ 2015 నుంచి రెండు సంవత్సరాల రెండు నెలల కాలానికి సంబంధించి జీతాలు రాక పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పరిష్కరిం చాలని ఏపీ ఈ-పంచాయితీ కంప్యూటర్ అపరేటర్ వెల్ఫేర్ సొసైటీ సంఘ నాయకులు మహేష్ ,తదితరులు కలెక్టర్‌కు అర్జీ దాఖాలు చేశారు.

ఈ కార్యక్రమంలో జేసీ గంధం చంద్రుడు, జేసీ-2 డి.మార్కండేయులు, ఇన్‌చార్జీ డీఆర్వో ఎం. వేణుగోపాలరెడ్డి, ఆర్డీవో పి.సాయిబాబు, డీఎస్‌వో నాగేశ్వరరావు, జడ్పీసీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:ఫిదా, కోమల: గౌతమ్‌నంద, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: ఫిదా, **రామకృష్ణ:** గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 4 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 2న

(ఆగస్టు 1వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

పొంగు, తట్టు వ్యాధులను నివారిద్దాం





నాగాయలంక, అవనిగడ్డలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు



ఘంటసాలలో వైద్యఆరోగ్య సిబ్బంది మానవహారం

నాగాయలంక: పొంగు, తట్టు వ్యాధుల నివారణకు ప్రజలంతా సహకరించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డి.జయసుధ అన్నారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వరకు వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పొంగు, తట్టు వ్యాధుల నివారణ వ్యాక్సిన్లపై సోమవారం సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లోను తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ వ్యాక్సిన్లు వేస్తామన్నారు. నాగాయలంక పీహెచ్‌సీలో పది బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కె.సుమతి, ఎ.సుబ్రహ్మణ్యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎం.ఆర్. వ్యాక్సిన్‌పై అవగాహన

పెదకళ్లేపల్లి (మోపిదేవి): ఎం.ఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం పెదకళ్లేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పురవీధుల్లో ర్యాలీగా తిరుగుతూ ఎం.ఆర్ వ్యాక్సిన్ ఆవశ్యకతను వివరించారు. తట్టు, పొంగు రెండు వ్యాధులకు ఒకే వ్యాక్సిన్ వేయించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి విజయబాబు సూచించారు. సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొర్రెపాటి దుర్గానాగేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ పార్థసారథి, షఫిఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ర్యాలీ

అవనిగడ్డ: స్థానిక శ్రీ చైతన్యపాఠశాల విద్యార్థులు తట్టు, పొంగు వ్యాధులపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీని ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావులు ప్రారంభించారు. తట్టు, పొంగు వ్యాధులను అరికట్టాలని నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ ఫణికమలాకర్, ఏఎన్‌ఎంలు రాణి, ఆరోగ్య కార్యకర్త అప్పికట్ల తారక మస్తాన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఘంటసాల: ఘంటసాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌పై సోమవారం గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తట్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, నివారణకు వ్యాక్సిన్ తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. డాక్టర్ హిమబిందు, నాగప్రసాద్, పద్మావతి, జశ్వంత, మార్తమ్మ పాల్గొన్నారు.

రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి

కోడూరు: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపువారికి రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి అని పీహెచ్‌సీ వైద్యాధికారిణి రూబిన్నా మున్నాఫ్ అన్నారు. సోమవారం ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థులతో కలసి రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ వ్యాక్సిన్ వేస్తారని రూబిన్నా అన్నారు. ఈ వ్యాక్సిన్ తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో కోడూరు జడ్పీ పాఠశాల హెచ్‌ఎం పరిశె వెంకటేశ్వరరావు, మన్నె ప్రేమ్‌చంద్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడువు పొడిగించండి

కోడూరు: సబ్సిడీ రుణాల దరఖాస్తులకు గడువు పొడిగించాలని పలువురు లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ రుణాల దరఖాస్తులకు సోమవారంతో గడువు ముగియడంతో పలువురు దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తులు అందజేసేందుకు అధికారులు తక్కువ సమయం కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి గడువు పెంచేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరారు.

'మీ ఇంటికి మీ భూమి' నేటి నుంచి

అవనిగడ్డ రూరల్: అవనిగడ్డ మండలంలో ఆగస్టు 1 నుంచి మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆసియానాయక్ సోమవారం తెలిపారు. దీనిలో భాగంగా ఆగస్టు 1న పులిగడ్డ, 5న దక్షిణ చిరువోలులంక, 8న అవనిగడ్డ, 16న పాత ఎడ్లంక, 19న మోదుమూడి, 23న వేకనూరు, 30న అశ్వారావుపాలెం పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

ముగిసిన ఓటరు నమోదు

● 1636 అర్జీలు స్వీకరణ

నాగాయలంక: మండలంలో 44 పోలింగ్ బూత్‌లలో జూలై 1 నుంచి నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఫారం -6,7,8,8ఏ నుంచి 1636 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ ఎస్.నరసింహారావు తెలిపారు.

వంతులవారీ సాగునీరిస్తే ఆందోళన

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బసవయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆవుల బసవయ్య

కోడూరు: పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల కాకపోవటంతో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు ఆవుల బసవయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వంతులవారీగా సాగునీరు అందిస్తామని అధికారులు ప్రకటించటాన్ని తప్పుపట్టారు. అధికారులు, పాలకుల ప్రకటనలు నమ్మి 25 రోజుల క్రితమే నారుమళ్లు సిద్ధం చేసుకుని సాగుకు శ్రీకారం చుట్టారన్నారు. వరుణుడు కూడా కరుణించడంతో వెదజల్లే పద్ధతిలో సాగు చేపట్టారన్నారు. ఎకరాకు ఇప్పటి వరకు సుమారు రూ.8 వేలు ఖర్చు చేశారన్నారు. ప్రస్తుతం సాగునీరు సమృద్ధిగా అందకపోవడంతో నారుమళ్లు, వెదజల్లిన పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వంతులవారీగా నీటిని అందిస్తే రైతులకు తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు.

ఈస్ట్, సౌత్‌చానల్స్‌కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించకపోతే ఒకటి, రెండు రోజుల్లో మండల వ్యాప్తంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతుల పక్షాన ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు దిగ్బంధం చేస్తామని బసవయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులు మెండు వెంకటకృష్ణారావు, చెక్కా వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శివరామకృష్ణారావు

ఘంటసాల: 'రైతు సేవలో రెవెన్యూశాఖ' కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆగస్టు 1 నుంచి 28వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు సిబ్బందికి సూచించారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, భూమి ఉన్న ప్రతి రైతుకు 1బీ ఫారాలను అందజేసి వాటిలో ఏమైనా తేడాలుంటే సరిచేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయో ఆ ప్రాంత వీఆర్వో, వీఆర్‌ఏలు అప్రమత్తంగా ఉండి రైతులను సభకు తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన ఈ సదస్సుల ఉద్దేశ్యాన్ని వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ విమలకుమారికి వినతిపత్రం అందజేస్తున్న పుల్లారావు

రహదారిని కాపాడండి

● 'మీకోసం'లో తహసీల్దార్‌కు వినతి

మోపిదేవి: మోపిదేవిలంక ప్రధాన రహదారి నుంచి నాగాయితిప్ప దళితవాడకు వెళ్లే రహదారిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలంటూ గ్రామానికి చెందిన సిహెచ్.పుల్లారావు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన 'మీకోసం'లో తహసీల్దార్ జె.విమలకుమారికి వినతిపత్రం అందజేశారు. రోడ్డుకిరువైపులా పలువురు రైతులు ఆక్రమించుకున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. రహదారిని ముళ్లచెట్లు కమ్మేయడంతో ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని వివరించారు. మోపిదేవి వార్పు నుంచి అయోధ్య, పెదకళ్లేపల్లి వరకు కృష్ణానది కరకట్ట రహదారి అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించటం లేదంటూ కోసూరు రామాంజనేయులు, యర్రంశెట్టి రాజేంద్రప్రసాద్‌లు వినతిపత్రాన్ని అందించారు. ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్, పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మానందబాబు, తదితరులు పాల్గొన్నారు.

10 అర్జీలు స్వీకరణ

నాగాయలంక: ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసంలో పలు సమస్యలపై ప్రజల నుంచి 10 అర్జీలను స్వీకరించారు. పింఛన్ల కోసం నాలుగు, గృహనిర్మాణాలకు 5, ఇతర సమస్యలకు ఒక అర్జీ స్వీకరించినట్లు సూపరింటెండెంట్ వి.శ్రీనివాసరావు తెలిపారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

కోడూరు మండలంలో 33..

కోడూరు: స్థానిక మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో వివిధ సమస్యలపై అధికారులు 33 అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం కోసం 14 అర్జీలు, మరుగుదొడ్ల నిర్మాణానికి 12, రెండు రేషన్‌కార్డులు, ఐదు వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తులు అందజేసినట్టు తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. ఏపీవో రవికుమార్, కార్యదర్శులు డేగల ఝాన్సీలక్ష్మి, వై.తాతారావు, వై.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్ఐ నాగవల్లి, వీఆర్వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో నేల సారవంతం

మోపిదేవి: పచ్చిరొట్ట ద్వారా భూసారాన్ని పరిరక్షించుకుంటున్నట్టు రైతులు తెలిపారు. మండలంలో వెంకటాపురం, పెదకళ్లేపల్లి, మోపిదేవి, పెదప్రోలు గ్రామాలో రైతులు ఎక్కువగా జీలుగ పెంపకంపై దృష్టి సారించారు. నారు నాటడానికి ముందు జీలుగను దమ్ములో తొక్కించి భూమిలో కలిపివేయనున్నట్లు వారు చెప్పారు. దీంతో నేల సారవంతమవుతుందని అన్నారు. జీలుగ.. నత్రజనిని భూమికి అందిస్తుందని చెప్పారు. పచ్చిరొట్ట ఎరువుల వల్ల రసాయనిక ఎరువుల వాడకం 50 శాతం వరకు తగ్గుతుందని, నాణ్యమైన దిగుబడులు లభిస్తాయని వ్యవసాయ అధికారులు చెప్పారు.

ట్రాఫిక్ నియంత్రించండి

● రాత్రి వేళల్లో నిఘా పెంచండి ● సిబ్బందికి సీఐ ఆదేశం

నాగాయలంక: నాగాయలంక కూడలిలో ట్రాఫిక్‌ను నియంత్రించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అవనిగడ్డ సీఐ మూర్తి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ పోలీసులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, సెంటర్‌లో వాహనాలు నిలిచిపోకుండా పోలీసులు సదా పర్యవేక్షిస్తుండాలన్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న యజమానులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేలు, పేకాట శిబిరాలపై కూడా నిఘా వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా నిఘాను పెంచి పర్యవేక్షించాలన్నారు. అగంతకులు ఎవరైనా తీర ప్రాంతంలో సంచరిస్తుంటే వారిని అదుపులోకి తీసుకుని విచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎస్సై మణికుమార్, కోడూరు ఎస్సై వై.సుధాకర్, నాగాయలంక ఏఎస్సై పి.వి.రత్తయ్య, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
అవనిగడ్డ
5
కృష్ణా ● మంగళవారం 1 ఆగస్టు, 2017
అవనిగడ్డ । చల్లపల్లి । కోడూరు । మోపిదేవి । నాగాయలంక । ఘంటసాల

11 మందికి ఫిజియోథెరపీ

అవనిగడ్డ: స్థానిక ఎమ్మార్సీ భవనంలో సోమవారం చిన్నారులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. తొలుత వైద్య శిబిరాన్ని ఎంఈవో ఎన్.శివశంకరరావు ప్రారం భించారు. డాక్టర్ వంశీపవన్ 11 మందిని పరీక్షించి చిన్నారుల వ్యాయామంపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఐఈఆర్‌టీలు శ్రీనివాస్, పద్మజ పాల్గొన్నారు.


చిన్నారులను పరీక్షిస్తున్న డాక్టర్ వంశీపవన్


ముళ్లచెట్లతో మూసుకుపోయిన శ్మశానవాటిక


పల్లంగా ఉన్న శ్మశానవాటిక స్థలం


దహన సంస్కారాలు నిర్వహించే కాలువ గట్టు

నిధులున్నా.. అభివృద్ధి నిల్!

శ్మశానవాటికల ఆధునీకరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి అభివృద్ధికి నోచుకోవడం లేదు. నిబంధనల మేరకు పంచాయతీ తీర్మానాలను స్వీకరించినా శ్మశానవాటికల అభివృద్ధికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- ఆధునీకరణకు నోచుకోని శ్మశానవాటిక
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- కాలువగట్టుపైనే దహనసంస్కారాలు
- ఆందోళనలో వెంకటాపురం గ్రామస్థులు

(వెంకటాపురం-మోపిదేవి)

మండలంలోని వెంకటాపురంలో మంగలివానిశంకు డ్రెయిన్ పక్కనే ఉన్న హిందూ శ్మశానవాటికను అభివృద్ధి చేసేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పంచాయతీ పాలకులు తీర్మానాలు అందజేసి మూడు నెలలు గడిచినా శ్మశానవాటిక అభివృద్ధి పనులు మాత్రం ప్రారంభించలేదు. పంచాయతీకి రూ.10 లక్షలు ప్రభుత్వం ఉపాధి నిధులు మంజూరు చేసింది. ఏప్రిల్‌లో నిధులు మంజూరు కాగా, అదే నెలలో అధికారులు తీర్మానాలను స్వీకరించి అంచనాలు రూపొందించారు. అప్పటి నుంచి శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. శ్మశానవాటికను మెరక చేయటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ పరిధిలో ఊరచెరువులు ఎండగట్టి నల్లమట్టి అందుబాటులో ఉన్నప్పటికీ మెరక చేసేందుకు ఏ ఒక్కరూ చొరవ చూపలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలంలో కాలువగట్టుపైనే దహన సంస్కారాలు నిర్వహించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 1.96 ఎకరాల శ్మశాన వాటిక నిండా ముళ్లచెట్లు ఏపుగా ఉన్నాయని, కనీసం మనిషి వెళ్లేందుకు కూడా అవకాశం లేదని ప్రజలు చెప్పారు. ముళ్లచెట్లనైనా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

తీర్మానాన్ని అధికారులకు అందజేశాం
కె.రామకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

శ్మశానవాటికను అభివృద్ధి చేసేందుకు పంచాయతీ తీర్మానాన్ని ఉపాధి అధికారులకు అందజేశాం. పనులు ప్రారంభించేందుకు వారి నుంచి ఆమోదం రావాల్సి ఉంది.

ఆరడుగుల స్థలం కూడా లేదు
పేరుబోయిన సుబ్బారావు



ప్రభుత్వ రికార్డుల ప్రకారం 1.96 ఎకరాల శ్మశానవాటిక స్థలం ఉన్నప్పటికీ కనీసం దహన సంస్కారాలు నిర్వహించుకునేందుకు ఆరడుగుల స్థలం కూడా లేదు. ముళ్లచెట్లు కమ్ముకుని మురికి నీటిగుంటగా ఉంది. వర్షాకాలంలో కాలువ గట్టుపైనే దహన సంస్కారాలు నిర్వహించుకోవాల్సి వస్తుంది.

తక్షణమే అభివృద్ధి చేయాలి
శాకమూరి శివరామకృష్ణ



శ్మశానవాటికలో ఏపుగా పెరిగిన ముళ్లచెట్లను తొలగించి మట్టితో మెరక చేసి అభివృద్ధిపర్చాలి. ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే శ్మశానవాటిక అభివృద్ధి చెందుతుంది.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామ్‌కుమార్

ఘంటసాలను ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దండి

ఘంటసాల: ఘంటసాలను ఆగస్టు 15 నాటికి ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్ సిబ్బందికి సూచించారు. సోమవారం తన కార్యాలయంలో కార్యదర్శులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మండలంలో ఎనిమిది గ్రామాల్లో 438 వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేయాల్సి ఉందన్నారు. తాడేపల్లి, చిలకలపూడి, మల్లంపల్లి, వేములపల్లి, పాపవినాశనం, లంకపల్లి, ఘంటసాల, చిట్టూర్పు గ్రామాల్లో ఐఎస్ఎల్ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈవోపీఆర్‌డీ దాసి సీతారామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం-రైతుల్లో ఆనందం

నాగాయలంక: రుతుపవనాల ప్రభావం కార ణంగా సోమవారం సా యంత్రం మండలంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో రహదారులపై నీరు నిలవడంతో పాదచారులు, వాహనదారులు ఇక్కట్లకు గురయ్యారు. వర్షంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అవనిగడ్డ..

అవనిగడ్డ: గత వారంరోజులుగా భానుడి ప్రతాపంతో భీతిల్లిన ప్రజానీకం సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో సేదతీరారు. మధ్యాహ్న సమయంలో ఎండవేడిమికి రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉంటున్న నేపథ్యంలో ఒక్కసారిగా భారీ వర్షం కురవటంతో ఈ వర్షం కొంతమేర ఉపయోగకారి కాగలదన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

అవనిగడ్డ: బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం ఆయా పాఠశాలల్లో తోటి ఉపాధ్యాయులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.టి.వి.ప్రసాద్‌తోపాటు మరో 13 మందిని పాఠశాల కార్యాలయంలో సన్మానించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమునీశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో సత్కరించారు. రామచంద్రపురంలో హెచ్ఎం, నలుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ఘంటసాల...

ఘంటసాల : స్థానిక మహాత్మాగాంధీ జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఐ.విజయలక్ష్మి, డొక్కు నాన్సి, ఊడత్ పూర్ణచంద్రరావు, నాదెళ్ల బసవేశ్వరరావు, మత్తి హరిగోపాల్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఎం.రాజేశ్వరీ, ఎ.పద్మజ, బి.కమలాకరరావు, టి.పద్మజాకుమారి, కె.సుజాత, ఎం.అరుణ, బి.ఆంజనేయులు, జి.సుబ్బాయమ్మలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. హెచ్ఎం పోతన వెంకటేశ్వరరావు, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో ఉపాధ్యాయులకు సన్మానం

ఏసుపాదం సేవలు అనిర్వచనీయం

- విశ్రాంత అధ్యాపకుడికి ఘన సన్మానం


ఏసుపాదంను సత్కరిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

అవనిగడ్డ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు సంవత్సరాలపాటు పని చేసి, విద్యాభివృద్ధికి ఏసుపాదం అందించిన సేవలు అనిర్వచనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేసిన వెంపటి ఏసుపాదం అభినందన సభ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 33 సంవత్సరాలపాటు విభిన్న హోదాల్లో ఏసుపాదం అందించిన సేవలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఏసుపాదంను పలువురు అధ్యాపకులు, సిబ్బంది పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మొవ్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సూరగం జగన్మోహనరావు, జగన్మోహనరావు, మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ, రామారావు, రఘురామ్, కాజ మహేష్ తదితరులు పాల్గొన్నారు. బచ్చు ఆదినారాయణ ఆధ్వర్యంలో సన్మాన పత్రాన్ని ఏసుపాదంకు అందజేశారు.

వరి సాగులో సీడ్‌డ్రిల్ ఎంతో ప్రయోజనకరం


సీడ్‌డ్రిల్ యంత్రాన్ని పరిశీలిస్తున్న విద్యార్థినులు

వెంకటాపురం (మోపిదేవి): వరిసాగులో సీడ్‌డ్రీల్ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు చెప్పారు. మూడో సంవత్సరం విద్యార్థులు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా మండలంలో వెంకటాపురం విచ్చేశారు. సోమవారం వెదజల్లే పద్ధతిలో సాగు విధానాన్ని పరిశీలించి రైతు పిచ్చేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీడ్‌డ్రీల్ ద్వారా ఎకరాకు 10 నుంచి 12 కేజీల విత్తనాలు సరిపోతాయని రైతులకు వివరించారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లోని రైతులు 20 నుంచి 25 కేజీల వరకు ఎకరాకు విత్తనాలు వేస్తున్నట్లు చెప్పారు. విత్తనాలు మోతాదుకు మించి వేయటం ద్వారా మొక్కలు ఏపుగా పెరిగి పురుగులు, తెగుళ్ల వ్యాపిస్తాయని విద్యార్థులు చెప్పారు. తక్కువగా విత్తనాలు వాడటం ద్వారా మొక్కలు పల్చగా ఉండి గాలి వ్యాపించి తెగుళ్ల బారి నుంచి తట్టుకుంటాయని రైతులకు వివరించారు.

సీడ్‌డ్రీల్ యంత్రంలో 8 అంగుళాలు ఖాళీ ప్రస్తుతం ఉపయోగిస్తున్నారని, ఒక్కొక్క మొక్కకు మధ్య 12 అంగుళాలు ఉండాలని సూచించారు.

నిన్న పంటపొలం.. నేడు ప్రఖ్యాత విద్యాకేంద్రం!

అమరావతిలో తరగతులు ప్రారంభించిన 'విట్'



విట్ యూనివర్సిటీ అమరావతి క్యాంపస్‌లో జరుగుతున్న తరగతులు (ఫైల్ ఫొటోలు)

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

అవి నిన్నమొన్నటి వరకూ పంటభూములు.. మరి నేడో!? విజ్ఞానకాంతులు వెదజల్లే ప్రఖ్యాత విశ్వవిద్యాలయానికి నెలవులు! ప్రజా రాజధానిగా రూపొందుతున్న అమరావతిలోని ఐనవోలు వద్ద నిర్మాణంలో ఉన్న విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో కొద్ది రోజుల క్రితమే తరగతులు ప్రారంభమై, నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిలో విద్యాబోధన మొదలుపెట్టిన తొట్టతొలి ప్రైవేట్ విశ్వవిద్యాలయంగా నిలిచింది. తమిళనాడులోని వెల్లూరు ప్రధాన కేంద్రంగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తన క్యాంపస్‌లను కలిగి ఉన్న ఈ విఖ్యాత యూనివర్సిటీ తరగతుల ప్రారంభంతో అమరావతిలో విద్యాపరిమళాలు గుబాళించడం మొదలైంది!

అమరావతిని ప్రపంచంలోనే పేరొందిన విద్యాకేంద్రంగా మలచాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే క్రమంలో భాగంగా అందులో దేశ, విదేశాలకు చెందిన పలు సుప్రసిద్ధ యూనివర్సిటీలు, విద్యాసంస్థలు తమ క్యాంపస్‌లను నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. అయితే మిగిలిన అన్ని ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కంటే ముందుగా విట్, ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలు తమ క్యాంపస్‌లను చకచకా నిర్మింపజేస్తూ, ఈ విద్యాసంవత్సరం నుంచే వాటిల్లో తరగతుల ప్రారంభానికి చర్యలు తీసుకున్నాయి. ఇప్పటికే లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుపుకున్న ఎస్.ఆర్.ఎం.లో తరగతులు ఆగస్టులో మొదలవబోతుండగా, విట్ తరగతులు మాత్రం గత వారంలో ప్రారంభమయ్యాయి. విట్ క్యాంపస్ ప్రారంభోత్సవాన్ని ఈ ఏడాది సెప్టెంబరులో నిర్వహించనున్నట్లు ఆ యూనివర్సిటీ వర్గాల ద్వారా తెలిసింది.

ఇంజనీరింగ్‌లో 670 మంది.. పీహెచ్‌డీలో 30 మంది..!

రాజధానిలోని వెలగపూడి తాత్కాలిక సచివాలయ సముదాయానికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఐనవోలు శివార్లలో నిర్మాణం జరుపుకుంటున్న విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో తరగతుల ప్రారంభంతో ఆ ప్రాంతం విద్యార్థినీ విద్యార్థులతో కళకళలాడుతోంది. రెండేళ్ల క్రితం వరకూ పంటలతో కనిపించిన భూముల్లో అతి స్వల్పకాలంలోనే రూపుదిద్దుకుంటున్న ఈ విద్యాలయం పలువురి దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది.

విట్ అమరావతి క్యాంపస్‌లో తొలి విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్‌లో 670 మంది ప్రవేశాలు పొందగా, పీహెచ్‌డీలో 30 మంది చేరారు. బీటెక్‌లో సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, డేటా అనలిటిక్స్ స్పెషలైజేషన్‌తో సీఎస్ఈ, నెట్‌వర్క్ సెక్యూరిటీ స్పెషలైజేషన్‌తో సీఎస్ఈ, 5 సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఎంటెక్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌తోపాటు ఇంజనీరింగ్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో పీహెచ్‌డీ కోర్సులను ప్రస్తుతం ప్రారంభించారు. తమ క్యాంపస్‌లో చదువుతున్న డే స్కాలర్లతోపాటు గుంటూరులోని వసతిగృహాల్లో ఉండే విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడ, గుంటూరుల నుంచి 16 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు విట్ ఏపీ రిజిస్ట్రార్ డాక్టర్ సీఎల్వీ శివకుమార్ తెలిపారు. అత్యాధునిక తరగతి గదులతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలున్న విద్యను సముపార్జించేందుకు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులనూ తమ క్యాంపస్‌లో కల్పిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి చేతులమీదుగా సెప్టెంబరులో క్యాంపస్‌ను ప్రారంభింపజేసేందుకు విట్ ఏపీ ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ ఆధ్వర్యంలో సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

నవ్యాంధ్ర అభ్యున్నతికి 'నాటా'

- అమరావతిలో పరిశ్రమల స్థాపనకు ఆస్ట్రేలియాలోని ప్రవాసాంధ్రులు సుముఖం
- ఏపీ ఎన్ఆర్‌టీతో చర్చలు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలో భేటీ
- వెల్లడించిన నాటా ఆస్ట్రేలియా అధ్యక్షుడు డాక్టర్ తిపిర్నేని ప్రసాద్



నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ ప్లానర్ ఇమ్రాన్ అమ్జాద్

నాటా లోగో

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : ఆస్ట్రేలియాలో నివసిస్తున్న తెలుగు విద్యార్థులు, వృత్తి నిపుణుల సమస్యల పరిష్కారానికి నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్(నాటా) గత రెండేళ్లుగా పని చేస్తోంది. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రా కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ అక్కడి తెలుగు వారికి ఇండియన్ హై కమిషన్(ఇండియన్ ఎంబసీ)కి వారధిగా ఉంటోంది. కాన్‌బెర్రాలో మే, 2015లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరాలైన మెల్‌బోర్న్, పెర్త్, అడిలైడ్, డార్విన్, హోబర్ట్‌లలో గత ఏడాది తన అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంది. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమంది భారతీయ సంతతికి చెందిన వారు ఉంటే వారిలో 1.5 లక్షల మంది ఒక్క నవ్యాంధ్ర నుంచే ఉన్నారని సంస్థ అధ్యక్షుడు తిపిర్నేని ప్రసాద్ ఆంధ్రజ్యోతితో ఫోన్‌లో మాట్లాడుతూ తెలిపారు. గత మూడేళ్లుగా ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు వేమూరి రవి కుమార్ ఆధ్వర్యంలో నవ్యాంధ్రలో పారిశ్రామికాభివృద్ధికి ఆస్ట్రేలియాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులతో ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. అమరావతిలో పరిశ్రమల స్థాపనకు త్వరలో సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో ఎంవోయులు కుదుర్చుకుని పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా తమను సంప్రదించిన తెలుగు వారి బాగోగులకు తమ సంస్థ బాధ్యత వహిస్తోందని తెలిపారు.

ఆస్ట్రేలియాలోని తెలుగువారికి ఆర్థిక సలహాలు

ఈ క్రమంలోనే నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రా నగరంలోని గుంగాలిన్ లైబ్రరీ కాన్ఫెరెన్స్ హాల్‌లో ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ నిపుణులతో సోమవారం ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రీడమ్ ఫైనాన్స్‌కు చెందిన ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ ప్లానర్ ఇమ్రాన్ అమ్జాద్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో కాస్ట్‌ఆఫ్ లివింగ్ పెరిగిన వైనాన్ని గణాంకాలతో కళ్లకు కట్టారు. భవిష్యత్తు అవసరాలకు డబ్బును పొదుపు చేసుకునే మార్గాలను విశదీకరించారు. నాటా సభ్యులకు రాయితీపై తన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎ.ఎన్.జ్ మార్టిగేజ్ లెండర్ సంస్థకు చెందిన సైరా ఫరాజ్ మాట్లాడుతూ మార్టిగేజ్ రుణాలపై రాయితీ పథకాలపై నాటా సభ్యులకు అవగాహన కల్పించారు. రెడ్‌బ్రిక్ ప్రాపర్టీ గ్రూప్‌కు చెందిన నిపుణులు నళిన్ రత్నాయకే, అనిష్ సెబాస్టియన్‌లు మట్లాడుతూ ఆస్ట్రేలియాలో ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. నాటా సభ్యులకు రాయితీలతో కూడిన సేవలు అందిచండానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాటా అధ్యక్షుడు తిపిర్నేని ప్రసాద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆస్ట్రేలియాలో తెలుగు వారినందరినీ ఒకతాటి మీదకు తీసుకువచ్చామని, వారి ఆర్థిక, సామాజిక భద్రతకు తాము పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాటా ఉపాధ్యక్షురాలు శిరీష.పి, నాటా కార్యదర్శి కొమ్మన కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అనిల్‌కుమార్ కొర్నెపాటి తదితరులు పాల్గొన్నారు.

లాం నుంచే పాలన

- అగ్రి వర్సిటీ.. గుంటూరు నుంచి లాంకు తరలింపు



ఆంధ్రజ్యోతి, అమరావతి: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిపాలన విభాగం లాంలో కొలువు తీరుతోంది. ప్రస్తుతం గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని పరిపాలన విభాగాన్ని లాంఫాంలో కొత్తగా నిర్మించిన ఫ్యాకల్టీ భవనంలోకి తరలిస్తున్నారు. గురువారం నుంచి లాంలోనే పాలన అందించాలని వర్సిటీ అధికారులు నిర్ణయించారు. తొలి విడతగా వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు పది మంది ముఖ్య అధికారులు లాంలోని ఫ్యాకల్టీ భవనంలోకి తరలివెళ్లనున్నారు. ఇందుకోసం లాంలోని ఫ్యాకల్టీ భవనంలో ఏర్పాట్లు చేస్తున్నారు. వీసీ, రిజిస్ట్రార్ ఛాంబర్లు, కాన్ఫరెన్స్ హాలులో ఫర్నిచర్ సిద్ధం చేశారు. వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెక్షన్, కంప్ట్రోలర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్, పాలిటెక్నిక్ కోఆర్డినేటర్, డీన్ కమ్యూనిటీ సైన్స్, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ ఆయా విభాగాలు తొలివిడత లాంకు తరలిస్తున్నారు. తర్వాత ఇతర విభాగాలను తరలించనున్నట్లు చెప్తున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ప్రధాన కార్యాలయం, పరిపాలన విభాగాలను 2015 ఫిబ్రవరిలో గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని విజయదుర్గా అపార్ట్‌మెంట్‌కు తరలించారు. ఏపీలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు రాజధాని సమీపంలోని లాంఫాంలో దాదాపు 900 ఎకరాలు సిద్ధం చేశారు. లాంలో వర్సిటీ నిర్మాణానికి 2015 నవంబరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. జాతీయ ప్రయోజనాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించతలపెట్టిన ఈ విశ్వవిద్యాలయ మాస్టర్ ప్లాన్ రాకలో జాప్యం వల్ల పనులు చేపట్టలేదు. ముందుగా 2016లో ఫ్యాకల్టీ భవనాన్ని నిర్మించారు. ఇప్పుడు ఇందులోనే వర్సిటీ పరిపాలన యంత్రాంగం కొలువు తీరుతోంది.

పెచ్చుమీరుతున్న ఆర్ఎస్ఎస్ దాడులు

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కాళ్లపై పడిన అధికార, ప్రతిపక్షాలు
- గుజరాత్ కేంద్రంగా దేశంలో రెచ్చిపోతున్న మాఫియాలు
- జిల్లాకు చేరుకున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ నారాయణ


లాంగ్ మార్చ్ సందర్భంగా గుంటూరు నగరంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తల ర్యాలీ


మాట్లాడుతున్న సీపీఐ నారాయణ


చిలకలూరిపేటలో ప్రసంగిస్తున్న అపరంజిత్

గుంటూరు (సంగడిగుంట): తెలుగు రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్షాలు సిగ్గువిడిచి కాషాయీకరణ కాళ్లపై పడ్డాయని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. కేరళ వంటి చిన్న రాష్ట్రంలో జరిగిన ఒక్క సంఘటనకే కేంద్ర హోం మంత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారని, దేశంలో భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నాయకులు రోజు చేసే దాడులకు కేంద్రం ఎందుకు స్పందించడం లేదన్నారు. జూలై 15వ తేదీ కన్యాకుమారి నుంచి ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్‌మార్చ్ సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు మహిమా గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన సభలో నారాయణ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గుజరాత్ కేంద్రంగా ఆర్థిక దోపిడీ జరుగుతోందన్నారు. డ్రగ్స్ మాఫియాలు దేశంపై దాడి చేస్తున్నాయన్నారు. రాజ్యాంగబద్ధమైన రెండు అత్యున్నత పదవులు ఆర్ఎస్ఎస్ నాయకులు చేపట్టటంతో లౌకికవ్యవస్థకే ప్రమాదం ఏర్పడిందన్నారు. గుజరాత్‌కు చెందిన మాంసం ఎగుమతిదారులు డబ్బులిస్తే అడ్డంకులు చెప్పడం లేదని, ఇవ్వనివారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు.

పవన్ సీఎంను కలిస్తే అభ్యంతరం ఏముంది..

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కలవడం తమకు అభ్యంతరం లేదన్నారు. కేవలం ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రిని ఎవరైనా కలవవచ్చని, తాము కూడా చాలాసార్లు కలిశామన్నారు. వెంకయ్యనాయుడికి శేషజీవితం ప్రశాంతంగా గడుపుకొనేందుకు ఉపరాష్ట్రపతి పదవిని ఇచ్చారన్నారు. కేటీఆర్, లోకేష్‌లు కొత్త బిచ్చగాళ్ల మాదిరిగా వ్యవహరిస్తున్నారన్నారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలి ..

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి విశ్వజిత్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు కుదించుపోతుండగా ప్రైవేటు రంగంలో అవకాశాలు రాక ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు నిరాశలో మునిగిపోతున్నారన్నారు. ర్యాలీ గుంటూరు చేరిన సందర్భంగా స్థానిక సీపీఐ నేతలు జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి, ప్రజానాట్య మండలి సభ్యులు స్వాగతం పలికి చుట్టుగుంట సెంటర్ నుంచి మహిమా గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేఎన్‌యూ విద్యార్థి నాయకురాలు అఫాయిసా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యను ప్రాథమిక హక్కుగా చట్టబద్ధం చేయాలి : అపరంజిత్ రాజా

చిలకలూరిపేట అర్బన్ : ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ విద్యను ప్రాథమిక హక్కుగా ప్రభుత్వం చట్టబద్ధం చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకురాలు అపరంజిత్‌రాజా డిమాండ్ చేశారు. లాంగ్‌మార్చ్ చిలకలూరిపేటకు చేరిన సందర్భంగా మాట్లాడుతూ స్వదేశీ విద్యాలయాలను బలోపేతం చేయడంతోపాటు పరిశోధన రంగానికి నిధులు కేటాయించాలన్నారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి తిరుమలైరామన్, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు వలిఉల్లాఖాద్రి ప్రసంగించారు. లాంగ్‌మార్చ్‌కు వచ్చిన జాతీయ నాయకులను చిలకలూరిపేట ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి షేక్ సుభాని సత్కరించారు. రాష్ట్ర కార్యదర్శి లెనిన్, అఫ్సర్, సీపీఐ నాయకులు సీఆర్ మోహన్, వెంకటేశ్వరరావు, రామారావు, రామసుబ్బాయమ్మ, నిర్మల పాల్గొన్నారు.

వచన కవిత్వ మార్గదర్శి కుందుర్తి

- డాక్టర్ పాపినేని శివశంకర్

గుంటూరు(సాంస్కృతికం): వచన కవిత్వ మార్గదర్శి కుందుర్తి ఆంజనేయులని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం, అన్నమయ్య కళావేదికపై కేంద్ర సాహిత్య అకాడమి, అమరావతి సాహితీ మిత్రుల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కుందుర్తి సాహిత్య సమాలోచన సభా కార్యక్రమం జరిగింది. సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రావి రంగారావు అధ్యక్షత వహించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ భాష, భావం, శిల్పంలోనూ కుందుర్తి దేశీయ కవి అని, వ్యవహారిక భాషలో వచన కవిత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. డాక్టర్ రావి రంగారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కవిత్వం రాయాలని ప్రోత్సహించిన కవి కుందుర్తి అన్నారు. వచన కవితా పితామహుడుగా మన్ననలు అందుకున్నారన్నారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వచన కవిత్వ రచన సంవిధాలను యువకుల్లో ప్రచారం చేసిన కవి కుందుర్తి అన్నారు. కుందిర్తి కవిత్వంలో రూప చిత్రాలు, ప్రజలందరికీ బాగా పరిచయమైనవి కావడంతో వచన కవిత్వానికి ప్రజా కవిత్వం పర్యాయ పదంగా నిలిచిందన్నారు. సాహితీవేత్త శైలజా మిత్ర మాట్లాడుతూ కవిత్వం సమాజాన్ని మార్చి తీరుతుందని నమ్మి కవిత్వం రాసిన చిత్తశుద్ధి కలిగిన కవి కుందుర్తి అన్నారు. డాక్టర్ గొట్టిముక్కల స్వర్ణలత వచనా కవితా ఉద్యమం గురించి, డాక్టర్ గోటేటి లలితా శేఖర్ కుందుర్తి రాసిన నగరంలో వాన గురించి వివరించారు.


సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ పాపినేని శివశంకర్

పవన్ జోష్

- గన్నవరం నుంచి సచివాలయం వరకు ర్యాలీ
- దారిపొడవునా పవన్ అభివాదం
- హోటల్ వద్ద యువత హడావిడి
- వాహనాల దారి మళ్లింపు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : బెజవాడలో జనసేన జోష్ కనిపించింది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలపై సీఎంతో చర్చించడానికి ఆ పార్టీ నేత పవన్ కల్యాణ్ సోమవారం విజయవాడ వచ్చారు. అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుంచి వెలగపూడి లోని సచివాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్లు, మోటారుసైకిళ్లపై పార్టీ జెండాలతో హడావిడి చేశారు. దారి పొడవునా పవన్ వాహనంలో నుంచి బయ టకు వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరిగి పోవడంతో పోలీసులు ర్యాలీలోని కొన్ని వాహనాలను దారి మళ్లించారు. బైక్‌లను ఒక మార్గంలోకి, కార్లను మరో మార్గంలోకి పంపించారు. బెంజ్ సర్కిల్ వద్దకు వచ్చే సరికి మోటారు బైక్‌లను ఎంజీ రోడ్డులోకి పంపించారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పవన్ బస చేసిన మురళీ ఫార్చ్యూన్ హోటల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన వాహనాలను మళ్లించారు. పవన్‌ను చూడడానికి అభిమానులు భారీగా తరలిరావడంతో సందడి కనిపించింది.



సచివాలయం ఉద్యోగుల కోసం..
నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

ఆంధ్రజ్యోతి, అమరావతి: సచివాలయ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆగస్టు 1, 2 తేదీల్లో రెండు రోజులపాటు వెలగపూడి సచివాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో (ఈనెల ఒకటి, రెండు తేదీల్లో) ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారన్నారు. కార్డియాలజీ, గైనకాలజీ, యూరాలజీ, థైరాయిడ్ సమస్యలపై ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. విజయవాడకు చెందిన ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని సచివాలయంలోని మూడో బ్లాక్‌లో ఉన్న ఉద్యోగుల అసోసియేషన్ హాలులో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

సీఆర్‌డీఏ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయ కమ్యూనికేషన్స్ విభాగంలో నూతనంగా భర్తీ చేయనున్న మేనేజర్ (మీడియా రిలేషన్స్), వెబ్ డిజైనర్ పోస్టుల కోసం సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఉద్యోగాల కోసం వరుసగా 8, 9 మంది చొప్పున హాజరయ్యారు. వీరిని సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ వి.రామమనోహరరావు సారథ్యంలోని ఆరుగురితో కూడిన బృందం ఇంటర్వ్యూ చేసింది. ఫలితాలు వారం, 10 రోజుల్లో వెలువడతాయని తెలుస్తోంది. కొద్ది వారాల క్రితం నోటిఫికేషన్ ఇవ్వగా, పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ప్రాథమిక వడపోత అనంతరం ఈ 2 పోస్టులకు కలిపి మొత్తం 17 మందికి ఇంటర్వ్యూ లేఖలు పంపగా, వారందరినీ సోమవారం ఇంటర్వ్యూలు చేశారు. కాగా.. ఈ పోస్టుల్లో ఎలాగైనా నియమితులవ్వాలని భావిస్తున్న కొందరు అభ్యర్థులు వివిధ మార్గాల ద్వారా తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో కొందరు రాజకీయ పలుకుబడి కలిగిన వారిని ఆశ్రయించగా, ఇంకొందరు అధికార వర్గాలతో తమకున్న పరిచయాలను ఉపయోగించుకుని, ఎంపికయ్యేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం.

చారిత్రక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక

- రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా

యడ్లపాడు : రాష్ట్రంలోని చారిత్రక ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చారిత్రక కొండవీడుకోట ప్రాంతాన్ని ఆయన తన బృందంతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ, పురావస్తు శాఖలతో కలసి కొండవీడుకోట అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌ను నాలుగు నెలల్లో రూపొందించి ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. కొత్తపాలెం వైపు నుంచి కొండలపైకి 5.1 కి.మీల ఘాట్‌రోడ్డును, కోట వైపు నుంచి మెట్ల మార్గాల నిర్మాణంపై పర్యాటకశాఖ దృష్టి పెట్టిందన్నారు. కొండవీడు కొండలన్నీ అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్నాయని సాధారణ ప్రదేశంలో మాదిరిగా అటవీ భూములలో నిర్మాణాలు సాధ్యం కాదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అటవీశాఖ, పురావస్తు శాఖల అనుమతులు, చట్టాలకు లోబడి పనులు చేయాల్సి ఉందన్నారు. ఘాట్ రోడ్డు పూర్తయిన తరువాత దేవాలయాలను, పురాతన కట్టడాలను అభివృద్ధి చేయడంతోపాటు వాటిని కలుపుతూ రహదారులను నిర్మించాల్సి ఉందన్నారు.

కొండపల్లి అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం

కొండపల్లి కోట అభివృద్ధికి సంబంధించి మాస్టర్‌ప్లాన్ సిద్ధమైందన్నారు. అభివృద్ధి కోసం గతంలో రూ.3.5కోట్లు కేటాయించారని, ప్రస్తుతం మరో రూ.4కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఏడాదిలోగా కొండపల్లి కోటను గోల్కొండ కోట లాగా తీర్చిదిద్ది పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.

సి కేటగిరి ఎంబీబీఎస్ సీట్లకు ఫీజు భారం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీ కేటగిరీ సీట్లకు ఫీజు భారం పడింది. ఈ కారణంగా ఎంబీబీఎస్‌లో సి కేటగిరీలో 222 సీట్లు మిగిలిపోయాయి. ఆదివారం రాత్రి 11 గంటలకు బి, సి కేటగిరి సీట్లకు హెల్త్ యూనివర్సిటీలో కౌన్సెలింగ్ ముగిసింది. బీ కేటగిరీలో 730 సీట్లు ఉండగా, అన్నీ భర్తీ అయ్యాయి, సి కేటగిరీలో 343 సీట్లు ఉంటే వాటిలో 121 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. సి కేటగిరీ సీట్లకు ఏడాదికి రూ.30లక్షలు ఫీజు చెల్లించాల్సి రావడంతో చాలామంది వెనుకంజ వేసినట్లుగా సమాచారం. అయితే ఆగస్టు మూడోవారంలో రెండో కౌన్సెలింగ్‌లో ఎన్ని సీట్లు భర్తీ అవుతాయన్నది వేచి చూడాల్సి ఉందని చెబుతున్నారు. బిడీఎస్‌లో బి కేటగిరిసీట్లు 136, సి కేటగిరి సీట్లు 166 మిగిలాయి.



ఎయిర్‌పోర్టులో స్వాగతం పలుకుతున్న అభిమానులు

జనసేన అధినేత పవన్‌కు ఘన స్వాగతం

ఎయిర్‌పోర్టు(గన్నవరం) : జనసేన అధినేత, ప్రముఖ సినీ హీరో పవన్‌కళ్యాణ్‌కు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. సోమవారం ఉదయం 9.30గంటలకు విశాఖపట్నం నుంచి ఇక్కడికి విచ్చేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్, జనసేన సేవాదళ్ నాయకులు పోతుల మహేష్, అమ్మిశెట్టి వాసు, రాయపూడి వేణుగోపాలరావు, రియాజ్ తదితరులు పూల బొకేలతో స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన సీఎం చంద్రబాబును కలిసేందుకు అమరావతి వెళ్లారు.

అభిమానుల సందడి

జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావటంతో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సందడి వాతావరణం చోటు చేసుకుంది. సీఎం కళ్యాణ్ అంటూ నినాదాలతో హోరెత్తింది. పవన్ కళ్యాణ్ బయటకి రావటంతో కార్యకర్తలు కలిసేందుకు దూసుకు వచ్చారు. కారు ఎక్కగానే అభిమానులు, కార్యకర్తలు కారును చుట్టు ముట్టారు. కొద్దిసేపటికి కారు దిగి అభివాదం చేసి వెళ్లిపోయారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న పోలీసులు

వీర జవాన్‌కు కన్నీటీ వీడ్కోలు

ఉయ్యూరు: శ్రీనగర్‌లో విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వడ్డపల్లి వీరబాబుకు ఉయ్యూరులో సోమవారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక కాపుల రామాలయం సెంటర్‌కు చెందిన వడ్డపల్లి వీరబాబు(27) నాలుగు సంవత్సరాలుగా శ్రీనగర్‌లో ఉడి-2 యూనిట్‌లో జవాన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 16న కొండపైనుంచి ప్రమాదవశాత్తు జారి తీవ్రంగా గాయపడి అక్కడ వైద్యశాలలో చికిత్స పొందుతూ 29న మృతి చెందాడు. మృతదేహాన్ని ఆశాఖ సిబ్బంది సోమవారం ఉదయం ఉయ్యూరు తీసుకురాగా హిందూ శ్మశాన వాటికలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు ఎన్‌డీఆర్‌ఎఫ్ ఏసీ జె.సెంథిల్ కుమార్ వీరబాబు మృతదేహంపై జాతీయ పతాకం కప్పి నివాళులర్పించారు. హైదరాబాద్ విమానాశ్రయం సీఐఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.కృష్ణ, ఉయ్యూరు సీఐ సత్యనారాయణ, పట్టణ, రూరల్ ఎస్సైలు రాంబాబు, రామారావు, సిబ్బంది వీరబాబుకు నివాళులర్పించారు. స్థానిక నాయకులు కె.వాసు, వి.శ్రీనివాస ప్రసాద్, ఓంకార్‌తోపాటు పలువురు వీరబాబు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలి

మైలవరం: లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో మెలిగి మొదటి సంవత్సరం విద్యార్థులతో చెడుగా ప్రవర్తించకుండా ఉండాలన్నారు.

చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి

విజయవాడ: చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యాక్సిన్ ప్రాధ్యాన్యత వివరిస్తూ సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 40 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా వ్యాక్సిన్‌ను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ పంపిణీ నిర్వహణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, నర్సులు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లకు తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నగరంలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, హై రిస్కీ ప్రాంతాల్లో కూడా వ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. వ్యాక్సిన్ ప్రాధాన్యతపై తల్లి తండ్రులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యాక్సిన్ పంపిణీకి ఆయా గ్రామాల, మండల ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపైన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఆర్.నాగమల్లేశ్వరి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టీవీఎస్‌ఎన్ శాస్త్రీ, డీపీఎంవో డాక్టర్ సుబ్రమణ్యం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

ఆదాయ పన్ను దాఖలు ఇలా..

● **రిటర్న్ దాఖలకు ఆగస్టు 5వరకు గడువు పొడిగింపు**

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

ఆదాయ పన్ను శాఖ నుంచి రిటర్న్ దాఖలు చేయలేదని నోటీసు వస్తే కంగారు పడక్కర్లేదు. నోటీసుపై స్పందించడానికి స్పష్టమైన వెసులు బాటు ఉంది. రిటర్న్ దాఖలు చేయడానికి జూలై 31 వతేదీ ఆఖరు తేదీ, అని గడువు పొడిగించే అవకాశం లేదని ఆదాయ పన్నుశాఖ సోమవారం ఉదయం వరకు ప్రకటించింది. అయితే మధ్యాహ్న సమయానికి రిటర్న్ దాఖలు చేయడానికి ఆగస్టు ఐదు వరకు గడువు పొడిగిస్తున్నట్లు ప్రకటన చేసింది.

ఏదైనా గడువులోపల రిటర్న్లు దాఖలు చేయకపోయినా, లేదా ఇతరత్రా పొరపాట్లు జరిగినా ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేస్తుంది. ఇది సర్వసాధారణ ప్రక్రియ నోటీసుపై స్పందించేందుకు చాలా వెసులు బాటు ఉంది. ఆదాయ పన్నుశాఖ నిబంధనల మేరకు నోటీసుపై ఎలా స్పందించవచ్చో చూద్దాం.

రిటర్న్లలలో తప్పులు దొర్లినా, పన్ను బకాయి పూర్తిగా చెల్లించకపోయినా, మినహాయించుకున్న పన్ను (టీడీఎస్)ను రిఫండ్ చేయాలని కోరి, అందులో నికర ఆదాయం ఎంతో తెలియపరచకపోయినా, రిటర్న్ ఫారంలోని పేరు పాన్ కార్డులోని పేరుకు పోలిక లేకపోయినా, పన్ను కట్టి ఆదాయ వివరాలు తెలియచేయకపోయినా ఇంకా ఇటువంటి పలు సందర్భాల్లో ఆదాయ పన్నుశాఖ నోటీసు జారీ చేస్తుంది.

స్పందనకు ఎంత సమయం?

ఆదాయ పన్నుశాఖ ఇచ్చిన నోటీసుపై స్పందించేందుకు 15 రోజులు సమయం ఉంటుంది, సంబంధిత అధికారి నుంచి సమాచారం వచ్చినప్పటినుంచి 15 రోజులు లెక్కించాల్సి ఉంటుంది. అయితే ఈ గడువు లోపల స్థానిక ఎస్సెసింగ్ ఆఫీసర్‌ను రిటర్న్‌దాఖలు చేయడానికి మరింత సమయం కావాలని రాత పూర్వకంగా కోరవచ్చు. వచ్చిన నోటీసుపై స్పందించకుంటే దాఖలు చేసిన రిటర్న్‌ను విలువ లేనిదిగా పక్కన పడేస్తారు.

అప్పుడు ఏం చేయాలి?

ఇన్ కంటాక్స్ ఫైలింగ్ సైట్‌కు వెళ్లాలి. రిటర్న్‌కు సంబంధించి అసెస్‌మెంట్ ఇయర్‌కు ఖచ్చితమైన ఫారాన్ని డౌన్‌లోడు చేసుకోవాలి. ఆ తరువాత సెక్షన్ 139(9) ప్రకారం నోటీసుకు స్పందన అన్న ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అందులో తప్పులు దొర్లిన రిటర్న్‌ను చూసుకోవచ్చు. ఈ ఫైలింగ్ చేసేటప్పుడు దొర్లిన తప్పులను సరిచేసుకొని, సరి చూసుకోవాల్సి ఉంటుంది. నోటీసులో సూచించిన పాస్‌వర్డ్ మేరకు రిటర్న్‌ను అప్‌లోడు చేయాలి.

సెక్షన్ 143(1) ఇలా?

సెక్షన్ 143(1) ఫైల్ చేసిన రిటర్న్లను గురించి తెలియచేసే ప్రక్రియ. ఈ సెక్షన్ ప్రకారం మూడు నోటీసులు వస్తాయి. ఒక నోటీసు దాఖలు చేసిన రిటర్న్‌లో అన్ని వివరాలు ఖచ్చితంగా ఉన్నాయని తెలియజేస్తుంది.

రెండో నోటీసు అధిక పన్ను చెల్లిస్తే దానిని గురించి తెలియచేస్తుంది. మూడో నోటీసు ఆదాయ పన్ను చెల్లించాల్సిన మొత్తం కన్నా తక్కువ చెల్లించారని తెలియజేస్తుంది. నోటీసు అందిన 30 రోజుల్లోగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. రిటర్న్‌లో తప్పులే లేవని, ఇంకా దానిలో సవరించడానికి ఏమీ లేదని అనుకుంటే రిఫండ్ మొత్తం బ్యాంక్ అక్కౌంట్ నంబరుకు జమ అవుతుంది. ఇంకా రిటర్న్లకు సంబంధించి, ఇతరత్రా లావాదేవీల గురించి అనేక వివరణలు ఆదాయ పన్నుశాఖ వైబ్‌సైట్‌లో స్పష్టంగా ఉన్నాయి.

చింతలపూడితో పశ్చిమకృష్ణా సస్యశ్యామలం

ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

ఎ.కొండూరు : చింతలపూడి ఎత్తిపోతల పథకంతో పశ్చిమకృష్ణా సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. మండలంలోని చీమలపాడులో టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకుంటే రానున్న రోజుల్లో ప్రతిపక్ష వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.రాష్ట్ర విభజన సమయంలో రూ.16వేల కోట్లు లోటు నేడు రూ.24వేల కోట్లకు చేరిందని అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిపై నమ్మకంతో 33 వేల ఎకరాలు భూమిని రాజధానికి రైతులు ఇచ్చారని, వారి ఆశయాలకు అనుగుణంగా సింగపూర్ సౌజన్యంతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి కృషి జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లాలను అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. యువనేత నారా లోకేష్ మంత్రిగా ఐటీని రాష్ట్రంలో అభివృద్ధి పరుస్తున్నారని, విశాఖపట్నంను ఐటీ హబ్‌గా మార్చు చేయడంతోపాటు విజయవాడ, గుంటూరు నగరాలను కూడా ఐటీ హబ్‌లుగా మార్చి యువతకు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వేగవంతంతోపాటు పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి రైతులు సస్యశ్యామలంగా పంటలు పండించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రస్తుతం మెట్ట ప్రాంతమైన తూర్పు కృష్ణలో నూజివీడు నుంచి జగ్గయ్యపేట వరకు చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తిచేసి నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈపథకం ద్వారా నీరు వచ్చే ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవుతుందని అర్జునుడు పేర్కొన్నారు. దేశంలో 29 రాష్ట్రాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు కృషిని ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, అలవాల రమేష్‌రెడ్డి, ఎంపీపీ వాసం మునియ్య, గడ్డి కృష్ణారెడ్డి, రవికుమార్, శంకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అర్జునుడు, స్వామిదాసు, తదితరులు

దేశం కోసం తపించిన పింగళి

● భారతరత్న ఇవ్వాలంటూ వినతి ● రేపు జయంతి

కూచిపూడి : జాతీయ జెండా రూపకర్త, నిరంతర పరిశోధకుడు, కర్షక శాస్త్రవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు, బహుభాషా కోవిదుడు పింగళి వెంకయ్య. దేశం కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని సర్వత్రా కోరుతున్నారు.

పింగళి జయంతిని ఆయన స్వగ్రామమైన భట్లపెనుమర్రులో ఈనెల రెండో తేదీన నిర్వహించనున్నారు. జిల్లాలోని మొవ్వ మండలం భట్లపెనుమర్రులో 1878 ఆగస్టు 2న ఆయన జన్మించారు. బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే చేశారు. కొంతకాలం బందరు హిందూ హైస్కూల్‌లో విద్యనభ్యసించారు. అప్పటికే దేశభక్తి మెండుగా ఉన్న ఆయన యుద్ధంలో చేరాలనే కోరికతో 19వ ఏట ముంబాయి వెళ్లి సైన్యంలో చేరి దక్షిణ ఆఫ్రికాలోని బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. జాతీయ పరిశ్రమల్లో శిక్షణ పొందాలనే కోరికతో జపాన్ వెళ్లి అక్కడి భాష నేర్చుకుని అనర్గళంగా మాట్లాడుతుంటే అందరూ ఆయనను జపాన్ వెంకయ్యగా పిలిచేవారు. 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు హాజరై విషయ నిర్ణయాక సభ్యునిగా ఎంపికయ్యారు. 1919లో బందరు ఓడ రేవును పునరుద్ధరించాలనే ఆలోచనతో ఆంగ్లంలో ఓ పుస్తకం రాశారు. దాన్ని చదివిన నైజాం నవాబు ఆయన్ను పిలిచి కిషన్ ప్రసాద్ బహదూర్‌తో చర్చించారు. 1924 నుంచి 1944వరకు ఖనిజాన్వేషణపై దృష్టి మరల్చి వజ్రకరూరు, హంపీ ప్రాంతాల్లో వజ్రాలు దొరుకుతాయని, 1955లో వజ్రపు తల్లి అన్న గ్రంథం రాశారు. 1960వరకు ఖనిజ పరిశోధన సలహాదారుగా ఉన్నారు. 1917లో నేషనల్ కాంగ్రెస్ మహాసభలో వెంకయ్య ప్రేరణపై హోం రూల్ లీగ్ వారు జాతీయ పతాక సంఘం స్థాపించారు. దానికి అనుబంధంగా భారత జాతీయ పతాక ప్రచార సంఘాన్ని స్థాపించి జెండా అవసరా న్ని ప్రచారం చేశారు. 1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీల్లో విజయవాడలో జరిగిన అఖిల భారత కాం గ్రెస్ మహాసభలకు మహాత్మాగాంధీ, లాలా లజపతిరాయ్, జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు వంటి జాతీయ నేతలు హాజరై వెంకయ్యను కూడా ఆహ్వానించారు. ఆ సమయంలో మహాత్ముని కోరిక మేరకు మూడుగంటల వ్యవధిలో ఆయన జాతీయ పతాకాన్ని రూపొందించి గాంధీకి అందజేశారు. 1963 జూలై 4న అనారోగ్యంతో వెంకయ్య భట్లపెనుమర్రులో తుదిశ్వాస విడిచారు.



భట్లపెనుమర్రులోని పింగళి వెంకయ్య విగ్రహం



దాసరిభవన్‌లో సీపీఐ నేతల్ని కలిసిన గరగపర్రు దళిత మహిళలు

గరగపర్రు బాధితులకు అండగా ఉంటాం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ సెంట్రల్ : గరగపర్రు బాధితులకు అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ భరోసా ఇచ్చారు. హనుమాన్‌పేటలోని దాసరిభవన్‌లో సోమవారం గరగపర్రు బాధితులు సీపీఐ, కెవీపీఎస్, డీహెచ్‌పీఎస్ నేతల్ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత దళితులకు న్యాయం జరిగి, సమస్య పరిష్కారమయ్యే వరకు వారి వెన్నంటే ఉండి, ఉద్యమిస్తామన్నారు. సాంఘిక బహిష్కరణ జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా వారికి న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం వెలికి గురైన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని, గతంలో గరగపర్రు దళితులు సాగుచేసుకున్న భూములు వారికే తిరిగి కౌలుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల్ని మంత్రులు పరామర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వమే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొని ఇవ్వాలని, సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి కరవది సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కెవీపీఎస్ నేతలు రామకృష్ణ, కె.లక్ష్మణరావు, శేఖర్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

బీమా చెల్లింపులో కంపెనీల నిర్లక్ష్యం

● రాష్ట్ర రైతు సంఘం నేతల ఆరోపణ

విజయవాడ సెంట్రల్ : రైతులకు చెల్లించాల్సిన పంట బీమా సొమ్ము చెల్లింపులో ఆ కంపెనీలు, బ్యాంకులు అనుసరిస్తున్న నిర్లక్ష్యంపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ డిమాండ్ చేశారు. హనుమాన్‌పేట దాసరిభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2016-17 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం సుమారు 21 లక్షల హెక్టార్లలో వేసిన పంటలకు 17.65 లక్షల మంది రైతులు బీమా చేసుకున్నారని పేర్కొన్నారు. సుమారు రూ.978 కోట్లు ప్రీమియం చెల్లించారని, ఇందుకు రూ.680 కోట్లు మంజూరు కాగా రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు చేరింది రూ.120 కోట్లు మాత్రమేనన్నారు. అనంతపురం వంటి కరువు జిల్లాల్లో సైతం నష్టపరిహారాన్ని బీమా కంపెనీలు ఇంతవరకు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు ఖర్చులకు ఇబ్బందిపడుతున్న సమయానికి కూడా బీమా సంస్థలు, బ్యాంకులు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. సుమారు రూ.475 కోట్ల బీమా సొమ్మును బ్యాంకులు తమ వద్ద నిల్వ ఉంచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా పేరుతో రైతుల నుంచి ప్రీమియం వసూలు చేసి నష్టపోయిన రైతులకు సకాలంలో చెల్లించకపోవడం ఆక్షేపణీయమన్నారు. రైతుకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు బీమా కంపెనీలకు ప్రయోజనకరంగా ప్రీమియం కట్టించుకుంటున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. తక్షణమే ప్రీమియం చెల్లించకుంటే ఆందోళనకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ముగిసిన ఎన్నికల స్పెషల్ డ్రైవ్-2017

● ఓటరుగా నమోదు నిరంతర ప్రక్రియ అంటున్న అధికారులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఎన్నికల డ్రైవ్-2017 జూలై 31తో ముగిసింది. దీని ప్రకారం నగరంలో 18 ఏళ్లు నిండి, ఇప్పటివరకు ఓటు హక్కు పొందని వారిని గుర్తించి ఓటు హక్కు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఇందు లో భాగంగా తూర్పు నియోజకవర్గంలో 4692 మంది, పశ్చిమం లో 3025 మంది ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. ప్రత్యేక డ్రైవ్ గడువు ముగిసిన సందర్భంగా నియోజకవర్గాల వారీగా అన్ని పార్టీల ప్రతినిధులతో, సూపర్‌వైజర్లకు, బూత్‌లెవల్ అధికారులకు సమావేశం ఏర్పాటుచేసి తగు సూచనలు అందించినట్లు ఎలక్టోరల్ అధికారులు చెబుతున్నారు. 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆఖరు తేదీ ఏమీ లేదని, ఆగస్టు 1వ తేదీ నుంచి కూడా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవచ్చని తెలియజేశారు. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాల్లో దరఖాస్తులను అందజేయవచ్చని అధికారులు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఓటరుగా నమోదుకావచ్చని, అందుకోసం ww-w.-ceoan-d-h-ra.n-i-c.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.



సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న జిల్లా శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలి

● కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలంటూ సీఎంకు వినతి

చిట్టినగర్ : శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని జిల్లా శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ సీఎంకు వినతి పత్రం అందజేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన కార్యాలయంలో సోమ వారం పలువురు అసోసియేషన్ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయనను కలసిన వారిలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలివాడ శివకుమార్ పట్నాయక్, అధ్యక్షుడు గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్, గౌరవ సలహాదారుడు పి.ఎస్.పట్నాయక్, నేతలు రాజా వి.శ్రీనివాస్, విజయ్‌కుమార్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

● ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు...

విజయవాడ : కేంద్ర వైమానిక దళం, బోయినపల్లి, సికింద్రాబాద్ ఎయిర్ మెన్ విభాగాల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖ క్రిషి కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. 12 ఎయిర్ మెన్ ఎంపికలో భాగంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. 1998-2001 మధ్య జన్మించి, ఇంటర్మీడియెట్ పాసైన వారు అర్హులన్నారు. నియామకపు ప్రక్రియ 2017 సెప్టెంబరు తొమ్మిది నుంచి 12వ తేదీ వరకు విజయవాడలోని ఇందిరాగాంధీ నగర పాలక క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన జిల్లా యువకులకు ముందస్తు శిక్షణ వుంటుందన్నారు. శిక్షణకు హాజరైన వారికి ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తారు. అభ్యర్థులు 50శాతం మార్కులతో ఇంటర్‌ఉత్తీర్ణులై ఉండాలని, దరఖాస్తు కోసం వ్యక్తిగత ఆధార్‌కార్డు, నివాస ధ్రువపత్రం, విద్యార్హత, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈనెల మూడో తేదీన స్వయంగా హాజరై సమర్పించాలని సూచించారు. అధిక సమాచారానికి (ww-w.a-i-r-men-se-le-ct-ion.-go-v.in)ను సంప్రదించాలన్నారు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు వివరాలు

- **గుడివాడ :** ఎన్టీఆర్ స్టేడియం గం.11.00 నుంచి నాలుగు వరకు (ఎం.వి.ఎస్.సాయిబాబు 9441662911)
- **మచిలీపట్నం :** ఎంపీడీవో కార్యాలయం గం.11.00 నుంచి నాలుగు వరకు (డి.సుబ్బారావు 9949522694)
- **జగ్గయ్యపేట :** ఎంపీడీవో కార్యాలయం గం.11.00 నుంచి నాలుగు వరకు (ఎన్.నాగేశ్వరరావు 9666698554)
- **నూజివీడు :** ఎంపీడీవో కార్యాలయం గం.11.00 నుంచి నాలుగు వరకు (కె.పద్మావతి 9866715520)
- **విజయవాడ :** క్రిషి కార్యాలయం, వెటర్నరీ కాలనీ మూడో అడ్డరోడ్డు గం.11.00 నుంచి నాలుగు వరకు (0866- 2452722)

నెలకు రూ.15 వేల జీతం ఇవ్వాలి

● ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ నేతలు

జి.కొండూరు : తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ నేతలు కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను సోమవారం మచిలీపట్నంలో జరిగిన మీ కోసంలో వినతిపత్రం అందించారు. పంచాయతీల్లో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లకు కొన్ని నెలలుగా జీతాలు అందడం లేదని, గంటకు రూ.50లు కాకుండా జీవో 151 ప్రకారం నెలకు రూ.15 వేల జీతం ఇప్పించాలని వారు కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోట ఆనందబాబు, కార్యదర్శి గరికపాటి మహేష్, కన్వీనర్ దానియేలు, విజయవాడ డివిజనల్ కో-ఆర్డినేటర్ బెజవాడ వెంకటేశ్వరరావు ఉన్నారు.

వాలుజడకు బంగారం సింగారం

- వడ్డాణాలకు దీటుగా పుత్తడి జడల డిజైన్లు
- పెళ్లి కూతురు అలంకరణలో ప్రత్యేకస్థానం
- సామాన్యులది సైతం అదే దారి

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

ఓ వాలుజడ... మల్లెపూల జడ... పాముజడ.. సత్యభామ జడ... బారు జడలను చూడగానే భావకులకు కవిత్వం పొంగుకొచ్చేస్తుంటుంది. కొత్త కొత్త హెయిర్‌స్టైల్స్ ఎన్ని వచ్చినప్పటికీ అమ్మాయిలకు వాలుజడ అందం ముందు బలాదూరే. అందుకే పొడుగు జడ అంటూ ఉండాలే కానీ వాలుజడ సింగారానికి బంగారు జడ చేయించి మురిసిపోతున్నారు ఈతరం అమ్మానాన్నలు. అందుకే నగరంలోని నగల దుకాణాల్లో బంగారు జడలు విభిన్న సైజుల్లో వడ్డాణాల సరసనే కొలువు దీరుతున్నాయి. పాతే కొత్త అన్నట్లు ఒకనాటి టెంపుల్ జ్యువెలరీని ధరించడమే ఈనాటి ట్రెండ్. ప్రతి షాపులోనూ వీటి కోసం ప్రత్యేక గదినే కేటాయిస్తున్నారు. నగిషీ పనితనంతో కంటికి ఇంపైన రీతిలో కొట్టొచ్చినట్లుండే దేవీదేవతా బొమ్మల నగల్లో జడలదీ ప్రత్యేక స్థానమే. అసలే అపరంజి బొమ్మ... ఆపై జడ కుచ్చులతో అల్లిన వాలుజడ... దానిపై మిలమిల మెరిసిపోతున్న బంగారు జడ... చూసేవారికి కన్నుల పండుగ కాదా మరి..!

జడ సింగారం వేద కాలం నాటిదే....

నిజానికి జడ అలంకారం కొత్తగా వచ్చిందేమీ కాదు. వేదకాలం నుంచి స్త్రీల అలంకారంలో షోడశ సింగారాల పేరిట పదహారు అలంకారాలు ఉన్నాయి. అందులో ఒకటి కేశ సింగారం. రకరకాల కేశాభరణాలను తలలో, జడలో అలంకరించేకునేవారు. అంతెందుకు సత్యభామ జడ వెనక పెద్ద కథే ఉంది. విష్ణుమూర్తి మోహిని అవతారం కోసం విశ్వ కర్మ అద్భుతంగా అల్లిన జడ అది. దీని పైన దివ్య జ్ఞానాన్ని సూచించే పాముపడగ, దాని కింద 27 నక్షత్రాలను ప్రతిబింబించే బిళ్లలు, వాటికి చివర ముల్లోకాలను తలపించే మూడు పెద్ద బంతులు, ఒక్కో బంతికి మరో మూడు చిన్నబంతులు ఉంటాయి. ఈ తొమ్మిది చిన్న బంతులు నవ గ్రహాలను సూచిస్తే మొత్తం పన్నెండు బంతులు రాశులకు చిహ్నంగా ఉంటాయట. సృష్టికి సంకేతంగా ఈ జడని చేశాడని ప్రతీతి. దాన్నే కృష్ణుడు సత్యభామకు కానుకగా ఇచ్చాడట. జడ పొడగునా బంగారు బిళ్లలు అలంకరించుకునే వారు ఆధునిక కాలంలోనూ ఉన్నారు. మొత్తంమీద జడ, జడ అలంకారం అనేవి చాలా పాతవే.. మధ్య మధ్యలో మాయమైనా మళ్లీమళ్లీ వస్తూనే ఉంటాయి. ఎందుకంటే అమ్మాయి వయ్యారం వాలుజడలోనే ఉంది మరి..!











పూల జడను మింగేసిన బంగారు జడ

బారు జుట్టు లేకున్నా పెళ్లికూతురు అలంకరణలో భాగంగా సవరం పెట్టి పొడవు జడ వేసి పూలజడ కుట్టడం తెల్సిందే. ప్రస్తుతం పూలజడ స్థానాన్ని బంగారు జడ ఆక్రమించేసింది. నిజానికి అమ్మాయిల్లో చాలా మందిది పొట్టిజుట్టే అయినా కేవలం పెళ్లి అలంకారం కోసమే బంగారు జడలు కొనేవాళ్లూ ఉన్నారు. సంపన్నులైతే వజ్రాల నగలతో పాటు జడలు కొంటున్నారు. ఆర్థిక స్థోమత అంతగా లేని వాళ్లు వన్‌గ్రామ్ గోల్డ్, గోల్డ్ ప్లేటెడ్ నగలు ఉండనే ఉన్నాయి. రంగురంగుల రాళ్లు పొదిగిన కుందన్ కారీ జడలు, క్రిస్టల్ జడలు, ముత్యాలు, పూసలతో అల్లిన జడలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి.

పొట్టి జడలూ ఫ్యాషనబులే...

పెళ్లి అలంకరణలో భాగంగా బారు జడే అలంకరించుకున్నా, ఇతర సమయాల్లో తమ జడకి సరిపోయే చిట్టి పొట్టి బంగారు జడలను కొనుగోలు చేసి పెళ్లి, పేరంటాలు, ఇతర వేడుకలకు అలంకరించుకుంటూ తమదైన ఫ్యాషన్ ప్రదర్శించే భామలు ఉన్నారు. ఈతరం అమ్మాయిలు పచ్చలు, కెంపులు, అనకట్ వజ్రాలు పొదిగిన రకరకాల బంగారు జడలను ఇష్టపడుతున్నారు.



N.e.w. T.r.e.n.d N.e.w. T.r.e.n.d

తల్లి పాలు బిడ్డకు అందించే మొట్టమొదటి పౌష్టికాహారం. బిడ్డకు తల్లి పాలు పట్టడం వల్ల తల్లీ, బిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా వారి మధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడుతుంది. అందుకే బిడ్డపుట్టిన నాటి నుంచి ఆరు నెలల వయసు వరకు, అవసరాన్ని బట్టి ఏడాది వరకు తల్లపాలే తాగించాలని వైద్యులు సూచిస్తారు. తల్లిపాలలో విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్ సమపాళ్లలో ఉండటం వల్ల బిడ్డ శారీరక, మానసిక వికాసం వేగంగా వృద్ధి చెందుతుంది. కానీ ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డకు తల్లిపాలు పట్టడం లేదు. ఉద్యోగాలు, బిజీ లైఫ్, శారీరక సౌందర్యం తగ్గుతుందనే అపోహ...వెరసి రకరకాల కారణాలతో పిల్లలకు డబ్బా పాలు, పౌడర్ పాలను అలవాటు చేస్తున్నారు. ఇది శిశువు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతోంది. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు ప్రతి ఏటా ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 7 ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు.

- విజయవాడ సెంట్రల్





అమ్మపాలే.. అమృతం

- తల్లిపాలు బిడ్డకు సంతులిత ఆహారం
- నేటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు
- ఆధునిక సమాజంలో పెరుగుతున్న డబ్బాపాల సంస్కృతి
- డబ్బా పాలతో అనర్థాలు

తల్లిపాలే సంతులిత ఆహారం

తల్లి పాలు సంతులిత ఆహారం. బిడ్డ ఆరోగ్యం, పోషణకు అవసరమైన అన్ని రకాల పోషక విలువలు తల్లిపాలలో సమపాళ్లలో ఉంటాయి. తల్లి పాలు తాగించడం వల్ల శిశువు పెరుగుదల, ఆరోగ్యం, జీర్ణశక్తి తదితర వ్యవస్థలన్నీ చురుగ్గా పనిచేస్తాయి. తల్లి పాలలో ఉండే పసుపు పచ్చని కొలస్ట్రం (కొలస్ట్రాల్) అనే పదార్థం గుండె, రక్త ప్రసరణ వ్యవస్థ, నాడీ వ్యవస్థల పనితీరును అభివృద్ధి పరుస్తుంది. శిశువును ప్రమాదకరమైన పచ్చ కామెర్ల వ్యాధి నుంచి కాపాడుతుంది. ఏ కృత్రిమ పాలలో ఉండని వంద రకాల పోషక విలువలు తల్లిపాలలో సంవృద్ధిగా ఉంటాయి. ఇవి పిల్లల సంపూర్ణ ఆరోగ్య వికాసానికి దోహదపడతాయి. తల్లిపాలలో ఉండే మ్యాక్రో ఫేజెస్ అనే కణాలు శరీరంలోని బ్యాక్టీరియా, వైరస్‌లను చంపి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తల్లిపాలలో కార్బోహైడ్రేట్ల శాతం ఎక్కువగా ఉండటం వల్ల గెలాక్టోజ్, గ్లూకోజ్‌ల వృద్ధి జరిగి శిశువులో మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుంది. తల్లిపాలలో కరిగి ఉండే డిహెచ్ఏ, ఏఆర్ఏ వంటి కొవ్వు పదార్థాల వల్ల మెదడు, రెటీనా తదితర ప్రధాన విభాగాల్లో కణజాలం అభివృద్ధి వేగంగా జరుగుతుంది.

పరిశోధనల్లో తేలిన విషయాలు

పరిశోధనల్లో అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తల్లిపాలు తాగించడం వల్ల శిశువుకు శ్వాస సంబంధిత వ్యాధులు, చెవిలో ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశం తక్కువ. అస్తమా, మూత్ర సంబంధిత వ్యాధులు, చిన్నపేగు, పెద్ద పేగుల వ్యాధులు, మెదడు పై పొరల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు, కీళ్ల వ్యాధులు, తెల్లరక్త కణాల వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. పెద్ద పేగులో ఉండే కొలాన్ అనే భాగానికి అల్సర్ రాకుండా కాపాడవచ్చు. తల్లిపాలు తాగిన వారికి డయాబెటిస్, ఊబకాయం, గుండె జబ్బులు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. గుండె పనితీరు, రక్త ప్రసరణ వ్యవస్థలో ఇబ్బందులు తలెత్తే అవకాశం తక్కువ. ఆడవారిలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది.

తల్లిపాలకు ఇతర పాలకు తేడా...

ఆవు పాలలో క్యాసీన్ అనే ప్రోటీన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఈ ప్రోటీన్ కడుపులోకి వెళ్లాక ముక్కలు ముక్కలుగా విడిపోతుంది. దీంతో ఆహారం జీర్ణం కావడం కష్టమవుతుంది. అదే తల్లిపాలలో ఈ ప్రోటీన్ తగినంత పరిమాణంలో ఉండటం వల్ల శిశువుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహారం జీర్ణమవుతుంది. తల్లిపాలలో లాక్టోజ్ పరిమాణం (ఎల్/7జీ) ఉండగా ఆవుపాలలో అది (ఎల్/48జీ)గా ఉంటుంది. నాడీ వ్యవస్థ పనితీరులో అత్యంత కీలకపాత్ర పోషించే లాక్టోజ్ పరిమాణం ఎక్కువగా ఉండటం వల్ల తల్లి పాలు తాగే శిశువులకు చాలా మేలు జరుగుతుంది. తల్లి, గోవు పాలలోని కొవ్వు శాతం ఒకేలా ఉన్నప్పటికీ నాణ్యతలో మాత్రం చాలా తేడా ఉంటుంది. తల్లిపాలలో ఉండే లినోలియిక్ ఆమ్లం శిశువు సంపూర్ణ వికాసానికి దోహదపడుతుంది. తల్లిపాలలో ఐరన్ 50 శాతం ఉంటుంది. ఆవు పాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అందువల్ల ఏ రకంగా చూసినా బిడ్డకు తల్లిపాలు పట్టడం ఇద్దరికీ ఉపయోగం.

డబ్ల్యూహెచ్‌వో ఆధ్వర్యంలో ఏటా ఘనంగా వారోత్సవాలు

తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు మొదటి వారం రోజుల పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మనదేశంలో బీపీఎన్ఐ అనే సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ గ్రామాల్లో, పట్టణాల్లో పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇవి పాటిస్తే మేలు....

- బిడ్డ పుట్టిన తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టడం ప్రారంభించాల్సిందే. తల్లి ఆపరేషన్ మత్తులో ఉంటే దాదాపు బిడ్డపుట్టిన నాలుగు గంటల్లోనే తల్లిపాలు తాగించాలి. తొలిగంటలో పట్టే తల్లిపాలు అద్భుతమైన వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయి. తల్లిపాలే తొలిటీకాగా మనం తెలుసుకోవాలి.
- ప్రతి గర్భిణీకి వైద్యులు పురిటికి ముందుగానే తల్లిపాలు, శిశుసంరక్షణ గురించి అవగాహన కల్పించాలి. ఆరు మాసాల గర్భిణీ సమయంలోనే స్త్రీ తన వైద్యులతో రొమ్ములు తనిఖీ చేయించుకోవాలి. ఒకవేళ చనుమొనలు లోనికి కూరుకుపోయినట్లయితే 6,7వ నెలల నుంచి వేళ్లతో నొక్కడం ద్వారా లేదా ఇన్‌వెర్టడ్ సిరంజ్ టెక్నిక్ ద్వారా చనుమొనల లోపాన్ని నివారించుకోవాలి.
- పాలిచ్చే తల్లి రోజుకు దాదాపు అరలీటరు నుంచి లీటర్ వరకు పాలు తాగాలి. పళ్లు, ఆకుకూరలు, కాయగూరలు, క్యారెట్లు, పప్పులు, మాంసం, గుడ్లు లాంటి బలవర్థకమైన ఆహారం తీసుకోవాలి.
- తల్లి ఆనందంగా ప్రేమతో ఆత్మవిశ్వాసంతో బిడ్డకు విధిగా పాలు ఇవ్వాలి. తనకున్న అనుమానాలను వైద్యుడికి వివరించి నివృత్తి చేసుకోవడం మరువరాదు. పోతపాలు బిడ్డ ఎదుగుదలను అడ్డుకుంటాయి.
- నెలల నిండే వరకు శిశువు కోరినప్పుడల్లా పాలు ఇవ్వాలి. మూడు నెలల తరువాత శిశువు అవసరాన్ని బట్టి పాలు ఇవ్వాలి. 2 లేదా 3 గంటల వరకు ఒక సారి పాలు తాగించాలి. దీనిని టైంటేబుల్ ఫీడింగ్ అంటారు. బిడ్డకు రెండేళ్లు నిండేవరకు తల్లిపాలు తాగించాలి. ఆరవ నెల నుంచి ఘనపదార్థాలు ఇవ్వాలి.
- బిడ్డ బాగా ఒళ్లు చేయాలంటే ఒక్కొక్క రొమ్ము దగ్గర 10 నుంచి 20 నిముషాల వరకు అంటే రొమ్ము ఖాళీ అయ్యే వరకు బిడ్డకు పాలు తాగించాలి. అప్పుడే పాలలోని మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు బిడ్డకు పుష్కలంగా లభిస్తాయి. ముందు తాగించే పాలలో నీళ్లే అధికంగా ఉంటాయి. చివరి వరకు ఇచ్చే పాలలో మాంసకృత్తులు ఉంటాయి.
- తల్లికి రొమ్ము క్యాన్సర్, రొమ్ము క్షయ, ఎయిడ్స్ లాంటి అనారోగ్యాలు ఉన్నప్పుడు లేదా ఆయా వ్యాధులకు మందులు వాడుతున్నప్పుడు మాత్రమే బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ఆపాలి. అంతేగాని తల్లికి సాధారణంగా వచ్చే జ్వరం, దగ్గు లాంటి రుగ్మతల కారణంగా బిడ్డకు పాలివ్వడం మానరాదు. మానసిక వ్యాధులు, పచ్చ కామెర్లు, ప్రాణాపాయమైన తీవ్ర అస్వస్థతలు వచ్చినప్పుడు డాక్టర్ సలహా విధిగా పాటించాలి.



పరిష్కారమే ధ్యేయం!

● భూ సమస్యలే లక్ష్యం ● నేటి నుంచి మీ ఇంటికి - మీ భూమి

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా మంగళవారం నుంచి మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం జరగనుంది. 'రైతు సేవలో రెవెన్యూశాఖ' అనే కాన్సెప్ట్‌తో ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. నెల రోజుల పాటు ఊరూరా గ్రామసభలు నిర్వహించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, చిత్తశుద్ధితో అమలు చేసేందుకు కలెక్టర్ లక్ష్మీకాంతం ఇప్పటికే దీనిపై అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలాల వారీగా తహసీల్దార్లు ఆయా మండలాలకు సంబంధించిన షెడ్యూల్ రూపొందించుకుని గ్రామసభల నిర్వహణకు సన్నద్ధమయ్యారు. ఆదివారాలు, సెలవు దినాలు కాకుండా మిగిలిన అన్ని రోజులలోను గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుంది. మీకోసం నిర్వహణ సందర్భంగా ప్రతి సోమవారం ఈ కార్యక్రమానికి మినహాయింపు ఉంటుంది. గత ఏడాది నిర్వహించిన మీ ఇంటికి మీభూమి కార్యక్రమం ద్వారా కేవలం భూ సమస్యలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. ఈసారి భూ సమస్యలతో పాటు రైతులకు సంబంధించిన ఇతర సమస్యల పట్ల అధికారులు స్పందిస్తారు.

డాక్యుమెంట్ల ఆధారంగా పరిష్కారం..

మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా అధికారులు నిర్వహించే గ్రామసభల్లో రైతుల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తారు. భూ సమస్యలకు సంబంధించిన వినతుల్లో పరిష్కారానికి డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. గుర్తించిన సమస్యలు, వాటికి సంబంధించిన భూ రికార్డులను పరిశీలించి రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తారు. వెబ్‌ల్యాండ్‌లో చోటు చేసుకున్న పొరపాట్లను సవరించుకునే అవకాశం ఉంటుంది. అమ్మకాలు, కొనుగోళ్లలో జరిగిన భూ సమస్యలకు సంబంధించి ఈ వేదిక ద్వారా పరిష్కారం దొరకనుంది. పేరుల్లో మార్పులతో పాటు ఆధార్ నెంబర్లు, ఫోటోలు మార్పులకు అవకాశం కల్పిస్తారు. ఇదంతా సంబంధిత భూ డాక్యుమెంట్ల ఆధారంగానే అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

ముందస్తు సమాచారం..

గ్రామసభలపై ఆయా గ్రామప్రజలకు ముందస్తు సమాచారాన్ని అందజేస్తారు. రేపు నిర్వహించబోయే గ్రామసభ గురించి ఈరోజే గ్రామంలో తెలియజేస్తారు. అలాగే గ్రామసభ నిర్వహణకు ముందు అధికారుల బృందం గ్రామంలో పర్యటించి ఆహ్వానం పలుకుతారు. తద్వారా రైతులు తమ సమస్యలు గుర్తించుకోవడానికి, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుంది. ప్రతి గ్రామానికి గ్రామసభ నిర్వహణకు అధికారుల బృందం యావత్తు వెళుతుంది. ఈ బృందంలో తహసీల్దార్లతో పాటు ఆర్ఐ, వీఆర్వో, సర్వేయరు, అటవీశాఖ దేవాదాయ శాఖ అధికారులు, వక్ఫ్‌బోర్డు అధికారులు, వ్యవసాయ, గృహనిర్మాణ, పంచాయతీ రాజ్, విద్యాశాఖ అధికారులతో పాటు వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించి ఒక ఏఎన్ఎం ఉంటారు. రైతులు లేవనెత్తే సమస్యలపై ఈ బృందం చర్యలు తీసుకుంటుంది.

సజావుగా నిర్వహించాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం

మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భూసమస్యల సత్వర పరిష్కారానికి తహసీల్దార్లు చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా 1-బితో పాటు ఆధార్ అనుసంధాన ప్రక్రియ సజావుగా జరిగేవిధంగా అధికారులు పనిచేయాలన్నారు. దేవాదాయ భూములను పరిశీలించి అవసరమైన చోట పట్టాల పంపిణీ చేపట్టాలన్నారు. వ్యక్తుల పేర్లన కాకుండా దేవుని పేరుతో ఆయా భూములకు పట్టాలు జారీ చేయాలన్నారు.

సర్కారు భూముల విషయంలో డిజిటల్ సైన్ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ భూములతో పాటు వక్ఫ్, ఇరిగేషన్, పోరంబోకు స్థలాలను పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు నివేదికలు పరిశీలించడం జరుగుతుందన్నారు.

హంతకులను పట్టించిన కాల్ డేటా

● ఫేస్‌బుక్‌లో అమ్మాయి పేరుతో వల ● 8 మంది అరెస్టు



వివరాలు మీడియాకు చెపుతున్న ఎస్పీ త్రిపాఠి. వెనుక భాగాన హంతకులు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

కాల్‌డేటా ద్వారా హత్య కేసులో హంతకులను పోలీసులు పట్టుకున్నారు. ఫేస్‌బుక్‌లో అమ్మాయి పేరుతో వల వేసి అదునుచూసి హత్య చేశారు. ఈ ఘటనలో ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వివరాలను ఎస్పీ త్రిపాఠి సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కూచిపూడికి చెందిన కాకర్ల చైతన్య కృష్ణ ఈనెల 2న హత్యకు గురయ్యాడు. ఇంజనీరింగ్ పూర్తిచేసి విజయవాడలో ఎంబీఏ కోచింగ్ తీసుకుంటున్న చైతన్య కృష్ణ ఈనెల 4న పామర్రు మండలం రామాంజనేయ కాలనీ సమీపంలో నాగులేరు పంట కాలువలో శవమై కనిపించాడు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయగా, పత్రికల్లో ఫోటో చూసిన మృతుడి తల్లిదండ్రులు అతని వివరాలు పోలీసులకు తెలిపారు. అప్పటి వరకు కాలువలో పడిపోయి ఉంటాడని భావించిన పోలీసులు ఒంటిపై ఉన్న గాయాలతో విచారణ చేపట్టారు. కాల్‌డేటా పరిశీలనతో కేసును ఛేదించ గలిగారు.

చైతన్యకృష్ణ సోదరి భవాని రాఘవకు పమిడిముక్కల మండలం అమీనాపురానికి చెందిన దొప్పలపూడి భగత్‌రాజ్‌తో ఐదేళ్ళ క్రితం వివాహమైంది. వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. పెళ్ళి సమయంలో కట్నంగా ఇచ్చిన రెండు ఎకరాల కోసం భవానీని భగత్‌రాజ్ వేధిస్తుండేవాడు. దీనిపై పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 7న భవాని ఆత్మహత్య చేసుకోగా, రాజీపడి ఒప్పందం కుదుర్చుకున్నారు. మృతురాలి కుమారుడికి మూడెకరాల భూమి ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. ఆ భూమిని తన మేనల్లుడికి ఇవ్వాలంటూ తరచూ చైతన్యకృష్ణ అమీనాపురం వెళ్లి అడుగుతుండేవాడు. తన సోదరి చనిపోవడానికి బావ భగత్‌రాజ్ కారణమని, ఒప్పందం ప్రకారం మేనల్లుడికి పొలం ఇవ్వకపోతే చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో భయపడిన భగత్ విషయాన్ని తండ్రి దొప్పలపూడి సత్యవర ప్రసాద్‌తో పాటు వారి వద్ద పనిచేసే జుజ్జువరపు శ్రీనివాస్‌కు చెప్పాడు. చైతన్యకృష్ణను అడ్డు తొలగించుకోవాలని ఆలోచించారు. జుజ్జువరపు శ్రీనివాస్ ద్వారా ఉయ్యూరుకు చెందిన రౌడీషీటర్ పేర్లపూడి రాహుల్‌ను మూడులక్షల రూపాయలతో కిరాయికి కుదుర్చుకున్నారు. హత్యకు పథకం రూపొందించిన రాహుల్ తప్పుడు పేరుతో ఫేస్‌బుక్ ఐడి రూపొందించి తద్వారా అమ్మాయి పేరుతో చైతన్యకృష్ణతో పరిచయం పెంచుకున్నాడు. ఆ పరిచయం ద్వారానే హత్యకు రూపకల్పన చేశాడు. ఇందుకోసం మరో నలుగుర్ని భాగస్వామ్యం చేసుకున్నారు. కేతారత్ సంపత్‌కుమార్, భూక్యా దుర్గాప్రసాద్, వల్లూరి కోటేశ్వరరావు, పైడిపాముల రంజిత్ కుమార్‌తో కలసి హత్యకు పథకం పన్నారు. దానిలో భాగంగా ఈనెల 2న హంసలదీవి సముద్ర తీరానికి రావాల్సిందిగా ఫేస్‌బుక్‌లో చైతన్యకృష్ణకు మెసేజ్ పంపారు. విజయవాడ నుంచి తన స్నేహితులు కారులో వస్తున్నానని, అదే కారులో నువ్వూ రావాలంటూ చైతన్యకు ఫేస్‌బుక్‌లో చెప్పారు. నిజమేననుకుని భావించిన చైతన్య గోసాల వద్ద కారు ఎక్కాడు. ఆ కారులో రాహుల్‌తో పాటు మరో ఐదుగురు ఉన్నారు. విజయవాడ నుంచి కృష్ణాకరకట్ట మీదుగా అవనిగడ్డ వైపు బయలుదేరిన కారును బద్రిరాజుపాలెం వద్ద ఆపేశారు. అక్కడ చైతన్యతో పాటు అందరూ పూటుగా మద్యం తాగారు. చైతన్య మైకంలోకి వెళ్లాక సమీపంలో ఉన్న శ్మశాన వాటికలోకి తీసుకెళ్ళారు. పథకం ప్రకారం అప్పటికే అక్కడకు వచ్చిన భగత్‌రాజ్, అతడి తండ్రి సత్యవరప్రసాద్, జుజ్జువరపు శ్రీనివాస్‌తో కలసి హత్యకు పాల్పడినట్టు ఎస్పీ తెలిపారు. శవాన్ని అక్కడ నుంచి తీసుకెళ్లి వీరంకిలాకు వద్ద బందరు కాలువలో పడేసి ఎవరికి వారు వెళ్ళి పోయార న్నారు. ఇదంతా కాల్‌డేటా ఆధారంగానే సాధ్యమైం దని, స్త్రీ బలహీనత వల్ల చైతన్యకృష్ణ హత్యకు గురికావాల్సి వచ్చిందని ఎస్పీ చెప్పారు. కేసు ఛేదించడంలో విశేష ప్రతిభ కనపర్చిన పామర్రు సీఐ ప్రసాద్, ఎస్సైలు అభిమన్యు, మధులతో పాటు సిబ్బందిని ఎస్పీ త్రిపాఠి అభినందించారు. గుడివాడ డీఎస్పీ మహేష్, ఏఎస్పీ సాగర్ పాల్గొన్నారు.

ముగిసిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

● ఐదు వేల మందికి స్థానచలనం

మచిలీపట్నం-టౌన్: మచిలీపట్నంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ముగిసింది. స్క్రీన్‌పై స్థానాలు చూసిన టీచర్లు తమకు కావాల్సిన స్థానాలను కోరుకున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆందోళనల మేరకు మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ జరిగింది. వివిధ కేటగిరిలలో 7210 మంది టీచర్లు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 4653 మంది విధిగా బదిలీ కావలసిన వారు కాగా 2537 మంది రిక్వెస్టు బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంమీద ఐదువేల మంది టీచర్లు బదిలీ అయ్యారు. వీరందరూ మంగళవారం కోరుకున్న స్థానాల్లో చేరనున్నారు. విద్యాశాఖలో రేషనలైజేషన్ ప్రక్రియ కాగా తక్కువ విద్యార్థులున్న పాఠశాలల్లోని టీచర్లు విధిగా బదిలీ కావాల్సి వచ్చింది. అలాగే ఐదేళ్లు ఒకే పాఠశాలలో పనిచేసిన హెచ్ఎంలు, 8 ఏళ్లు ఒకే పాఠశాలలో పనిచేసిన స్కూలు అసిస్టెంట్లు, భాషా పండితులు, పీఈటీలు, పీడీలు, సెకండరీ గ్రేడు టీచర్లు బదిలీ అయ్యారు.

విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి కేంద్రాన్ని సందర్శించినప్పుడు ఐటీ సిబ్బంది చేసిన తప్పులను సరి చేశారు. పారదర్శకంగా బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించాలనే లక్ష్యంతో రాజధాని నుంచే ఆన్‌లైన్‌లో ఉంచిన దరఖాస్తులను సీనియారిటీ జాబితాలుగా వివిధ జిల్లాలకు డౌన్‌లోడ్ చేశారు. దీంతో ఏ తప్పు సవరించాలన్నా ఐటీతో సంప్రదించారు.

డీఈవో పూల్‌లో 68 మంది ఎస్‌జీటీలు..

రేషనలైజేషన్ ప్రక్రియ అనంతరం 34 పాఠశాలలను పక్క పాఠశాలల్లో విలీనం చేశారు. ఆ సందర్భంగా అదనంగా 68 మంది సెకండరీగ్రేడ్ టీచర్లు మిగిలారు. వీరిని డీఈవో పూల్‌లో ఉంచారు. వీరిని ఇంకా ఏ పాఠశాలకు పంపలేదు. ఎంఈవోల సమావేశం ఏర్పాటు చేసి ఏ పాఠశాలల్లో టీచర్లు అవసరమో తెలుసుకుని ఆ పాఠశాలలకు వీరిని పంపుతారు.

కొత్త వాతావరణం...

ఐదు వేల మంది టీచర్లు కొత్త పాఠశాలల్లో మంగళవారం చేరనున్నారు. హైస్కూల్ హెడ్మాస్టర్లు మినహా మిగిలిన టీచర్లందరూ చేరతారు. హైస్కూల్ హెచ్ఎంలకు ఒకటి రెండు రోజులు బదిలీ అయ్యేందుకు అవకాశం ఉంది. సబ్‌స్టిట్యూట్ వచ్చిన తరువాతే బదిలీ అవ్వాలి. ఈ బాధ్యత ఎంఈవోలకు డీఈవో దేవానందరెడ్డి అప్పగించారు. బదిలీల ఆర్డర్లు ఆన్‌లైన్‌లో అందాయి.



నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి




దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND

జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new


రొయ్య పిల్లలు

నాసిరకం సీడ్‌తో నష్టాలు

- వనామి రొయ్యల రైతుల కష్టాలు
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న సీడ్‌ఫారాలు
- సాంకేతిక పద్ధతులు, నిపుణుల సూచనలు పాటించని రైతులు

కలిదిండి: నాసిరకం సీడ్‌తో వనామి రొయ్యల రైతులు కోట్లాది రూపాయలు నష్టాలపాలవుతున్నారు. మండలంలో 9 వేల ఎకరాల్లో వనామి రొయ్యలు సాగు చేస్తున్నారు. కాకినాడ, తుని, నెల్లూరు, పాండిచ్చేరి, చెన్నై, వైజాగ్ ప్రాంతాలలోని హేచరీల నుంచి కొంతమంది వ్యాపారులు సీడ్(రొయ్య పిల్లలు)ను కొనుగోలుచేసి వ్యానుల్లో కలిదిండి మండలానికి తీసుకువస్తున్నారు. వీటిని చిన్న చెరువులలో వేస్తున్నారు. పదిరోజుల తరువాత రైతులకు అమ్ముతున్నారు. ఉప్పుటేరు వెంబడి గ్రామాల్లో ఇలాంటి రొయ్యల సీడ్ ఫారంలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఈ సీడ్‌ను కొని చెరువులో వేసిన నెలరోజులకే చనిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కొంతమంది వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా నాసిరకం సీడ్‌లను హేచరీల నుంచి తీసుకువచ్చి అమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు. హేచరీలలో రొయ్య పిల్లలకు పీసీఆర్ పరీక్షలు నిర్వహించిన తరువాత వాటిని కొనుగోలు చేయాల్సి ఉండగా వ్యాపారులు పరీక్షలు జరపకుండానే నేరుగా తీసుకురావడంతో వైరస్ సోకి నెలరోజులకే మృత్యువాత పడుతున్నాయని రైతులు అంటున్నారు. అంతా అనుకూలంగా ఉండి సాగుచేస్తే ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం వచ్చే రొయ్యల సాగుపై రైతుల్లో మోజు పెరుగుతోంది. దీంతో పంట భూములను చెరువులుగా తవ్వి రొయ్యలు సాగుచేస్తున్నారు. సాగులో సాంకేతిక పద్ధతులు, నిపుణుల సూచనలు పాటించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. చెరువులో రొయ్య పిల్లలు వేసినప్పటి నుంచి పట్టుబడికి వచ్చే వరకు నాలుగు నెలల కాలంలో అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులు సాంకేతిక పద్ధతులు పాటించని కారణంగా కొందరికి పెట్టుబడులు మాత్రమే వస్తే మరికొందరు తీవ్రంగా నష్టపోతున్నారు. కొద్దిమంది మాత్రమే అంతోఇంతో మిగులుతో ఒడ్డునపడుతున్నారు.


రొయ్య పిల్లలను పెంచుతున్న చెరువులు

పీసీఆర్ పరీక్షలు తప్పనిసరి

హేచరీలలో వనామి రొయ్య పిల్లలకు ఖ అభివృద్ధి అధికారి గణపతి తెలిపారు. చెరువుకు మూడడుగుల నీరు తోడిన తరువాత ఆ నీటి గుణగణాలను పరీక్ష చేసి అందులో జంతు, వృక్ష ప్లవాకాలు సమతుల్యతను నిర్ధారించుకొని రొయ్య పిల్లలను చెరువుల్లో వదులుకుంటే మంచిదన్నారు.


బెల్టుషాపుల నుంచి స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ

231 మందిపై బైండోవర్ కేసులు

ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ

జగ్గయ్యపేటరూరల్: బెల్టుషాపుల రహిత ఎక్సైజ్ సర్కిల్‌గా చేసేందుకు పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో ముందుకు వెళుతున్నట్లు ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం బెల్టుషాపుల రద్దు నిర్ణయం తీసుకున్న వెంటనే 231 మంది బెల్టుషాపుల నిర్వాహకులను తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేసినట్టు తెలిపారు. లైసెన్సు పొందిన మద్యం షాపు యజమానులకు మద్యం అమ్మకాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి సూచనలు చేసినట్లు తెలిపారు. ఒక వ్యక్తికి ఒక బాటిల్‌కు మించి అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీఎస్‌టీ అమలులోకి రావడంతో మద్యం బాటిల్స్‌పై ముద్రించిన ఎంఆర్‌పీలో వ్యత్యాసం ఏర్పడిందని, దాన్ని గమనించి ప్రతి షాపు ముందు ధరల పట్టిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించకుండా అవగాహన సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.

23 మందిపై కేసు

జగ్గయ్యపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జూలైలో పెద్దయెత్తున బెల్టుషాపులపై దాడులు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. 23 మందిపై కేసులు నమోదు చేసి 300 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం అన్నవరం గ్రామానికి చెందిన పోలోజు ఆంజనేయులు, వేదాద్రికి చెందిన బాణావత్ లక్ష్మీ, వత్సవాయి మండలానికి చెందిన బత్తుల సీతయ్య, బి.నారాయణరావును అదుపులోకి తీసుకుని 14 మద్యం సీసాలను సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించే సమాచారాన్ని తమకు అందచేస్తే వారిపేర్లను గోప్యంగా ఉంచడంతోపాటు రివార్డు అందచేస్తామని తెలిపారు. సెల్ నెంబర్ 94409 02461ను సంప్రదించాలని కోరారు.

అనధికార మద్యం విక్రేత అరెస్టు

కూచిపూడి: అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న కోసూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావును అదుపులోకి తీసుకుని అతని నుంచి 10 మద్యం బాటిళ్లు స్వాధీనపర్చుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై లక్ష్మి తెలిపారు. మరో వ్యక్తి అసిలేటి రమేష్ పరారీలో ఉన్నట్లు, అదుపులోకి తీసుకున్న నిందితుడిని అవనిగడ్డ కోర్టులో హాజరుపర్చినట్లుగా ఎస్సై తెలిపారు.


పట్టుబడిన నిందితుడు, మద్యం సీసాలు

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

వత్సవాయి: కంభంపాడు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 13,160 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జె.వి.రమణ తెలిపారు. కంభంపాడు సమీపంలోని సుబాబుల్ పంట పొలాలలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు, పట్టుబడిన నిందితులను కోర్టుకు తరలించనున్నట్లు చెప్పారు. కాగా, ఇసుక అక్రమంగా తరలించేందుకు సహకారం అందిస్తున్న ముగ్గురు ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

9 మంది పేకాటరాయుళ్లకు ఒక రోజు జైలు

గుడివాడ టౌన్: స్థానిక రైలుపేటలోని శ్మశానాల వద్ద ఆదివారం రాత్రి పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారం అందడంతో టూటౌన్ ఎస్సై శ్రీహరిబాబు సిబ్బందితో కలిసి దాడిచేసి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద ఉన్న రూ.20,950 స్వాధీనం చేసుకొని కోర్టుకు పంపగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.300 జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్షను విధించినట్లు పోలీసులు తెలిపారు.

మిని లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు

అవనిగడ్డ: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మిని లారీ ఢీకొనటంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న టి.నాగేంద్రం, అదే వైద్యశాలలో పనిచేస్తున్న ఎల్.శ్రీరామ చంద్రమూర్తి అవనిగడ్డ వైపు నుంచి కోడూరు బైక్‌పై వెళ్తుండగా, స్థానిక సబ్‌స్టేషన్ నుంచి బయటకు వస్తున్న మినీలారీ ఢీకొనటంతో గాయపడ్డారు. వారిని వెంటనే 108 అంబులెన్స్‌లో ఏరియా వైద్యశాలకు తరలించారు. నడుముకు దెబ్బతగిలిన ఎల్.శ్రీరామ్మూర్తిని మెరుగైన వైద్యచికిత్స కోసం విజయవాడ తరలించారు.


గాయపడిన నాగేంద్రం


ప్రమాదంలో ధ్వంసమైన వ్యాన్, జీపు. గాయపడిన కంకిపాటి రాజా, బుర్ల ధనుంజయ, శ్రీను

వ్యాన్, జీపు ఢీ: నలుగురికి తీవ్ర గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

మండవల్లి: మండవల్లి మండలం లోకుమూడి సమీపంలోని చావలిపాడు పరిధిలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టాటా ఏస్ వ్యాన్, జీపు ఢీకొన్న సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మండవల్లి గ్రామానికి చెందిన కంకిపాటి రాజాకు చెందిన టాటా ఏస్ వ్యాన్ కూల్‌డ్రింక్స్ లోడుతో వెళుతుండగా, మండవల్లి మండలం మొఖసాల్వపూడి గ్రామానికి చెందిన ఆలపాటి కిశోర్ జీపు ఢీకొన్నాయి. దీంతో రెండు వాహనాల ముందుభాగం ధ్వంసమయ్యాయి. వ్యాన్‌లో ఉన్న కంకిపాటి రాజా, డ్రైవర్ బుర్ల ధనుంజయ(మండవల్లి)తోపాటు జీపులో ఉన్న శ్రీను, నాగరాజుకు గాయాలయ్యాయి. శ్రీను పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారిని కైకలూరు, ఏలూరు, మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు. సంఘటన స్థలాన్ని కైకలూరు సీఐ రవికుమార్, మండవల్లి ఎస్సై మణికుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుల దూషణపై కేసు నమోదు

గుడ్లవల్లేరు: ఉలవలపూడి గ్రామానికి చెందిన ఉయ్యూరు నాగేంద్రరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు గుడ్లవల్లేరు ఎస్సై శివప్రసాద్ సోమవారం చెప్పారు. ఉలవలపూడి గ్రామంలో గంగానమ్మ తల్లి జాతర జరుగుతుండగా డోకిపర్తి అశోక్ ఆ ప్రాంతానికి వెళ్ళగా అక్కడే ఉన్న ఉయ్యూరు నాగేంద్రరావు అశోక్‌ను కులంపేరిట దూషిస్తూ ఇక్కడ నీకేం పని అని దుర్భాషలాడాడని, అశోక్ గుడ్లవల్లేరు పోలీసులను ఆశ్రయించగా ఎంక్వైరీ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్‌కు రూ.10 వేల జరిమానా

తోట్లవల్లూరు: మండలంలోని పాములలంకలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న శ్రీకాంత్‌కు చెందిన ట్రాక్టర్‌ను సోమవారం రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పట్టుకుని తహసీల్దారు కార్యాలయానికి తరలించారు. రూ.10వేలు జరిమానా విధించినట్టు తహసీల్దారు జి.భద్రు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదని,. ప్రభుత్వం అనుమతించిన క్వారీలోనే ఇసుక తెచ్చుకోవాలని, అనుమతి లేని క్వారీలకు వెళితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

బాలుడిపై వానరాల దాడి

జగ్గయ్యపేటరూరల్: బలుసుపాడు జిల్లా పరిషత్ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు వానరాల బెడదతో బెంబేలెత్తిపోతున్నారు. సోమవారం పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బండ్ల వినయ్‌పై వానరాలు మీదపడి కరవడంతో చేతులకు గాయాలు అయ్యాయి.

గ్రామానికి దూరంగా పాఠశాల ఏర్పాటు చేయడంతో సమస్య తలెత్తిందని గ్రామస్థులు వాపోతున్నారు.


గాయపడిన వినయ్

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above



22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?
1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. Which of these are payment banks in India?
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. What is the 'Malabar Exercise 2017'?
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. Find the correct statement?
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. Name the trophies/Cups which are associated with Tennis?
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. The current Central Vigilance Commissioner of India?
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1	6) 4	11) 4	18) 3	25) 4	32) 1
2) 1	7) 2	12) 2	19)4	26) 3	33) 4
3) 3	8) 4	13) 3	20) 1	27) 4	34) 1
4) 3	9) 1	14) 2	21) 4	28) 1	35) 2
5) 3	10) 3	15) 4	22) 3	29) 3	36) 4
		16) 4	23) 4	30) 3	37) 4
		17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com


బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు
2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం
3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు
4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వార్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో
5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు
6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$
7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2 x 10^3 డి) 4.186 x 10^2
8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63
9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి
10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి
11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1
12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం
13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం
14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు
15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైక్రో మీటర్
16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C
18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి
19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$
20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A
21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్
22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల ఫాస్ఫరస్ బి) ఎర్ర ఫాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను
13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం
24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టీమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సొ మీటర్
25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు
26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్
27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52
28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది
29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం
30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv
31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం
32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$
33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$
34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6
35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం
36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత
37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం
38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2
39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం
40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు
41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత
42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్
43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం
44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్
45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్
46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం
47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్
48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండె
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్
49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండె సి) దేవార్ డి) కపిట్జా
50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలుంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

వెలకట్టలేని సేవ..

డ్రెయిన్లలో దిగి మురుగు, సిల్టు తీస్తున్న కార్మికులు

మచిలీపట్నం-టౌన్: మురుగు గుంటలను చూస్తేనే మనకు వికారం కలుగుతుంది.. మురుగు నుంచి వచ్చే దుర్గంధానికి ముక్కు మూసుకుని వడివడిగా వెళ్లిపోతాం.. మరి వారు ఎటువంటి సంకోచం లేకుండా మురుగులో దిగుతారు.. దుర్గంధాన్ని భరిస్తూ మురుగును ఎత్తిపోస్తారు. పట్టణంలో రోజూ ఏదో ప్రాంతంలో సైడ్ డ్రెయిన్లలో దిగి పేరుకుపోయిన సిల్టును తీస్తూ మురుగునీరు సక్రమంగా పారేలా చేస్తున్న కార్మికులు మనకు కానవస్తుంటారు. మురుగు కాల్వల్లో దిగి సిల్టు తీయడం ఏమంత తేలికైన పనికాదు. పట్టణంలో గత రెండు నెలలుగా మురుగుకాల్వల్లో పూడికతీత పనులు చేస్తున్న ఈ కూలీల పనిని గుర్తించే వారే లేరు. కూటి కోసం కోటి విద్యలు అన్నట్టు వారికి వచ్చిన విద్య ఇదే. ఎంత లోతైన మురుగుకాల్వల్లో నైనా దిగి పూడిక తీస్తుంటారు. ఇలా పూడికతీత పనులు చేస్తున్నప్పుడు వారు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం. కాళ్ళకు గాజు పెంకులు గుచ్చుకుంటాయి. మురుగునీరు తీసి బైట పోస్తున్నప్పుడు చేతులకు గుండుసూదులు, గాజు పెంకులు వంటివి గుచ్చుకుంటాయి. ఇన్ని సమస్యలు ఎదురవుతున్నా బక్కెట్లతో మురుగు నీటిని, మట్టిని అవలీలగా తోడేస్తూ ఉంటారు. వీరికి పనికితగ్గ ఫలితం లభిస్తోందా? లేదా? అనేది ప్రశ్నార్థకమే. కొన్ని నగరాల్లో మురుగుకాల్వల్లోని మురుగునీటిని, సిల్టును తీసే యంత్రాలు వచ్చాయి. అలాంటి యంత్రాలు బందరుకు వస్తే మాకు ఈ పని కూడా పోతుందని నారాయణపురం దేవునిచెరువుకు చెందిన ఈ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మునిసిపల్ కార్యాలయం వద్ద మురుగు కాల్వలో పూడిక తీస్తున్న కార్మికులు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న 104 కాంట్రాక్టు ఉద్యోగులు

కలెక్టరేట్ వద్ద 104 ఉద్యోగుల ధర్నా

మచిలీపట్నం-టౌన్: అక్రమంగా తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద సోమవారం 104 కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకులు బి.సుబ్రహ్మణ్యం, ఫణికుమార్, రవీంద్రకుమార్, రమేష్, కుటుంబరావు ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, చంద్రన్న సంచార చికిత్స పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. వాహనాల్లో మెరుగైన సేవలందించేందుకు ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని, చంద్రన్న సంచార చికిత్స వాహనాలకు సకాలంలో మందులు సమకూర్చాలని, నెలకొకసారి వాహనాలకు మరమ్మతులు జరిపించాలన్నారు. శ్రీనివాసరావు, రమేష్, వసంతరావు, కిషోర్, ముక్తేశ్వరరావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోల్డుగోల్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్యాపి అధ్యక్షుడు రామారావు

మచిలీపట్నం - రూరల్: రోల్డుగోల్డు జ్యూయలరీ వ్యాపారుల సమస్యలు ప్రధాన మంత్రి మోదీకి తెలియజేస్తానని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ (ప్యాపి) అధ్యక్షుడు బి.వి.రామారావు అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లిలో మచిలీపట్నం ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం వ్యాపారులతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోల్డుగోల్డు వ్యాపారులకు ఎగుమతులు, దిగుమతులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే జ్యూయలరీ వ్యాపారులకు బ్యాంక్ రుణాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కరించేందుకు త్వరలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఏ పారిశ్రామిక రంగమైనా పట్టుదల, కృషితోనే రాణించగలుగుతామన్నారు. రోల్డుగోల్డు పరిశ్రమ అభివృద్ధి బాటలో పయనించడానికి అవసరమైన సాయం అందిస్తామని పేర్కొన్నారు. కాగా జీఎస్‌టీ, తదితర పన్నుల భారంతో జ్యూయలరీ పరిశ్రమ ఇబ్బందిలో ఉందని, ఈ సమస్య పరిష్కరించాల్సిందిగా పలువురు వ్యాపారులు కోరారు. మచిలీపట్నం ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకట సుబ్బారావు, పంచపర్వాల సత్యనారాయణ, వ్యాపారులు పాల్గొన్నారు.



రోల్డుగోల్డు వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న రామారావు



తహసీల్దారు నారదమునికి వినతిపత్రం అందజేస్తున్న కాపు జేఏసీ నాయకులు

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

కాపు జేఏసీ వినతి

మచిలీపట్నం-రూరల్: కాపు నాయకుడు ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం సహకరించాలని మచిలీపట్నం కాపు జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పలువురు నాయకులు తహసీల్దారు నారదమునికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, ఎన్నికల హామీగా ఇచ్చిన కాపు రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. మంజునాథ కమిషన్ నివేదికను వెంటనే బయట పెట్టాలన్నారు. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం చేయాలని కోరారు. ముద్రగడ సొంతూరులో పోలీసు పాలనను తొలగించి పాదయాత్రకు అనుమతివ్వాలని కోరారు. ప్రభుత్వంతో చర్చించి జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బీజేపీ, వైసీపీ, వర్తక, వ్యాపార, ప్రజా సంఘాలు ముద్రగడ పాదయాత్రకు మద్దతు నిస్తున్నాయని, అధికారుల ద్వారానైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుసుకుని పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీ మిరియాల కాపునాడు అధ్యక్షుడు గంటా సురేష్, పట్టణ కాపు సంఘ నాయకులు అనుమకొండ రామకృష్ణ, అనుమకొండ కృష్ణ, వైసీపీ నాయకుడు మాదివాడ రాము, మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాబా, వాడపాలెం మాజీ సర్పంచ్ మేడిశెట్టి నాగసూర్యచంద్రరావు, పంచకర్ల సాయి, గోళ్ళ నందకిశోర్, కూనపురెడ్డి జితేంద్ర, సుంకర కిశోర్, సిటికేబుల్ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై కేయూ వీసీకి వినతి

మచిలీపట్నం-రూరల్: విద్యార్థుల సమస్యలపై కృష్ణా యూనివర్సిటీ వీసీకి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. డిగ్రీ విద్యార్థులకు చదువు పూర్తి అయిన వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. సర్టిఫికెట్లలో తల్లిదండ్రులు, అసలు పేర్లు తప్పుగా ముద్రణ అయితే వాటిని సరిచేయాలని కోరారు. పరీక్షల రుసుము, తదితర విషయాలను బోర్డులో అందరికీ తెలిసే పెట్టాలని సంఘ నాయకులు వీసీ కృష్ణారావును కోరారు. విద్యార్థుల సమస్యలను తప్పక పరిష్కరిస్తానని వీసీ విద్యార్థి సంఘ నాయకులు ఎం.సందీప్, సురేష్ తదితరులకు చెప్పారు.

అమరావతికి బస్సు సర్వీసు నడపాలి

మచిలీపట్నం-టౌన్: నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అయిన అమరావతికి బందరు నుంచి బస్సు సర్వీసు నడపాలని ఆర్టీసీ డీఎం మూర్తిని బీజేపీ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ పంతం గజేంద్ర, అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కూనపరెడ్డి శ్రీనివాసరావు కోరారు. సోమవారం డీఎంను కలిసి వారు వినతి పత్రం సమర్పించారు. బందరు నుంచి అమరావతికి 90 కి.మీ దూరం ఉందని, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి వివిధ పనుల మీద వెళ్ళే వారికి బస్సు సర్వీసులు అవసరమన్నారు. గిరిజన మోర్చా నాయకులు చలమలచర్ల పద్మరాజు, నల్లారి మురళీకృష్ణ, సునీల్, కిలారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గీతా ప్రవచనాలు

మచిలీపట్నం-టౌన్: బందరు వాసుదేవ గోశాల, దేశీయ గోవంశ సంరక్షణ సంఘం, ఇస్కాన్ భక్తబృందం ఆధ్వర్యంలో ఆగస్టు 2, 3 తేదీల్లో గీతా ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు మునిసిపల్ కౌన్సిల్ ఫ్లోర్‌లీడరు పల్లపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ కొట్టె వెంకట్రావు కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రం అందజేశారు.

ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసరుగా అజయ్‌ధర్ని



మచిలీపట్నం-టౌన్: బందరు 16 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసరుగా అజయ్‌ధర్ని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన లెఫ్టినెంట్ కల్నల్ ఎం.వి.వి.రామశేఖరరావు సోమవారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో పంజాబ్ నుంచి ఇక్కడకు అజయ్‌ధర్ని బదిలీపై వచ్చారు.

చెస్‌లో ప్రతిభ చూపిన జాహ్నవికి అభినందన

మచిలీపట్నం-రూరల్: జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించిన చెస్ చాంపియన్‌షిప్ పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని ఎం.బేబి జాహ్నవికి సోమవారం ప్రిన్సిపల్ నవీన్‌కృష్ణ సర్టిఫికేట్, మెడల్ అందించి అభినందనలు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	69, 77, 84
చికెన్ విత్ స్కిన్	136
చికెన్ స్కిన్‌లెస్	146

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	65
రిటైల్ ధర	79
చికెన్ విత్ స్కిన్	111
చికెన్ స్కిన్‌లెస్	130

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,96,500
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,500
వెండి (కిలో)	రూ39,600
వెండి (10 గ్రా)	రూ.396

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.08

పెడన జడ్పీ హైస్కూల్‌లో 24 మంది ఉపాధ్యాయుల బదిలీ

పెడన : జిల్లాలోనే అతి పెద్ద హైస్కూల్‌గా పేరొందిన పెడన జడ్పీ హైస్కూల్‌లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి. ఈ హైస్కూల్‌లో మొత్తం 52 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, వీరిలో 8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన 24 మంది ఉపాధ్యాయులను బదిలీ చేశారు. వీరికి హెచ్‌ఎం జ్యోతి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఎనిమిది సంవత్సరాల పాటు హైస్కూల్‌తో అనుబంధం కలిగిన ఈ 24 మంది ఉపాధ్యాయులు భారమైన హృదయాలతో హైస్కూల్‌ను వీడి వెళ్ళారు. మంగళవారం వీరు బదిలీ అయిన స్థానాలకు వెళ్లి విధులలో చేరతారు. వీరి స్థానాలలో కొత్తగా వచ్చే ఉపాధ్యాయులు కూడా మంగళవారం ఇక్కడ విధుల్లో చేరతారు.

పార్టీకి చేటు జరగకూడదు: జ్యేష్ఠ

జి.కొండూరు: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు, విస్తృత ప్రచారం చేసేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకునే కమిటీల తీరుతో పార్టీలకు చేటు వాటిల్లితే ఆయా పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన కుంటముక్కల్లో విలేకర్లతో మాట్లాడుతూ 2004 ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌కు 200 పైగా సీట్లు వచ్చిన తర్వాత ఆయన ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ, ఆదర్శ రైతుల వల్ల 2009లో సీట్ల సంఖ్య 160కి పడిపోయిందన్నారు. ప్రస్తుతం జన్మభూమి కమిటీ వల్ల కొన్ని చోట్ల మంచి పనులు జరుగుతున్నా, చాలా చోట్ల తప్పులే జరుగుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు బాధ్యత అధికారులపైనే ఉండాలన్నారు. ఒక వేళ లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు దొర్లితే కమిటీ సభ్యులు ఆ విషయాలను పాలకుల దృష్టికి తీసుకెళ్లాతే తప్ప పెత్తనం చేయకూడదన్నారు. ఇప్పటికైనా పాలకులు పూర్తిగా కమిటీలపై ఆధార పడకుండా పూర్తిగా పారదర్శంగా పథకాలు అమలయ్యేలా చూస్తే పార్టీకి మేలు జరుగుతుందన్నారు.

వైసీపీవి అసత్య ప్రచారాలే

● కొల్లి నాగేశ్వరరావు

జి.కొండూరు: ఉద్యోగ వర్గాల్లో అభద్రతా భావాన్ని కలిగించేందుకు వైసీపీ అసత్య ప్రచారాలు, అభూత కల్పనలకు పాల్పడుతుందని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వైసీపీ తీరు వినాశకారే విపరీత బుద్ధి అన్న చందంగా తయారైందని దుయ్యబట్టారు. అబద్ధపు రాతలతో ఉద్యోగ వర్గాలను ఆందోళనకు గురిచేయడం విడ్డూరంగా ఉందన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో తోడుగా నిలుస్తున్న ఉద్యోగ వర్గాలకు, వారి న్యాయమైన కోర్కెలన్నింటినీ నెరవేరుస్తున్న చంద్రబాబుపై ఆయా వర్గాలన్నీ పూర్తి విశ్వాసంతో ఉన్నాయన్నారు. వయో పరిమితిని 50 ఏళ్లకు కుదిస్తున్నారని, స్వచ్ఛంద పదవీ విరమణ కోరుతున్నారని చేప్తే వినే స్థితిలో ఉద్యోగులు లేరన్నారు. నిరాధార వార్తల్ని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి యనమల ఖండించడంతో ఉద్యోగ వర్గాల్లో పూర్తి విశ్వాసం నెలకొందన్నారు.

గిడ్డంగి నిర్మాణానికి కేంద్రం రూ. 1.20 కోట్లు మంజూరు

కంచికచర్ల: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండువేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన గిడ్డంగి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 1.20 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు ఏఎంసీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ చెప్పారు. యార్డులో 38 వందల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన ఆరు గిడ్డంగులు ఉన్నాయన్నారు. అవసరాలకు ఈ గిడ్డంగులు చాలటం లేదని, ర్షాకాలంలో ఆరు బయట ఉంచాల్సి రావటంతో వ్యవసాయ ఉత్పత్తులు తడుస్తున్నాయన్నారు. కొత్త గిడ్డంగి నిర్మాణానికి టెండర్లు కూడా పిలిచారని చెప్పారు. యార్డులో కవర్డ్ ప్లాట్‌ఫారమ్ మాత్రం ఒక్కటే ఉంది. అవసరాల దృష్ట్యా మరొక కవర్డ్ ప్లాట్‌ఫారమ్ నిర్మించేందుకు 43 లక్షల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు అందచేసినట్టు ఆయన తెలిపారు.

తైక్వాండోలో ఈశ్వర్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

చల్లపల్లి : విశాఖపట్నంలోని ఉక్కు ఇండోర్ స్టేడియంలో ఈనెల 28, 29 తేదీల్లో జరిగిన 3వ కేడెట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో పోటీల్లో చల్లపల్లిలోని ఈశ్వర్ అకాడమీ విద్యార్థులు పతకాలు సాధించారు. పోటీలకు వివిధ జిల్లాల నుంచి సుమారు 200మంది విద్యార్థులు పాల్గొనగా, ఈశ్వర్ అకాడమీ విద్యార్థులు మూడు వెండి పతకాలు, ఒక రజత పతకాన్ని సాధించారు. పతకాలు సాధించిన అకాడమీ విద్యార్థులు కె.భార్గవి, ఎం.దుర్గాచరణ్, శ్రావ్య, వరుణ్‌ప్రసాద్‌లను మాస్టర్ ఈశ్వర్, విశ్వ, కోచ్ సుబ్బారావులు అభినందించారు.

మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజ

మంటాడ (పమిడిముక్కల): మంటాడలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం సాయంత్రం మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజా మహోత్సవం జరిగింది. పలువురు మహిళా భక్తులు సమిష్టి కుంకుమ పూజలో పాల్గొన్నారు. అర్చకులు మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. ఈవో కె.శ్రీనివాస్ పూజాకార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆగస్టు 17వ తేదీ వరకు కుంకుమ పూజా మహోత్సవాలు జరుగుతాయని ఈవో తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిట

నూజివీడు : ఆగస్టు1 నుంచి భూవిలువలు పెరుగుతుండటంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సోమవారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. రాష్ట్రరాజధాని ప్రకటన అనంతరం భారీ స్థాయిలో భూక్రయ, విక్రయాలు సాగి రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడటం ఇదే మొదటి సారి. రాష్ట్రంలో భూముల విలువల బుక్ వాల్యూను పెంచుతూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అదనపు భారం పడే అవకాశం ఉండటంతో కొనుగోలుదారులు సోమవారం తమ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేసుకోవాలని ప్రయత్నించటం విశేషం.

మానవహక్కుల పరిరక్షణకు కృషి



దళితవాడలో మానవహక్కుల పరిరక్షణపై చర్చిస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి

విస్సన్నపేట : మానవ హక్కుల పరిరక్షణ రాజ్యాంగం ప్రకారం ప్రతిపౌరుడికి లభించిన ఆయుధమని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజ్యలక్ష్మి అన్నారు. కొండపర్వ దళితవాడలో సోమవారం మానవ వాక్కుల పరిరక్షణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు మట్టావేణుబాబు, ఉపసర్పంచ్ ఏసు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలు అందరికీ కొన్నిహక్కులు కల్పించటం జరిగిందని, వాటిని పరిరక్షించుకుంటూ బాధ్యతలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఎక్కడైనా మానవహక్కులకు భంగం వాటిల్లిదే తప్పనిసరిగా న్యాయస్థానం ద్వారా చట్టపరంగా తమ హక్కులను తిరిగి పొందవచ్చని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, ఆర్ఐ సుధాకర్, వీఆర్వో కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకం ..అప్రమత్తంగా ఉండాలి



శ్రీశ్రీ విద్యాసంస్థల్లో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంఈవో వెంకటరత్నం

విస్సన్నపేట : విద్యార్థి దశ ఎంతో కీలకమని, డ్రగ్స్ వంటి దుర్వ్యసనాలకు లోనకాకుండా ఉండాలని ఎంఈవో వెంకటరత్నం అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై సోమవారం విస్సన్నపేట శ్రీశ్రీ విద్యాసంస్థల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. లేఖన స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటరత్నం, డీటీ చిట్టిబాబు, ఆర్ఐ సుధాకర్, శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్.వెంకట్, సిహెచ్ రాజేంద్రప్రసాద్ (ఆర్‌పి) తదితరులు పాల్గొన్నారు. ఎంఈవో వెంకటరత్నం మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు కృషిచేయాలన్నారు. నూతన సాంకేతిక విజ్ఞానాన్ని విద్యాభివృద్ధికే వినియోగించుకోవాలన్నారు. లేఖన స్వచ్ఛంద సేవాసంస్థ ఉపాధ్యక్షురాలు కాంతాకుమారి తదితరులు పాల్గొన్నారు. కళాజాత బృందం ప్రదర్శన, గీతాలు అందర్నీ ఆలోచింప చేశాయి.

మామిడికి ప్రత్యామ్నాయంగా సీడ్ పత్తి

- నూజివీడు ప్రాంతంలో ఏటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- కంపెనీల మధ్య పోటాపోటీ
- మహిళా కూలీలకు పెరిగిన గిరాకీ



ఆగిరిపల్లిలో సాగుచేసిన సీడ్‌పత్తి

ఆగిరిపల్లి : నూజివీడు డివిజన్‌లో విత్తనపత్తి సాగుకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఖర్చు అధికమైనా, శ్రమ చేయాల్సివున్నా అందుకు తగ్గట్లుగానే ఫలితాలు ఉండటంతో రైతాంగం ఈ సాగుపట్ల మొగ్గు చూపుతున్నారు. రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో విత్తనపత్తిని సాగుచేస్తుండగా, ప్రతిఏటా సాగు విస్తీర్ణం పెరుగుతూనే ఉంది. ప్రస్తుత తరుణంలో ఈ ప్రాంతంలో ప్రధాన ఆదాయ వనరుగావున్న మామిడిపంట పూర్తిగా దెబ్బతిని సాగుఖర్చులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రైతులు మామిడి తోటలను నరికివేసి ఇందుకు ప్రత్యామ్నాయంగా విత్తనపత్తి సాగుపై దృష్టి సారించారు. పత్తి విత్తన కంపెనీలు కూడా పోటీపడి రైతులను ఈ సాగుకు ప్రోత్సహిస్తున్నాయి. డివిజన్‌లో పేద, తులసి, కావేరి, బన్ని, టాటా తదితర కంపెనీలు ఈ ప్రాంతంలో విత్తనోత్పత్తిని చేస్తున్నాయి. విత్తనోత్పత్తి చేసే రైతులకు ఎకరాకు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు రాబడి వస్తోంది. సీడ్ పత్తి సాగుచేస్తున్న రైతులకు ఆయా కంపెనీల నుంచి పెట్టుబడిగా ఎకరాకు రూ.30 వేల వరకు ఇస్తుండటంతో చిన్న, సన్నకారు రైతులు కూడా సీడ్ పత్తిని సాగుచేస్తున్నారు. ఈ సాగుకు ఎకరాకు రూ.1.50లక్షల వరకు పెట్టుబడి అవుతున్నా రైతులు ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా ఈ పంటసాగును చేపడుతున్నారు. ఎకరాకు 3 నుంచి ఐదు క్వింటాళ్ల గింజలు, ఆరు నుంచి 10 క్వింటాళ్ల దూది దిగుబడి రాబడుతున్నారు. ఆరు నెలల పంట కాలంలో మగ పూత పుప్పొడితో, ఆడ చెట్ల మొగ్గను క్రాస్ చేయటమే పత్తి పంట సాగులో ప్రధానమైన అంశంగా ఉంటుంది. క్రాస్ చేసే విధానంలో ఏ మాత్రం తేడా జరిగినా దీని ప్రభావం దిగుబడిపైన చూపుతుంది. గింజల మొలకశాతంలో కూడా తేడా వచ్చే పరిస్థితి ఉంది. క్రాసింగ్ తప్పిదంతో గింజలను కంపెనీలు తిరస్కరిస్తే రైతులు లక్షల మేర నష్టపోయే ప్రమాదం కూడా ఉందని చెప్తున్నారు.

సీడ్ పత్తి సాగుకు మహిళా కూలీలు ఎక్కువగా అవసరం కావడంతో ప్రస్తుతం వీరికి మంచి డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది డివిజన్‌లో ఇప్పటికే 500కు పైగా ఎకరాల్లో పత్తిసాగు విస్తీర్ణం పెరగడంతో మహిళా కూలీలకు మంచి గిరాకీ ఏర్పడింది. ఎకరాకు 12 మంది చొప్పున మహిళా కూలీలు అవసరం ఉండటంతో పత్తిసాగుచేసే రైతులు ముందుగానే కూలీలకు పలు రకాల బహుమతులు అందించి వారితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. అయినప్పటికీ మహిళా కూలీల కొరత ఉండటంతో చుట్టుపక్కల మండలాల నుంచి, సుదూరప్రాంతాల నుంచి కూడా పత్తి సాగు కోసం మహిళా కూలీలతో ఒప్పందాలు చేసుకుంటున్నారు.

మహిళా కూలీలకు నాలుగు మాసాల ఉపాధి

సీడ్ పత్తి సాగుతో మహిళా కూలీలకు నాలుగుమాసాల పాటు ఉపాధి లభిస్తోంది. పత్తి క్రాసింగ్‌కు, దూది తీతకు మహిళా కూలీలు ఎక్కువగా అవసరమవ్వడంతో వీరి ఉపాధికి మంచి గిరాకీ లభిస్తోంది. రైతులు మాత్రం మహిళా కూలీలను పంపే ముఠా మేస్త్రీలను ప్రసన్నం చేసుకునేందుకు వారికి తాయిలాలు ప్రకటించి మరీ ముందుగానే తమ చెప్పుచేతల్లో ఉండేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు.

ఎండుతున్న మామిడి

- బెట్ట పరిస్థితులతో కోలుకోలేని దెబ్బ
- ప్రత్యామ్నాయం వైపు రైతన్న చూపు



కొన్నంగుంటగ్రామంలో ఎండిపోతున్న మామిడిచెట్లు

నూజివీడు రూరల్ : నూజివీడు మామిడి రైతుకు పుష్కర కాలం నాటి కష్టాలు ఎదురవుతున్నాయి. 14 సంవత్సరాల క్రితం నూజివీడు మామిడి ఏ పరిస్థితులనైతే ఎదుర్కొందో నేడు అదే పరిస్థితులతో తోటల్లోని చెట్లు నిలువునా ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. నూజివీడు మండలంలో దాదాపు ఆరు వేల హెక్టార్‌లలో మామిడి సాగులో ఉంది. అయితే గత మామిడి సీజన్‌లో ఆకాశంనుంచి చినుకు జాలువారకపోవడంతో తీవ్రబెట్ట పరిస్థితులను ఎదుర్కొన్నారు. మామిడితోటలు నేటికీ కోలుకోవడం లేదు. వర్షాలు సమృద్ధిగా పడినా మామిడిచెట్లు నిలువునా ఎండిపోతుండటంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితిలో రైతు కొట్టుమిట్టాడుతున్నాడు రైతులు మామిడితోటలను నిలువునా తెగనరికి వేరే పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. జామ, మొక్కజొన్నల విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుండగా నాటుపొగాకుపై రాష్ట్రప్రభుత్వం నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నా రైతు తిరిగి ఆవైపుగా మొగ్గుచూపడంతో నాటుపొగాకు కూడా నూజివీడు మండలంలో విస్తారంగా సాగులోకి వస్తోంది.

అందుబాటులోకి ఎత్తిపోతల

- నాలుగు పథకాల పనులు పూర్తి
- ఆరుతడి పంటలకు సాగు నీరందే అవకాశం
- త్వరగా ప్రారంభించాలని రైతుల వేడికోలు



గనిఆత్కూరు ఎత్తిపోతల పథకం



పథకం పంపుహౌస్ లోపల బిగించిన మోటార్లు

కంచికచర్ల : నాలుగు ఎత్తిపోతల పథకాలు అందుబాటులోకి రాగా ఈ ఖరీఫ్‌లో సాగునీరు అందిస్తారన్న ఆశతో నందిగామ నియోజకవర్గ రైతులు ఎదురు చూస్తున్నారు. పైపులైను లీకులకు మరమ్మతులు చేసి పథకాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. ఈ నాలుగు పథకాలను త్వరలో ప్రారంభించాలని అధికారులు కూడా యోచిస్తున్నారు. ఈ మేరకు పాలకులకు సంకేతాలు కూడా వెళ్లినట్టుగా తెలిసింది.

చింతలపాడు ఎత్తిపోతల పథకం-2

చందర్లపాడు మండలం చింతలపాడు ఎత్తిపోతల పథకం-2 ఎట్టకేలకు పూర్తైంది. కొద్ది రోజుల క్రితమే దాదాపుగా అన్ని పనులు పూర్తయ్యాయి. వెలదికొత్తపాలెం - పోపూరు గ్రామాల మధ్య కృష్ణానదిపై ఈ పథకాన్ని నిర్మించారు. ప్రతిపాదిత వ్యయం 21.46 కోట్ల రూపాయలు. 2012లో చేపట్టిన ఈ పథకం పనులు మూడేళ్లలో పూర్తి కావల్సి ఉండగా, మరో రెండేళ్లు ఆలస్యమైంది. సుమారుగా 4.5 కిలోమీటర్ల పొడవున పైపులైను వేశారు. ఈ పైపులైను ద్వారా నీటిని ఏటూరు మేజర్ కాల్వలోకి విడుదల చేయనున్నారు. ఈ పథకం వల్ల చింతలపాడు, తోటరావులపాడు, కొత్తపాలెం, పాటెంపాడు, పోపూరు, వీభరీతలపాడు, ఏటూరు, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన 4740 ఎకరాలకు సాగునీరు అందనున్నది. అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు చింతలపాడు సబ్‌స్టేషన్ నుంచి పథకం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫారమ్ వరకు ప్రత్యేకంగా లైను వేశారు. ఇప్పటికే అధికారులు రెండు సార్లు ట్రయల్ రన్ కూడా వేశారు.

మోగులూరు ఎత్తిపోతల పథకం

కంచికచర్ల మండలంలో కొత్తపెండ్యాల - వేములపల్లి గ్రామాల మధ్య మునేటిపై చేపట్టిన మోగులూరు ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తైంది. మూడు కిలోమీటర్లకు పైగా పైపులైను వేశారు. నీటిని పైపులైను ద్వారా నాగార్జున సాగర్ కాల్వలోకి మళ్లించనున్నారు. ఈ పథకం వ్యయం 12.86 కోట్లరూపాయలు. మోగులూరు, మున్నలూరు, వేములపల్లి, పెండ్యాల తదితర గ్రామాలకు చెందిన 4812 ఎకరాలకు సాగునీరు అందనున్నది. ట్రయల్ రన్ కూడా వేశారు. గత రబీ సీజన్‌లో కొద్ది రోజులు నీటిని కూడా విడుదల చేశారు. త్వరలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో ప్రారంభించాలని చూస్తున్నట్టు తెలుగుదేశం నాయకుడు వెలగా నరసింహారావు చెప్పారు.

కంచికచర్ల ఎత్తిపోతల పథకం

చెవిటికల్లు వద్ద కృష్ణానదిపై చేపట్టిన కంచికచర్ల ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తైంది. ఈ పథకం నిర్మాణ వ్యయం 32.20 కోట్ల రూపాయలు. సుమారుగా ఆరు కిలోమీటర్ల దూరం పైపులైను వేశారు. కొద్ది నెలల క్రితమే ఈ పథకం సివిల్, మెకానికల్ పనులు పూర్తి అయ్యాయి. కంచికచర్ల, మోగులూరు, బత్తినపాడు, మున్నలూరు తదితర గ్రామాలకు చెందిన 4,818 ఎకరాలకు సాగునీరు అందనున్నది. ఈ పథకాన్ని కూడా అధికారులు ట్రయల్ రన్ వేశారు. అక్కడక్కడ ఏర్పడిన పైపులైను లీకులను కూడా బాగు చేశారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు.

గనిఆత్కూరు ఎత్తిపోతల పథకం

చెవిటికల్లు వద్ద కృష్ణానదిపై చేపట్టిన గనిఆత్కూరు ఎత్తిపోతల పథకం ఏడాది క్రితం పూర్తైంది. సుమారుగా మూడు కిలోమీటర్ల దూరం పైపులైను వేశారు. మోగులూరు అడ్డరోడ్డు వద్ద గల సాగర్ కాల్వలోకి నీటిని మళ్లించనున్నారు. ఈ పథకం వ్యయం 9.10 కోట్ల రూపాయలు. చెవిటికల్లు, గనిఆత్కూరు తదితర గ్రామాలకు చెందిన 1843 ఎకరాలకు సాగునీరు అందనున్నది. గత రబీ సీజన్‌లో సాగునీరు లేక మిర్చి తోటలు ఎండుతుండగా, ట్రయల్ రన్‌లో భాగంగా ఈ పథకం ద్వారా కొద్ది రోజులు నీరందించారు.

మరో ఆరు పథకాల ఏర్పాటుకు సన్నాహాలు

నియోజకవర్గంలో మరో ఆరు కొత్త సాగునీటి ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య కృషి చేస్తున్నారు. కృష్ణానదిపై చేపట్టనున్న బొబ్బిళ్లపాడు, గుడిమెట్ల-3, మునేటిపై చేపట్టనున్న కంచల పథకాలకు ఇప్పటికే హైడ్రాలజికల్ క్లియరెన్స్ వచ్చింది. 5,819 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ మూడు పథకాల నిర్మాణ వ్యయం రూ.60.25 కోట్లు అవుతాయని అధికారులు అంచనా వేశారు. రూ.62 కోట్లతో కృష్ణానదిపై తుర్లపాడు, కేతవీరునిపాడు, గుత్తావారిపాలెం పథకాలు ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వీటికి సంబంధించి ఇప్పటికే సర్వే చేసిన ఐడీసీ అధికారులు డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ విషయమై ఐడీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.వి. జగదీష్ మాట్లాడుతూ, ఆరు కొత్త పథకాలకు కూడా వీలైనంత త్వరగా అనుమతులు తీసుకువచ్చేందుకు మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే సౌమ్య కృషి చేస్తున్నారని చెప్పారు.

తెలుగుజాతి చరిత్రలో దాలిపర్తికి ప్రత్యేక స్థానం

● విగ్రహావిష్కరణ సభలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

లక్ష్మీపురం(చల్లపల్లి) : తెలుగుజాతి చరిత్రలో ప్రముఖ నాదస్వర విద్వాంసులు దాలిపర్తి పిచ్చహారికి ప్రత్యేక స్థానం ఉందని, లక్ష్మీపురం గ్రామానికి కాంతినిచ్చే వజ్రం పిచ్చహారి అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. నాదస్వర సుధాల హరి దాలిపర్తి పిచ్చహారి విగ్రహా విష్కరణ ఆయన స్వగ్రామమైన లక్ష్మీపు రంలో సోమ వారం సాయంత్రం జరిగింది. నాధార్ణవ అన్నవరపు రామస్వామితో కలిసి బుద్ధప్రసాద్ పిచ్చహారి విగ్రహాన్ని ఆవిష్క రించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, కర్ణాటక సంగీతానికి ఆద్యులు తెలుగు వారేననీ, ఆ శిష్య పరంపర కొనసాగింది దివిసీమలోనే అని తెలిపారు. కర్ణాటక సంగీతానికి ఆయువుపట్టు నాదస్వరం, తెలుగుభాష అన్నారు. కర్ణాటక సంగీతం తెలుగు కృతులతోనే ఉంటుందనీ, సంగీత ప్రధానమైన భాష తెలుగును కాపాడుకోవా లని సూచించారు. నాదస్వర విద్వాంసునిగా తెలుగునాటే కాకుండా దక్షిణాదిలో పిచ్చహారి తన నాదస్వర మాధుర్యాన్ని శ్రోతలకు వినిపించారని తెలిపారు. తెలుగుజాతి చరిత్రలో సాంస్కృతిక వారసత్వానికి చిరునామాగా నిలిచిన దివిసీమకు తాను ప్రాతినిధ్యం వహించటం ఎంతో గర్వకారణమన్నారు. నాదస్వర వాయిద్యం మన సొత్తు అనీ, ఆ ఖ్యాతిని కాపాడుకోవాలని కోరారు. పిచ్చహారి జయంతి, వర్ధంతులకు నాదస్వర కచేరీలు నిర్వహించే బాధ్యత నాయీ బ్రాహ్మణ సంఘీయులు తీసుకోవాలని, దాలిపర్తి పిచ్చహారి పేరిట భవనాన్ని నిర్మించేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు.

ప్రముఖ సంగీత విద్వాంసులు బూసర పల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తంజావూరు జిల్లా నాదస్వరానికి పెట్టింది పేరైతే ఆ ప్రాంతంలో గౌరవింపబడ్డ విద్వాంసులు పిచ్చహారి అని కొనియాడారు. తమిళనాడులో ఎవరికీ అందనిరీతిలో పిచ్చహారికి గౌరవం లభించిందని, మచిలీపట్నంలో జరిగిన గజారోహణం దాలిపర్తి నాదస్వర ఘన చరిత్రకు నిదర్శనమన్నారు భారతదేశంలో సాంస్కృతిక మూలాలకోసం అన్వేషించే రాజకీయ నాయకుడు బుద్ధప్రసాద్ అని పేర్కొన్నారు.

చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు అధ్యక్షతన జరిగిన సభలో విగ్రహదాత యార్లగడ్డ అరవింద్, సీవోవో జి.వెంకటేశ్వర రావు, నాట్యాచార్యులు కళాకృష్ణ, భాగవతారిణి దాలిపర్తి ఉమామహేశ్వరి, పిచ్చహారి కుమారుడు సత్యనారాయణప్రసాద్, జడ్పీటీసీ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ అన్నవరపు బ్రహ్మయ్య, శిల్పి గుత్తికొండ శివ, ప్రముఖులు మూల్పూరి వెంకటేశ్వరరావు, ధన్వంతరి, కనకారావు, పావులూరి రాంప్రసాద్, మోర్ల రాంబాబు, నిడమానూరి దిలీప్‌కుమార్, డీజీఎం ఎం.రామ్మోహనరావు, తహసీల్దార్ బి.భిక్షారావు, కార్యదర్శి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు. అతిథులను, శిల్పిని ఘనంగా సత్కరించారు.



లక్ష్మీపురంలో దాలిపర్తి పిచ్చహారి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్, నాధార్ణవ రామస్వామి ప్రభృతులు

కారణజన్ములు పిచ్చహారి

నాధార్ణవ అన్నవరపు రామస్వామి మాట్లాడుతూ, దాలిపర్తి పిచ్చహారి కారణజన్ములని, అలాంటి నాదస్వర విద్వాంసులు పుట్టలేదని, ఇకపై పుట్టబోరన్నారు. ఆయన నాదస్వర వాదనాన్ని వినే అదృష్టం తనకు కలిగిందని, ఆంధ్ర దేశానికి దక్షిణ దేశ బాణీలను తీసుకువచ్చిన ఘనులని కొనియాడారు. పిచ్చహారి నాదస్వర వాదనంతోపాటు అద్భుతంగా పాడేవారని, ఆయనతో కలిసి ఉన్న అనుభవాలను గుర్తుచేసుకున్నారు. తెలుగుభాష, సాంస్కృతిక వికాసానికి కృషిచేస్తున్న బుద్ధప్రసాద్‌ను అభినందించారు.

ఆకట్టుకున్న నాదస్వర కచేరీ

పిచ్చహారి విగ్రహావిష్కరణ సందర్భంగా నిర్వహించిన నాదస్వర కచేరీ ఆహుతులను మంత్రముగ్ధులనుచేసింది. తిరుపతికి చెందిన ప్రముఖ నాదస్వర విద్వాంసులు వడ్లాది సత్యనారాయణ నేతృత్వంలో ఎం.వి.సుబ్బరామయ్య, పి.సాయికుమార్, ఆర్.సుధాకర్, గంగాధర్‌లు కచేరీ చేశారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నాధార్ణవ అన్నవరపు రామస్వామి, బూసరపల్లి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రజలు పెద్దఎత్తున కచేరీలో పాల్గొన్నారు.



నాదస్వర కచేరీ చేస్తున్న విద్వాంసులు సత్యనారాయణ తదితరులు

భారతీయ సంస్కృతిని భావితరాలకు అందించాలి

● ఎన్నారై చిన్నారి సహజ భగవద్గీత శ్లోక పారాయణం



భగవద్గీత శ్లోక పారాయణం చేస్తున్న చిన్నారి సహజ, పక్కన కళాశాల కోశాధికారి కెఎస్ అప్పారావు

గుడివాడ (రాజేంద్రనగర్) : భారతీయ సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల పాలకవర్గ కోశాధికారి కె.ఎస్.అప్పారావు అన్నారు. స్థానిక ఏఎన్ఆర్ డీఈడీ కళాశాలలో చికాగో ప్రాంతానికి చెందిన కాట్రగడ్డ శ్రీనివాస్-అనిత దంపతుల కుమార్తె చిన్నారి సహజ(11)చే సోమవారం భగవద్గీత శ్లోక పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో పాశ్చాత్య సంస్కృతి వల్ల మన సంప్రదాయాలు కనుమరుగవుతుంటే విదేశాలలో మాత్రం భారతీయులు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో భారతీయులు వారి పిల్లలకు భగవద్గీత శ్లోకాలలో శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో సహజ భగవద్గీత శ్లోకాలను నేర్చుకుని వాటిని మన దేశంలో ఆలపించేందుకు వచ్చిందన్నారు. ఈ సభలో భగవద్గీతలోని 13, 14, 15 అధ్యాయాలలోని శ్లోకాలను సహజ ఆలపించింది. ఈ శ్లోక పారాయణం విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.సుధీర్ బాబు, అధ్యాపకులు బి.ఆనంద బాబు, సిహెచ్.ప్రకాష్, ఎం.ఎం.ముఖర్జీ, జి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన దివ్యాంగుల గానామృతం

● ఆశీస్సులు అందచేసిన తాత్వికులు చిట్టా



శ్రీకాకుళం అంధ కళాకారులను అభినందిస్తున్న తాత్వికులు చిట్టా

జగ్గయ్యపేట: దివ్యాంగుల్లో అంతర్లీనంగా ఆమోఘమైన ప్రతిభ దాగి ఉంటుందని, గుర్తించి ప్రోత్సహిస్తే ఎవరికీ తీసిపోరని తాత్వికులు, గాయత్రీ ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి అన్నారు. పట్టణంలో శ్రీకాకుళం నుంచి వచ్చిన యువ అంధ గాయకులు సంగీత విభావరి నిర్వహించారు. వారిలో ప్రతిభాపాటవాలపై తన శిష్యులు అందించిన సమాచారంతో సంగీత విభావరికి వచ్చిన శాస్త్రి తన వంతు ఆర్థిక సహాయం చేశారు. అంధత్వం శాపంగా భావించి బాధపడక గానామృతాన్ని పదిమందికి పంచుతున్న వారు అభినందనీయులని ప్రశంసించారు. ఆయన వెంట పట్టణ బీసీ సంఘం నేత దేవరకొండ శ్రీనివాసరావు, శేఖర్, కోటగిరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీపుకు తాళ్లు కట్టి ఊరేగింపు

● పదవీ విరమణ చేసిన అధికారికి ఘన వీడ్కోలు



మచిలీపట్నం-టౌన్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వెళుతున్నప్పుడు ఆయనను గుర్రపు బండిపై కూర్చోపెట్టి గుర్రాలకు మారుగా విద్యార్థులే రైల్వేస్టేషన్ వరకు తీసుకుని వెళ్ళారు. ఈ సంఘటనను గుర్తు చేసే విధంగా 16వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎం.వి.వి. రామశేఖరరావు సోమవారం రిటైరయిన సందర్భంగా ఆయన జీపుకు తాళ్లు కట్టి ఎన్‌సీసీ ఆఫీసర్లు, విద్యార్థులు ఇంటికి తీసుకెళ్ళి వీడ్కోలు పలికారు. స్థానిక ఎన్‌సీసీ కార్యాలయం నుంచి పరాసుపేట సెంటర్ వరకు జరిగిన ఈ ఊరేగింపు పురప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు ఉమాకాంత్, శుభకర్, మైకేల్, పీటర్‌సన్, నాగేశ్వరరావు, నిర్మలకుమారి, నాగమణి, నాగరాజు, అరుణకుమారి పాల్గొన్నారు.

శోభనాచలుని ఆలయ పవిత్రోత్సవాలు రేపటి నుంచి

ఆగిరిపల్లి: ఈనెల 2వ తేదీ నుంచి 5 వరకు స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ పవిత్రోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో జోగి రాంబాబు చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సుప్రభాత సేవ, దేవస్థాన నిత్యకార్యక్రమా లతో పాటు విశేషఅర్చనలు జరుగుతాయన్నారు. 2వ తేదీన అంకురార్పణ, దీక్షాధారణ తదితర పూజలు నిర్వహిస్తారన్నారు. 4వ తేదీ సాయంత్రం మహాపూర్ణాహుతి, స్వామి శాంతికల్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. లోక కల్యాణార్థం జరిగే ఈ పవిత్రోత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.



సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

వెలకట్టలేని సేవ..

డ్రైయిన్లలో దిగి మురుగు, సిల్టు తీస్తున్న కార్మికులు

మచిలీపట్నం-టౌన్: మురుగు గుంటలను చూస్తేనే మనకు వికారం కలుగుతుంది.. మురుగు నుంచి వచ్చే దుర్గంధానికి ముక్కు మూసుకుని వడివడిగా వెళ్లిపోతాం.. మరి వారు ఎటువంటి సంకోచం లేకుండా మురుగులో దిగుతారు.. దుర్గంధాన్ని భరిస్తూ మురుగును ఎత్తిపోస్తారు. పట్టణంలో రోజూ ఏదో ప్రాంతంలో సైడ్ డ్రెయిన్లలో దిగి పేరుకుపోయిన సిల్టును తీస్తూ మురుగునీరు సక్రమంగా పారేలా చేస్తున్న కార్మికులు మనకు కానవస్తుంటారు. మురుగు కాల్వల్లో దిగి సిల్టు తీయడం ఏమంత తేలికైన పనికాదు. పట్టణంలో గత రెండు నెలలుగా మురుగుకాల్వల్లో పూడికతీత పనులు చేస్తున్న ఈ కూలీల పనిని గుర్తించే వారే లేరు. కూటి కోసం కోటి విద్యలు అన్నట్టు వారికి వచ్చిన విద్య ఇదే. ఎంత లోతైన మురుగుకాల్వలోనైనా దిగి పూడిక తీస్తుంటారు. ఇలా పూడికతీత పనులు చేస్తున్నప్పుడు వారు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం. కాళ్ళకు గాజు పెంకులు గుచ్చుకుంటాయి. మురుగునీరు తీసి బైట పోస్తున్నప్పుడు చేతులకు గుండుసూదులు, గాజు పెంకులు వంటివి గుచ్చుకుంటాయి. ఇన్ని సమస్యలు ఎదురవుతున్నా బక్కెట్లతో మురుగు నీటిని, మట్టిని అవలీలగా తోడేస్తూ ఉంటారు. వీరికి పనికితగ్గ ఫలితం లభిస్తోందా? లేదా? అనేది ప్రశ్నార్థకమే. కొన్ని నగరాల్లో మురుగుకాల్వల్లోని మురుగునీటిని, సిల్టును తీసే యంత్రాలు వచ్చాయి. అలాంటి యంత్రాలు బందరుకు వస్తే మాకు ఈ పని కూడా పోతుందని నారాయణపురం దేవునిచెరువుకు చెందిన ఈ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మునిసిపల్ కార్యాలయం వద్ద మురుగు కాల్వలో పూడిక తీస్తున్న కార్మికులు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న 104 కాంట్రాక్టు ఉద్యోగులు

కలెక్టరేట్ వద్ద 104 ఉద్యోగుల ధర్నా

మచిలీపట్నం-టౌన్: అక్రమంగా తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద సోమవారం 104 కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకులు బి.సుబ్రహ్మణ్యం, ఫణికుమార్, రవీంద్రకుమార్, రమేష్, కుటుంబరావు ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, చంద్రన్న సంచార చికిత్స పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. వాహనాల్లో మెరుగైన సేవలందించేందుకు ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని, చంద్రన్న సంచార చికిత్స వాహనాలకు సకాలంలో మందులు సమకూర్చాలని, నెలకొకసారి వాహనాలకు మరమ్మతులు జరిపించాలన్నారు. శ్రీనివాసరావు, రమేష్, వసంతరావు, కిషోర్, ముక్తేశ్వరరావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దారు నారదమునికి వినతిపత్రం అందజేస్తున్న కాపు జేఏసీ నాయకులు

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

కాపు జేఏసీ వినతి

మచిలీపట్నం-రూరల్: కాపు నాయకుడు ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం సహకరించాలని మచిలీపట్నం కాపు జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పలువురు నాయకులు తహసీల్దారు నారదమునికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజి మాట్లాడుతూ, ఎన్నికల హామీగా ఇచ్చిన కాపు రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు.

మంజునాథ కమిషన్ నివేదికను వెంటనే బయట పెట్టాలన్నారు. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం చేయాలని కోరారు. ముద్రగడ సొంతూరులో పోలీసు పాలనను తొలగించి పాదయాత్రకు అనుమతివ్వాలని కోరారు. ప్రభుత్వంతో చర్చించి జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బీజేపీ, వైసీపీ, వర్తక, వ్యాపార, ప్రజా సంఘాలు ముద్రగడ పాదయాత్రకు మద్దతు నిస్తున్నాయని, అధికారుల ద్వారానైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుసుకుని పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీ మిరియాల కాపునాడు అధ్యక్షుడు గంటా సురేష్, పట్టణ కాపు సంఘ నాయకులు అనుమకొండ రామకృష్ణ, అనుమకొండ కృష్ణ, వైసీపీ నాయకుడు మాదివాడ రాము, మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాబా, వాడపాలెం మాజీ సర్పంచ్ మేడిశెట్టి నాగసూర్యచంద్రరావు, పంచకర్ల సాయి, గోళ్ళ నందకిశోర్, కూనపురెడ్డి జితేంద్ర, సుంకర కిశోర్, సిటికేబుల్ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై కేయూ వీసీకి వినతి

మచిలీపట్నం-రూరల్: విద్యార్థుల సమస్యలపై కృష్ణా యూనివర్సిటి వీసీకి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. డిగ్రీ విద్యార్థులకు చదువు పూర్తి అయిన వెంటనే ఒరిజినల్ సర్టిఫికేట్లు అందజేయాలని కోరారు. సర్టిఫికేట్లలో తల్లిదండ్రులు, అసలు పేర్లు తప్పుగా ముద్రణ అయితే వాటిని సరిచేయాలని కోరారు. పరీక్షలు, రుసుము, తదితర విషయాలను బోర్డులో అందరికీ తెలిసే పెట్టాలని సంఘ నాయకులు వీసీ కృష్ణారావును కోరారు. విద్యార్థుల సమస్యలను తప్పక పరిష్కరిస్తానని వీసీ విద్యార్థి సంఘ నాయకులు ఎం.సందీప్, సురేష్ తదితరులకు చెప్పారు.

రోల్డుగోల్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్యాపి అధ్యక్షుడు రామారావు

మచిలీపట్నం - రూరల్: రోల్డుగోల్డు జ్యూయలరీ వ్యాపారుల సమస్యలు ప్రధాన మంత్రి మోదీకి తెలియజేస్తానని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ (ప్యాపి) అధ్యక్షుడు బి.వి.రామారావు అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లిలో మచిలీపట్నం ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం వ్యాపారులతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోల్డుగోల్డు వ్యాపారులకు ఎగుమతులు, దిగుమతులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే జ్యూయలరీ వ్యాపారులకు బ్యాంక్ రుణాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కరించేందుకు త్వరలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఏ పారిశ్రామిక రంగమైనా పట్టుదల, కృషితోనే రాణించగలుగుతామన్నారు. రోల్డుగోల్డు పరిశ్రమ అభివృద్ధి బాటలో పయనించడానికి అవసరమైన సాయం అందిస్తామని పేర్కొన్నారు. కాగా జీఎస్‌టీ, తదితర పన్నుల భారంతో జ్యూయలరీ పరిశ్రమ ఇబ్బందిలో ఉందని, ఈ సమస్య పరిష్కరించాల్సిందిగా పలువురు వ్యాపారులు కోరారు. మచిలీపట్నం ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకట సుబ్బారావు, పంచపర్వాల సత్యనారాయణ, వ్యాపారులు పాల్గొన్నారు.



రోల్డుగోల్డు వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

అమరావతికి బస్సు సర్వీసు నడపాలి

మచిలీపట్నం-టౌన్: నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అయిన అమరావతికి బందరు నుంచి బస్సు సర్వీసు నడపాలని ఆర్టీసీ డీఎం మూర్తిని బీజేపీ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ పంతం గజేంద్ర, అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కూనపరెడ్డి శ్రీనివాసరావు కోరారు. సోమవారం డీఎంను కలసి వారు వినతిపత్రం సమర్పించారు. బందరు నుంచి అమరావతికి 90 కి.మీ దూరం ఉందని, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి వివిధ పనుల మీద వెళ్ళే వారికి బస్సు సర్వీసులు అవసరమన్నారు. గిరిజన మోర్చా నాయకులు చలమలచర్ల పద్మరాజు, నల్లారి మురళీకృష్ణ, సునీల్, కిలారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గీతా ప్రవచనాలు

మచిలీపట్నం-టౌన్: బందరు వాసుదేవ గోశాల, దేశీయ గోవంశ సంరక్షణ సంఘం, ఇస్కాన్ భక్తబృందం ఆధ్వర్యంలో ఆగస్టు 2, 3 తేదీల్లో గీతా ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు మునిసిపల్ కౌన్సిల్ ఫ్లోర్‌లీడరు పల్లపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ కొట్టె వెంకట్రావు కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రం అందజేశారు.

ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసరుగా అజయ్‌ధర్ని

మచిలీపట్నం-టౌన్: బందరు 16 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసరుగా అజయ్‌ధర్ని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన లెఫ్టినెంట్ కల్నల్ ఎం.వి.వి.రామశేఖరరావు సోమవారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో పంజాబ్ నుంచి ఇక్కడకు అజయ్‌ధర్ని బదిలీపై వచ్చారు.



చెస్‌లో ప్రతిభ చూపిన జాహ్నవికి అభినందన

మచిలీపట్నం-రూరల్: జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించిన చెస్ చాంపియన్‌షిప్ పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని ఎం.బేబి జాహ్నవికి సోమవారం ప్రిన్సిపల్ నవీన్‌కృష్ణ సర్టిఫికేట్, వెండిపతకం అందించి అభినందనలు తెలిపారు.

సబ్సిడీ రుణాలకు గడువు పొడిగించండి

మచిలీపట్నం-టౌన్: బ్యాంకుల సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు సోమవారం తుదిగడువు కావడంతో దరఖాస్తుదారులు మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు పడ్డారు. సర్వర్లు నెమ్మదిగా పనిచేయడంతో కొందరు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకోలేక పోయారు. దీంతో ఉరుకులు పరుగుల మీద మునిసిపల్ కార్యాలయానికి వచ్చారు. మరోవారం రోజులు గడువు పొడిగించాలని అధికారులను కోరారు.

పచ్చిరొట్టతో నేల సారవంతం

మోపిదేవి: పచ్చిరొట్ట ద్వారా భూసారాన్ని పరిరక్షించుకుంటు న్నట్టు రైతులు తెలిపారు. వెంకటాపురం, పెదకళ్లేపల్లి, మోపిదేవి, పెదప్రోలు గ్రామాల్లో రైతులు జీలుగ పెంచుతున్నారు. జీలుగను దమ్ములో తొక్కించి భూమిలో కలిపివేయనున్నట్లు, దీంతో నేల సారవంతమవుతుందని అన్నారు.

రోజూ తాగునీరు అందించలేని అధికారపక్షం

వైసీపీ కౌన్సిలర్ల ధ్వజం

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో ప్రతి రోజూ తాగునీరు అందించడంలో అధికార పక్షం విఫలమైందని మునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాబా విమర్శించారు. వైసీపీ నేత పేర్ని నాని కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో అచ్చాబా మాట్లాడుతూ, తాగునీటి సరఫరాపై ధ్వజమెత్తారు. రోజు విడిచి రోజు తాగునీరు అందించినప్పుడు అన్ని వార్డులకు నీరు అందేదని, ప్రతి రోజూ తాగునీరు అందిస్తామని ప్రజలను అధికారపక్షం మభ్యపెట్టిందన్నారు. 3, 8, 37, 38, 17, 42 వార్డుల్లో సరిగా తాగునీరు అందడం లేదన్నారు. రిజర్వాయర్లలో నీరు సక్రమంగా సరఫరా చేయడం లేదన్నారు. వైసీపీ కౌన్సిలర్ శీలం మారుతీరావు (బాబ్జీ) మాట్లాడుతూ, తాగునీటి సరఫరా పర్యవేక్షణలో అధికారులు విఫలమయ్యారన్నారు. కుళాయిల్లో నల్లరంగు నీరు వస్తోందన్నారు. కౌన్సిలర్ మేకల సుబ్బన్న మాట్లాడుతూ, కుళాయిల పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ నీటి సరఫరాపై లేదన్నారు. చైర్మన్ వార్డుకు పక్కనున్న జగన్నాథపురంలో ముప్పావు గంటకు మించి తాగునీరు సరఫరా కావడం లేదన్నారు. వర్షాకాలంలో కూడా ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడటం వింతగా ఉందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు లంకా సూరిబాబు, జి.నాగ రాజు, అజ్గర్, కాగిత జవహర్‌లాల్ తదితరులు మాట్లాడారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాబా, కౌన్సిలర్లు శీలంబాబ్జీ, మేకల సుబ్బన్న, నాగరాజు తదితరులు



రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దారు నారదముని

భూ సమస్యలు పరిష్కరించుకోండి

మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంపై తహసీల్దారు సమీక్ష

మచిలీపట్నం-రూరల్: ఆగస్టు 1 నుంచి 31 వరకు మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం నిర్వహించనున్నట్టు తహసీల్దారు నారదముని అన్నారు.

తహసీల్దారు కార్యాలయంలో సోమవారం మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంపై రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. అడంగల్‌లో పేరు నమోదు, పాసు పుస్తకాలు, వారసత్వ హక్కు తదితర సమస్యలను ప్రజలు అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని తహసీల్దారు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఐ బొర్రా అనురాధ, డీటీ శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.

కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ కన్వీనర్‌గా నాగరాజు

పెడన: వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్‌కు జిల్లా కన్వీనర్‌గా పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ బెజవాడ నాగరాజు నియమితులయ్యారు. విశాఖపట్నంలోని బాసర జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వికాస్‌పాండే నుంచి నాగరాజు నియామక పత్రం అందుకున్నారు. నాగరాజు మాట్లాడుతూ వినియోగదారుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న నాగరాజు

భారీ వర్షం

నాగాయలంక: రుతుపవనాల ప్రభావం కారణంగా సోమవారం సాయంత్రం మండలంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో రహదారులపై నీరు నిలవడంతో పాదచారులు, వాహనదారులు ఇక్కట్లకు గుర య్యారు. వర్షంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అవనిగడ్డ..

అవనిగడ్డ: వారంరోజులుగా భానుడి ప్రతాపంతో భీతిల్లిన ప్రజానీకం సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో సేదతీరారు. వర్షం కొంతమేర ఉపయోగకారి కాగలదన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 31 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 31 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 31 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 31 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

గ్రామ సభల్లో ఇళ్లు లేని నిరుపేదల గుర్తింపు

పెడన రూరల్: సాధికారత సర్వేలో నమోదు చేసుకున్న ఇళ్లు లేని వారి జాబితా పరిశీలన జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఇళ్లు లేని నిరుపేదల వివరాల పరిశీలన కోసం మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఉరిమి, లంకలకలవగుంట గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం జరిగే గ్రామసభల్లోను తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ వీటిపై విచారణ జరిపి అర్హులను గుర్తిస్తారని తెలిపారు. గతంలో సాధికారత సర్వేలో తెలియజేసిన వారు గ్రామ సభలకు హాజరు కావాలని రామకృష్ణ సూచించారు.

అమ్మ క్యాంటిన్ల పరిశీలనకు కమిషనర్

మచిలీపట్నం-టౌన్: చెన్నైలో నిర్వహిస్తున్న అమ్మ క్యాంటిన్లను పరిశీలించేందుకు బందరు మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు సోమవారం చెన్నై వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణాల్లో అన్న క్యాంటిన్లు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్లను చెన్నై పంపింది. ప్రతి 50 వేల మందికి ఒక క్యాంటిన్ ప్రారంభించే యోచన ఉంది. బందరులో ఈ పథకాన్ని ప్రవేశ పెడితే 3 అన్న క్యాంటిన్లు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



బదిలీ అయిన ఉపాధ్యాయులతో హెచ్‌ఎం లక్ష్మీనాంచారమ్మ

గూడూరు: ఆరేళ్లుగా ఒకే పాఠశాలలో కలసి మెలసి పనిచేస్తూ విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో తమదైన ముద్ర వేసుకున్న ఉపాధ్యాయులు బదిలీ కావడం బాధాకరమని హెచ్‌ఎం లక్ష్మీనాంచారమ్మ పేర్కొన్నారు. బదిలీల్లో భాగంగా మండల కేంద్రం గూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన 13 మంది ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు.

వీరికి సోమవారం సాయంత్రం ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో పాఠశాల ఏ-గ్రేడ్ సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని హెచ్‌ఎం పేర్కొన్నారు. ఎంతో బాధతో పాఠశాలను వీడి వెళ్లాల్సి వస్తోందని బదిలీ అయిన ఉపాధ్యాయులు పద్మావతి, వెంకటేశ్వరరావు, రాజేంద్రకుమార్, రమేష్, సరళకుమారి, నిరంజన్, వీఎన్‌వీ లక్ష్మి, నందిని తదితరులు పేర్కొన్నారు.

మాజీ ఎంపీపీ శివశంకరరావు కుటుంబానికి వేదవ్యాస్ పరామర్శ

బంటుమిల్లి: మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు బూరగడ్డ వేదవ్యాస్ సోమవారం బంటుమిల్లి మాజీ ఎంపీపీ శివశంకరరావు, న్యాయవాది యాళ్ల సోమశేఖరరావు కుటుంబాలను పరామర్శించారు.

మాజీ ఎంపీపీ పంచకర్ల శివశంకరరావు కుమారుడు మృతి చెందడంతో ఆ కుటుంబానికి వేదవ్యాస్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. యాళ్ల సోమశేఖరరావు భార్య చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

కార్యక్రమంలో అంబటి కాంతారావు, బాపూజీ, బాబూరావు, వెలివల చినబాబు, యిల్లూరి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. **ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?**
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. **పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?**
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. **ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?**
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. **కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?**
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. **ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?**
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. **కింది వానిలో సరైన దానిని గుర్తించండి**
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. **ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్**
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. **ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో**
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. **బాహ్య పీడనం పెరిగితే**
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. **విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది**
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. **α, β, γ మధ్య సంబంధం?**
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1


12. **పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?**
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. **సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?**
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. **అధమ ఉష్ణ శోషకాలు?**
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. **వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం**
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. **సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?**
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. **ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?**
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. **మానవ శరీర ఉష్ణోగ్రత?**
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. **ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?**
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. **$10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?**
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. **సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?**
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. **సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?**
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. **వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?**
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. **ఊర్థ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?**
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. **ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా**
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. **తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?**
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. **నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$**
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. **స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?**
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. **అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?**
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. **ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?**
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. **అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?**
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. **ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?**
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. **ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?**
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. **ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో**
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. **$pv = nRT$ సమీకరణంలో n అనేది?**
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. **టార్ అనేది దేని ప్రమాణం?**
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. **వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?**
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. **ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?**
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. **కింది వాటిలో శీతలీకరణ పదార్థం?**
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. **స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది**
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. **వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు**
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. **వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?**
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

43. **పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?**
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. **గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?**
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. **O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?**
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. **కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?**
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. **రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?**
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. **గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. **హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. **సీబెక్ ప్రభావానికి విపర్యం?**
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

			25) సి	34) బి	43) ఎ
1) బి	9) ఎ	17) బి	26) సి	35) బి	44) బి
2) సి	10) ఎ	18) డి	27) ఎ	36) ఎ	45) బి
3) ఎ	11) బి	19) బి	28) ఎ	37) సి	46) సి
4) బి	12) సి	20) సి	29) సి	38) బి	47) సి
5) డి	13) డి	21) ఎ	30) సి	39) బి	48) బి
6) బి	14) ఎ	22) బి	31) బి	40) ఎ	49) సి
7) సి	15) సి	23) ఎ	32) సి	41) సి	50) సి
8) బి	16) సి	24) డి	33) సి	42) సి	

అవకాశాలు



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

నేటి నుంచి 'మీ ఇంటికి-మీ భూమి'

గూడూరు: మండలంలో మంగళవారం నుంచి మీ ఇంటికి - మీ భూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.రోజా పేర్కొన్నారు. మండల పరిధిలోని రామరాజుపాలెం, ఆకుమర్రు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు తమ భూసమస్యల పరిష్కారానికి దరఖాస్తులు అందజేయాలన్నారు. పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే సభల్లో రెవెన్యు, వక్ఫ్, దేవాదాయశాఖ అధికారులు పాల్గొంటారన్నారు.

అటు కాలువ.. ఇటు చెరువు

- విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం
- గరిశపూడిలో ప్రమాదకర ప్రదేశంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం
- పట్టించుకోని అధికారులు

కృత్తివెన్ను: ఒక వైపు పంటకాలువ, మరో వైపు చేపల చెరువులు మధ్యలో ఇరుకిరుకు ప్రదేశంలో అంగన్‌వాడీ భవనం నిర్మిస్తే, భవిష్యత్‌లో చిన్నారులకు ప్రమాదాలు సంభవించే అవకాశమందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం ఏంకాదులే అంటూ నిర్మాణం కొనసాగించేస్తున్నారు. మండల పరిధిలోని గరిశపూడి గ్రామంలో ప్రధాన పంటకాలువ గట్టుపై నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని రూ.7.5 లక్షల వ్యయంతో ఇటీవల ప్రారంభించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం వెనుక భాగంలో పంటకాలువ ఉండగా, ముందు భాగంలో రహదారి, తరువాత చేపల చెరువులున్నాయి. దీని నిర్మాణం వల్ల పాఠశాల క్రీడాప్రాంగణం తగ్గిపోవటంతో పాటు, భవిష్యత్‌లో కాలువ, చేపల చెరువుల వల్ల చిన్నారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్న భయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. భవనాన్ని గ్రామంలో మరేచోట నిర్మిస్తే బాగుంటుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. అయితే భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పంచాయితీరాజ్ అధికారులు మాత్రం స్థానికుల వాదనాల్లో అర్థం లేదంటూ కొట్టిపారేస్తూ, నిర్మాణాన్ని ముందుకు సాగిస్తున్నారు.


గరిశపూడిలో కాలువ గట్టుపై నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం

అంగన్‌వాడీ భవన నిర్మాణంతో ఎన్నో ఇబ్బందులు



అంగన్‌వాడీ భవనాన్ని ఈ ప్రదేశంలో నిర్మించడం వల్ల భవిష్యత్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఒక వైపు కాలువ, మరో వైపు చెరువులు ఉన్నాయి. దీంతో పాటు పాఠశాల ప్రాంగణం, రోడ్డు తగ్గిపోతాయి. అంగన్‌వాడీ భవన నిర్మాణంతో ఎదురయ్యే సమస్యలపై అధికారులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోవటం లేదు. ఉన్నతాధికారులు స్పందించి, విచారణ జరిపించాలి.

- చిన్నబ్బులు, స్థానికుడు

తట్టు, పొంగు వ్యాధులను తరిమికొడదాం

గూడూరు: ప్రాణాంతక వ్యాధులైన తట్టు, పొంగు వ్యాధులను సమాజం నుంచి తరిమి కొట్టేందుకు సమన్వయంతో కృషి చేద్దామని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బందితో మీజెల్స్-రూబెల్లా(ఎమ్మార్)టీకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మ, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పెడనలో స్థానిక పీహెచ్‌సీ పరిధిలో మంగళవారం నుంచి ఎమ్మార్ టీకా కార్యక్రమం ప్రారంభించనున్నారు. కార్యక్రమం నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. తట్టు, పొంగు వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఎమ్మార్ టీకా కార్యక్రమం చేపట్టింది. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయనున్నారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు పాఠశాలల్లో , 16 నుంచి 30 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు టీకాలు వేయనున్నారు. సెప్టెంబరు 1 నుంచి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేయించుకోని పిల్లలకు టీకాలు వేస్తారు. కార్యక్రమాన్ని అర్బన్ ప్రాంతంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ పి.శివనాగరాజు, రూరల్ ప్రాంతంలో చేవేంద్ర పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వరప్రసాద్ పర్యవేక్షిస్తారు.

బంటుమిల్లిలో మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్ వాక్సిన్‌పై ర్యాలీలు, అవగాహన సదస్సులు, మానవహారం నిర్వహించారు. బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యార్లగడ్డ అనిత, డాక్టర్ భానునాగప్రియ, చినపాండ్రాక వైద్యాధికారి ఎండీ కరీముల్లా ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్ టీకాల ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో కెఎస్‌వీ ప్రసాద్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆనందరావుపేట' కేసు విచారణ


బంటుమిల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ హరి రాజేంద్రబాబు

బంటుమిల్లి: మండలంలోని పెదతుమ్మిడి పంచాయతీ పరిధిలో గల ఆనందరావుపేట దళిత శ్మశాన భూ వివాదంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు విషయమై ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ హరి రాజేంద్రబాబు సోమవారం విచారణ చేపట్టారు. ఎంతో కాలంగా వివాదాస్పదంగా ఉన్న ఆక్రమిత దళితుల శ్మశాన భూమిపై జులై 19వ తేదీన రెండు వర్గాల మధ్య వాదన జరిగింది. ఈ నేపథ్యంలో ఆనందరావుపేటకు చెందిన పైడయ్య, తదితరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదతుమ్మిడి భూస్వామి బొల్లా రవీంద్రనాధ్‌ఠాగూర్‌పై కేసు నమోదైంది. ఈ కేసు విషయంపై డీఎస్పీ హరిరాజేంద్రబాబు విచారణ చేపట్టారు. కార్యక్రమంలో బంటుమిల్లి ఎస్సై దుర్గామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృథా



మండలంలోని కంకటావ గ్రామం నుంచి కత్తులవాని పాలెంకు వెళ్లే తాగునీటి పైపులైనుకు లీకేజీ ఏర్పడింది. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయించి తాగునీరు వృథా కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-గూడూరు**

సేవ చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగం మంచి మార్గం


ఎండీవో సత్యవతి దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాగిత, వేదవ్యాస్

కృత్తివెన్ను: నీతి, నిజాయితీతో ప్రజలకు సేవ చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగం మంచి మార్గమని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, టీడీపీ నాయకుడు బూరగడ్డ వేదవ్యాసు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎండీవో సత్యవతి పదవీవిరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా హాజరైన కాగిత, వ్యాస్‌లు మాట్లాడుతూ ఎండీవో సత్యవతి నిజాయితీగా ప్రజలకు సేవ చేశారన్నారు. ఆమె 30 ఏళ్లుగా వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తూ, ఎన్నో అవార్డులు అందుకొన్నారన్నారు. అనంతరం సత్యవతి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూడో విడత రుణమాఫీ అందించాలి

- మీ కోసంలో రైతు సంఘం నేతలు

బంటుమిల్లి: మూడో విడత రుణమాఫీ రైతులకు వెంటనే అందించాలంటూ రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎండీవో కళావతికి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ రైతులు మినుము పంట ద్వారా పూర్తిగా నష్టపోయారన్నారు. వైరస్ సోకడం, గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా బంటుమిల్లి, అనుబంధ కాలువలకు సాగునీటిని అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తూర్పు కృష్ణా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, శివరామప్రసాద్, అజయ్‌ఘోష్, మోహనరావు, శివ శ్రీనివాసరావు, వెంకటరమణ పాల్గొన్నారు.


మీకోసంలో అర్జీ ఇస్తున్న రైతు సంఘ నాయకులు

డిస్ట్రిబ్యూటరీ సంఘ అధ్యక్షుడిపై ఫిర్యాదు

పెడన: మండలంలోని నెం.20 కమలాపురం డిస్ట్రిబ్యూటరీ సంఘం అధ్యక్షుడు గుడిసేవ సుబ్రహ్మణ్యం నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆ సంఘ ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి చంద్రశేఖర్ సోమవారం మీకోసంలో కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. సంఘ నగదు లావాదేవీల నిర్వహణ కోసం చినపాండ్రాక స్టేట్ బ్యాంక్‌లో తాను, సుబ్రహ్మణ్యం కలసి 2016 మే 26న జాయింట్ అకౌంట్ ఓపెన్ చేశామని అర్జీలో పేర్కొన్నారు. అకౌంట్ ఓపెన్ చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు జాయింట్ అకౌంట్‌లో లావాదేవీలు జరపలేదన్నారు. అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మచిలీపట్నంలోని యూనియన్ బ్యాంక్‌లో సంఘం తరఫున మరో అకౌంట్ ఓపెన్ చేసి తనకు తెలియకుండా రహస్యంగా రూ.60 లక్షల మేర లావాదేవీలు జరిపారని ఆరోపించారు. ఈ మేరకు సుబ్రహ్మణ్యంపై చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ఆయన అర్జీకి జత చేశారు.

పెడన రూరల్లో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. వృద్ధాప్య ఫించను కోసం ఒక దరఖాస్తు అందిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, ఏఈ ప్రసాద్, శ్రీనివాసరావు, జహీదాబేగం, ఏపీఎం విజయలక్ష్మి, పృద్వీబాల పాల్గొన్నారు.

చురుగ్గా పైపులైను నిర్మాణం

గూడూరు: ముక్కొల్లు సామూహిక రక్షిత మంచినీటి పథకం నుంచి వివిధ గ్రామాలకు తాగునీటి సరఫరా చేసేందుకు పైపులైను విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ముక్కొల్లు రక్షిత పథకం నుంచి గూడూరు, కంకటావ, గురిజేపల్లి, తదితర 13 పంచాయతీలకు తాగునీటిని సరఫరా చేయనున్నారు. ఆయా గ్రామాల్లో పైపులైను నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.


కంకటావలో జరుగుతున్న పైపులైను నిర్మాణం

మౌలిక వసతులకు ప్రాముఖ్యం ఇవ్వాలి

గుడివాడ రూరల్: గ్రామాలలో మౌలిక వసతులకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం సందర్భంగా వివిధ అంశాలపై ఎంపీడీవో అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటిని సరఫరా చేసేటప్పుడు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంటా చిన వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు ఎన్ కృష్ణారావును సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

అంకితభావంతో పనిచేస్తే...మెండుగా ఆదరణ

గుడివాడ (రాజేంద్రనగర్): ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావం కలిగి ఉంటే తప్పనిసరిగా అందరి మన్ననలు పొందుతారని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక మున్సిపల్ పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఎం.వి.ఎస్.బి. ప్రసూనాంబ, ఎన్. కృష్ణారావులను ఎస్టీయూ పట్టణ శాఖ సోమవారం సన్మానించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఎస్టీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పరసా శ్రీను, పి.వి.ఎన్.డి. ప్రసాద్, హెచ్‌ఎంలు ఇందిర, షేక్ జానీసాహెబ్, పి.వి.వి. లక్ష్మి, వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా తుమ్మల రత్న



తుమ్మల రత్నను అభినందిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

గుడివాడ (రాజేంద్రనగర్): ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఉషోదయ పబ్లిక్ స్కూల్ అధినేత తుమ్మల రత్నను సంఘ నాయకులు సోమవారం ఉషోదయ పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో గుడివాడకు మంచిపేరుందని,ఈ క్రమంలో గుడివాడకు చెందిన రత్నను జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నుకోవడంతో సంఘం మరింత బలపడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ అధ్యక్షులు మాదాసు సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.పి. రామకృష్ణ, త్రివేణి విద్యా సంస్థల అధినేత ఎన్. శివశంకర్, వికాస్ రెయిన్‌బో స్కూల్ అధినేత పి. రామచంద్రశేఖర్, అర్జా ప్రసాద్, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి హుండీ ఆదాయం రూ. 4.85 లక్షలు



గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురంలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో ఆలయధర్మకర్తలు హుండీని లెక్కించగా రూ. 4,85,320లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి కె. సురేష్‌బాబు, ఆలయ చైర్మన్ కామినేని బాబు రాజేంద్రప్రసాద్, ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర ఘనం...ఆదరణ శూన్యం

● పెచ్చులూడిపోతున్న గదులు ● మూతపడిన ప్రయోగశాల ● నీడలేని సైకిల్‌స్టాండ్ ● ఇదీ రుద్రపాక పాఠశాల దుస్థితి



భవనం పైకప్పులో మొలిచిన పిచ్చిమొక్కలు



పాఠశాలకు వచ్చేందుకు బురదలో విద్యార్థుల పాట్లు



తరగతి గదుల్లో పెచ్చులూడిన శ్లాబ్

నందివాడ: ఎందరో మేధావులను దేశానికి అందించిన రుద్రపాక జిల్లా పరిషత్ పాఠశాల నేడు దయనీయ స్థితిలో ఉంది. పాఠశాల ప్రధాన భవనం శిథిలావస్థకు చేరింది. గోడలు బీటలువారి, పైకప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. భవనంపై పిచ్చిమొక్కలు మొలిచి రూపు కోల్పోయింది.

రుద్రపాకలో ఆరు దశాబ్దాల క్రితం పిన్నమనేని కుటుంబీకుల చొరవతో జిల్లా పరిషత్ పాఠశాల ఏర్పాటైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పరిసర ప్రాంతాలలోని గ్రామాలలోని ఎంతోమందికి చదువునిచ్చింది. ఈ పాఠశాల జాతీయస్థాయిలో ఉన్నతాధికారులు, మంత్రులు, ఎందరో మేధావులను జాతికి అందించింది. ఎంతో ఘనమైన చరిత్రకలిగిన పాఠశాల పరిస్థితి ప్రస్తుతం దారుణంగా తయారైంది. పాఠశాల ప్రధాన భవనం శిథిలావస్థకు చేరింది. ప్రతి తరగతిలో పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. దీనివలన విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతిలో కూర్చోవాలంటే భయపడుతున్నారు. గోడలు సైతం బీటలువారి ప్రమాదకరంగా మారాయి. ప్రతి తరగతి గదికి కిటికీలు, తలుపులు ఊడిపోయి వర్షాలు వచ్చినప్పుడు లోపలికి నీళ్లు వచ్చేస్తున్నాయి. భవనం పైకప్పులో పిచ్చిమొక్కలు మొలిచి భవనం రూపు కోల్పోయింది. పాఠశాలలోని ప్రయోగశాల భవనం పైకప్పుకు కూడా పెచ్చులూడి పోయాయి. దీంతో దానిని మూసేశారు. ఆటస్థలం పల్లంలో ఉండి వర్షాలు వచ్చినప్పుడు తటాకంలా మారుతుంది. రోజులతరబడి నీరు నిల్వ ఉండి ఆడుకోవడానికి వీలులేని విధంగా మారింది. పాఠశాల ఎదురుగా ఉన్న ఆవరణసైతం ఇదే పరిస్థితి తలెత్తడంతో విద్యార్థులు పాఠశాలకు రావడానికి బురదలో నాన తంటాలు పడుతున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సైకిళ్ళు పెట్టుకోవడానికి సౌకర్యంలేకపోవడంతో ఆరు బయటే నిలపవలసిన దుస్థితి ఉంది. జిల్లా విద్యాధికారులు గమనించి పాఠశాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరారు.


నిధులు వచ్చాయి

ఆర్.వి.ఎల్. నరసింహారావు, ఉపాధ్యాయుడు



పాఠశాల శిథిలావస్థకు చేరిన మాట వాస్తవమే. ఇటీవల కాలంలో పాఠశాల అభివృద్ధికి నిధులు వచ్చాయి. పాఠశాలలో అసంపూర్తిగా నిర్మాణం నిలిచిపోయిన ఆడిటోరియంకు ఓఎన్‌జీపీ నుంచి రూ. 22 లక్షలు వచ్చాయి. కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కొసరాజు వీరయ్యచౌదరి చొరవతో ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి నిధుల నుంచి రూ. 5 లక్షలు, సర్వశిక్ష అభియాన్ నుంచి బాలుర, బాలికల మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు వచ్చాయి. పెచ్చులూడిన శ్లాబ్, కిటికీల తలుపులు మరమ్మతులకు రూ. 5 లక్షలు మంజూరయ్యాయి. మండల అభివృద్ధి నిధుల నుంచి పాఠశాల ఆవరణ మెరక చేసేందుకు నిధులు వచ్చాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి.

భయమేస్తోంది



తరగతిలో పైకప్పులు పెచ్చు లూడి పడుతున్నాయి. పాఠాలు చెప్పేటప్పుడు పెచ్చులు పడిన సంఘటనలు చాలా ఉన్నాయి. తరగతి గదుల్లో ఉండాలంటేనే భయమేస్తోంది. మా తరగతే కాదు అన్ని తరగతుల్లోను ఇలాంటి పరిస్థితే ఉంది.

శేషసాయి, విద్యార్థి

రూబెల్లా నివారణకు పిల్లలకు టీకాలు

గుడ్లవల్లేరు: తట్టు, రుబెల్లా నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం, లయన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్టు గుడ్లవల్లేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల రాజేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం దీనిపై గుడ్లవల్లేరు పీహెచ్‌సీ నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, గుడ్లవల్లేరు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ జిల్లా ఉపగవర్నర్ -2 వై.పి.సి ప్రసాద్ మాట్లాడుతూ వీటి నివారణ కోసం ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ 300 కోట్ల రూపాయలను ఇచ్చిందన్నారు. గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు, కె. బాపయ్యచౌదరి, కె.వెంకటాద్రిచౌదరి, ఎ. శ్రీరామచంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షులు ముప్పిరిశెట్టి శ్రీహరి, కార్యదర్శి ఈడ్పుగంటి ప్రసాద్, కె. రాధాకృష్ణనాయుడు, మోహన్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు నేటి నుంచి

గుడివాడ రూరల్: తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేదీ నుంచి ఏడు వరకు జరుగుతాయని సీడీపీవో ఎం.సముద్రవేణి సోమవారం తెలిపారు. వీటిని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు సంయుక్తంగా కలిసి నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 1వ తేదీన వలివర్తిపాడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18	మిర్చి	26	గోరుచిక్కుడు	26	కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

కాలువలకు వంతుల వారీగా సాగునీరు

తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ

గుడివాడ టౌన్: గుడివాడ డివిజన్‌లో పంట పొలాలకు వంతుల వారీగా సాగునీటిని ఈ నెల 1వ తేదీ నుంచి విడుదల చేస్తున్నట్లు తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) చెప్పారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో కృష్ణా ఈస్ట్రన్ డివిజన్ ఈఈ ఆర్ మోహన్‌రావు, డీఈ కొడాలి బాబులతో కలిసి సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంతులవారీగా అన్ని కాలువలకు సాగునీటిని విడుదల చేస్తామన్నారు. సాగునీటి సంఘ అధ్యక్షులు, రైతులు సహకరించాలన్నారు. సాగునీటికి మాత్రమే కాలువలకు నీటిని వదలడం జరుగుతోందని చేపల చెరువులకు నీటిని తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

రైవస్ కాలువకు 2,200 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందనే అంచనా వేస్తున్నామన్నారు. నీటి లభ్యతను బట్టి కాలువకు నీరు పెరగడం, తగ్గడం జరుగుతుందన్నారు. 1వ తేదీన వేంపాడు కాలువకు 130 క్యూసెక్కులు, దోసపాడు ఛానల్‌కు 350 క్యూసెక్కులు, కుందేరు కాలువకు 135, కోమటిగుంట కాలువకు 45 క్యూసెక్కుల నీరు 4వ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీ చైర్మన్ గుత్తా తదితరులు

తేదీ వరకు విడుదలవుతుందన్నారు. 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నీటి సరఫరా ఆపివేస్తారు. తదనంతరం 9 నుంచి 12వ తేదీ వరకు నీటి సరఫరా జరుగుతుంది. 13వ తేదీ నుంచి 15వ వరకు ఆయా కాలువలకు నీటి సరఫరా జరుగుతుందన్నారు. అలాగే 5వ తేదీ నుంచి 8 వరకు గుడివాడ కెనాల్‌కు 250 క్యూసెక్కులు, పుల్లేరుకు 135 క్యూసెక్కులు, పామర్రు కెనాల్‌కు 135 నీటి సరఫరా జరుగుతుందన్నారు. తదనంతరం 13వ తేదీ నుంచి పుల్లేరు కాలువకు 135, పామర్రు కెనాల్‌కు 135 క్యూసెక్కులు, గుడివాడ కెనాల్‌కు 300 క్యూసెక్కులు నీటి సరఫరా జరుగుతుందన్నారు.

బల్లిపర్రు లాకుకు 300 క్యూసెక్కులు, లోయర్‌పుల్లేరుకు 300, 250 క్యూసెక్కులు 1వ తేదీ నుంచి 15వ తేదీకు వరకు నీటి సరఫరా జరుగుతుందన్నారు. కౌతవరం పోల్‌రాజ్ కెనాల్‌కు 350 క్యూసెక్కుల నీరు 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు, 7 నుంచి 9వ తేదీ వరకు 400 క్యూసెక్కులు, 13 నుంచి 15వ తేదీ వరకు 350 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందన్నారు.క్యాంప్ బెల్ కెనాల్‌కు 7 నుంచి 9వ తేదీ వరకు 400 క్యూసెక్కులు, 10వ తేదీ నుంచి 12 వరకు 350 క్యూసెక్కులు నీరు విడుదలవుతుందన్నారు. బంటుమిల్లి కెనాల్‌కు 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు 700 క్యూసెక్కులు, 4 నుంచి 6వ తేదీ వరకు 650 క్యూసెక్కులు, 10వ తేదీ నుంచి 15వ తేదీవరకు 600 క్యూసెక్కులు నీరు విడుదలవుతుందని ఆయన చెప్పారు. ఇదే విధానం ద్వారా సాగునీరు వంతుల వారీగా విడుదలవుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నిర్మలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సత్కారం

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలంలో జిల్లా పరిషత్ గోళ్ళ వీర్రాజు ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్ళిన నలుగురు ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ వీర్రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు చేసిన సేవలను కొనియాడారు. గుత్తా రమేష్, రాజామణి, హెచ్ఎం శ్రీధర్, సుధాకర్, బోయిన మల్లీశ్వరి, శెరీగొల్వేపల్లి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. నిర్మల బదిలీపై వేరే పాఠశాలకు వెళ్ళినందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

విజయవాడకు జనసేన కార్యకర్తల ర్యాలీ

గుడివాడ టౌన్: గత 25 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్య పరిష్కరించాలని కోరుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి నివేదిక అందించేందుకు విజయవాడ వచ్చిన సందర్భంగా గుడివాడ నుంచి జనసేన కార్యకర్తలు కార్లలో 200 మందికిపైగా విజయవాడకు సోమవారం ర్యాలీగా తరలివెళ్ళారు. జనసేన నేత బూరడ్డ శ్రీకాంత్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సందు పవన్, నీరుల్లా, భీమ్‌సింగ్, మోహన్, అడపా వినీత్, నాగూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఒకే వ్యాక్సిన్‌తో రెండు వ్యాధుల నివారణ

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలంలో పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేయడానికి అందరి సహాయ సహకారాలు తీసుకోవాలని మోటూరు పీహెచ్‌సీ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. సోమవారం మోటూరు పిహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయం రుబెల్లా వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారించుకోవచ్చని చెప్పారు. ఆగస్టు 1వ తేదీ నుండి ఈ వ్యాక్సిన్ వేయడానికి అత్యంత ప్రాముఖ్యత ఇద్దామన్నారు. వైద్య సిబ్బంది వ్యాక్సిన్ ఏ విధంగా వేయాలి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రైతు సేవలో రెవెన్యూ శాఖ

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ఆగస్టు 1వ తేదీన ప్రారంభిస్తున్నామని సోమవారం తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్, పేర్లలో మార్పులు, చేర్పులు తదితర అంశాలపై రెవెన్యూ సమావేశం ఉంటుందన్నారు. ఒక రోజు ముందు డిప్యూటీ తహసీల్దార్ మదన్‌మోహన్ ఆగ్రామంలో పర్యటించి వివరాలు సేకరిస్తారన్నారు.

గుడ్లవల్లేరులో...

ఆగస్టు 1వ తేదీ నుండి 21వ తేదీ వరకు గుడ్లవల్లేరు మండలంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె స్వర్ణమేరి చెప్పారు. 1వ తేదీ చంద్రాల, చెరుకుపల్లి గ్రామాల్లో, 2వ తేదీ అంగలూరు. 3వ వడ్లమన్నాడు. 4న కౌరిటిపాడు, చిన గొన్నూరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ చెప్పారు.

డ్రెయినేజీలో నీరు నిల్వ ఉంచవద్దు

నందివాడ: పారిశుద్ధ్యంపై అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కె. సువర్ణరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సైడ్‌డ్రెయిన్‌లో పూడికతీత తీయాలని కార్యదర్శులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వయస్సుపై వదంతులు నమ్మొద్దు

గుడివాడ టౌన్: ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 55 వరకు తగ్గుతుందని వస్తున్న పుకార్లు, వదంతులను ఉద్యోగులు నమ్మవద్దని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ గుడివాడ తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఫరీద్‌బాషా, రాజేంద్రప్రసాద్‌లు తెలిపారు. స్థానిక ఎన్జీవోహోమ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పనితనాన్ని బట్టి ఉద్యోగులను త్వరగా ఇంటికి పంపించే ఏర్పాట్లపై ప్రభుత్వం ఆలోచిస్తుందని వస్తున్న వదంతులు నమ్మవద్దన్నారు. ఈ విషయంపై ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి అశోక్‌బాబు, సంఘ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి విన్నవించగా అలాంటి వదంతులు నమ్మవద్దని ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి ఏర్పడితే ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు బి.వై. విష్ణుప్రసాద్, మాగంటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రత్న ఎంపికపై హర్షం

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా గుడివాడ పట్టణంలోని సాయి ఉషోదయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మల రత్న ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కోతిబొమ్మ సెంటర్‌లోని ఉషోదయ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం తుమ్మల రత్నను కలిసి పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి, విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు తుమ్మల రత్న కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తుమ్మల రత్న మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు మాదాసు సత్యనారాయణ, త్రివేణి విద్యా సంస్థల అధినేత ఎన్ శివశంకర్, పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలబడతాం

గుడ్లవల్లేరు: నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అండగా నిలుస్తూ వారి అవసరాలను గుర్తించి పథకాల రూపంలో సేవలందిస్తోందని టీడీపీ గుడివాడ నియోజక వర్గ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో గుడ్లవల్లేరు గ్రామంలోని 23 మంది నిరుపేదలకు ఇళ్ళ పట్టాలను



పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్న రావి తదితరులు

ఆయన అందజేశారు. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన 5 ఎకరాల స్థలంలో కొంతమందికి పట్టాలు పంపిణీ చేశారు. అయితే ఏళ్ళ గడిచినా గృహాలు నిర్మించుకోకపోవడం, కొందరు ఆ స్థలాలను అమ్ముకొనిపోవడం, గ్రామం నుంచి వెళ్ళిపోయారు. ఇలాంటి వారిని గుర్తించి వారికి స్థలాల పట్టాలను రద్దుచేసి నూతనంగా గతంలో అర్జీలు పెట్టుకున్నవారికి ప్రయారిటీ ప్రకారం 23 మందికి పంపిణీ చేశారు. అయితే వీరు కూడా ఆరు నెలల్లోపు ఆ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకోకపోతే పట్టాలు వెనక్కు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, మండల టీడీపీ అధ్యక్షులు కొసరాజు బాపయ్యచౌదరి, ఏఎంసీ మాజీ చైర్మన్ కె. వెంకటాద్రిచౌదరి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు జంగం మోహన్‌రావు, గుడ్లవల్లేరు సర్పంచ్ వల్లభనేని వెంకటసుబ్బారావుచౌదరి, గుడ్లవల్లేరు గ్రామ పార్టీ అధ్యక్షులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, తహసీల్దార్ స్వర్ణమేరి, ఎంపీడీవో వెంకటరమణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ నేతలకు అభినందనలు

గుడివాడ టౌన్: పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్వాహక సంఘ అధ్యక్షులుగా పోకూరి మోహన్‌రావు, ఎన్టీఆర్ స్టేడియం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తిరుపతయ్యను, అదే విధంగా శ్రీశైలం వాసవి సత్ర సముదాయముల అధ్యక్షులుగా దేవకి వెంకటేశ్వర్లు ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అమరావతిలోని వాసవి నిత్యాన్న సత్రం వానప్రస్థాశ్రమ సేవా సమితి అధ్యక్షులు పరుచూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన చక్క చెన్నకేశవరావు, మాటూరి రంగనాథ్, కె.బి.జి. తిలక్, గోకవరపు నగేష్, నారాయణ మురళీకృష్ణ, విశ్వంశెట్టి పూర్ణచంద్రావు, టి. శివనాగరాజు, మండా కిషోర్, చలువాది మోహన్‌రావు, సోమిశెట్టి కోటేశ్వరరావు తదితర వైశ్య ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన గంగరాజును సత్కరిస్తున్న వెంకటేశ్వర్లు

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) ఫైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వార్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) 1^0C < 1^0F బి) 1^0C > 1^0F
సి) 1 ^{0}C ≤ 1 ^{0}F డి) 1^0C ≥ 1 ^{0}F

7. ఒక కెలోరి/ గ్రా. సెంటీగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2 x 10^3 డి) 4.186 x 10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం---------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1


12. ఫైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైక్రో మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 37°C బి) 98.4°F సి) 36.9°C డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) 110°C బి) 120°C సి) 130°C డి) 150°C

20. 10°C గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టీమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సొ మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) 0°C బి) 32°C సి) -40°C డి) 40°F

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) 0°C బి) 273°C సి) -273°C డి) 546°C

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

నోటిఫికేషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్ల మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్తటిస్ట్ 5, పీడియాట్రిషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : మాయామాల్
మాగంటి : గౌతమ్‌నంద

ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నంద

వలస పక్షుల కేంద్రం.. కొల్లేటి తీరం.. ఈ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా ఖ్యాతిపొందింది. ఇక్కడికి ప్రతిరోజూ ఎక్కడెక్కడినుంచో పర్యాటక ప్రేమికులు, పక్షుల ప్రియులు వస్తుంటారు.. రకరకాల పక్షుల కిలకిలరావాలతో సరస్సులో అవిచేసే విన్యాసాలకు ముగ్ధులవుతుంటారు. అయితే ఇక్కడ రహదారి సమస్య పర్యాటకులను, గ్రామస్థులను తీవ్రంగా వేధిస్తోంది. ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే వారు భయపడిపోతున్నారు. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పించే అటవీశాఖ అధికారులు గాని, పంచాయతీ పాలకవర్గంగాని రహదారి దుస్థితిని పట్టించుకోకపోవడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

చినుకు పడితే చిత్తడే..!



ఖురదమయంగా ఆటపాక పక్షుల కేంద్రానికి వెళ్ళే రహదారి



- అధ్వానంగా 'కొల్లేరు' రహదారి
- పర్యాటకులకు తప్పని ఇబ్బందులు
- అధికారులకు పట్టని అభివృద్ధి
- తక్షణ చర్యలు చేపట్టాలని వినతి

కైకలూరు : కైకలూరు మండలం ఆటపాక పక్షుల కేంద్రానికి వెళ్ళే రహదారి అధ్వానంగా తయారైంది. పలు ప్రాంతాల నుంచి ఎంతో ఆశగా వచ్చే పర్యాటకులు ఇక్కడి పరిస్థితి చూసి పక్షులను చూడకుండానే వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా కొమటిలంక గ్రామస్థులు సైతం ఇదే రహదారిలో ప్రయాణిస్తుంటారు. సుమారు 400 మీటర్ల పొడవున్న ఈ రహదారిపై చినుకు పడితే నడవలేని పరిస్థితి. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి చిత్తడిగా మారడంతో కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లా నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబసభ్యులతో కొల్లేరు అందాలను తిలకించేందుకు వస్తున్న పర్యాటకులకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం పట్ల తీవ్ర నిరాశకు గురవుతున్నారు. 365 రోజులు పక్షుల కిలకిల రావాలతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపే ఆటపాక కేంద్రానికి ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరమని స్థానికులు వాపోతున్నారు. అధికారుల అవగాహన లోపం.. పాలకుల నిర్లక్ష్యం వెరసి అభివృద్ధికి ఆమడ దూరంలో కొల్లేటి రహదారి కనారిల్లుతోంది. పక్షుల కేంద్రానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటనలు చేసే అటవీశాఖ అధికారులు అధ్వానంగా ఉన్న రహదారిపై దృష్టి సారించి తక్షణమే అభివృద్ధి చర్యలు చేపట్టాలని పర్యాటక ప్రేమికులు కోరుతున్నారు.



రహదారిని అభివృద్ధి చేయాలి

- డాక్టర్ లక్ష్మణరావు, పర్యాటకుడు

కొల్లేరు సరస్సును అత్యంత సమీపం నుంచి తిలకించేందుకు వెళ్ళే రహదారిని అభివృద్ధి చేపట్టకపోవడం దురదృష్టకరం.. సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే భయభ్రాంతులకు లోనవుతున్నాం. ప్రభుత్వం దృష్టి సారించి రహదారిని అభివృద్ధి చేయాలి.

ఇళ్ల స్థలాల కోసం కలెక్టరేట్ ముట్టడి

- 'మీకోసం'లో మహిళల అర్జీలు
- వివాదానికి దారితీసిన 'ఇళ్ల' సమస్య
- ముదినేపల్లిలో రాస్తారోకో



ముదినేపల్లిలో మహిళల నిరసన

ముదినేపల్లి : ఇళ్ళస్థలాలు కేటాయించాలని కోరుతూ ముదినేపల్లిలోని పలువర్గాల పేద మహిళలు సోమవారం మచిలీపట్నం వలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంనుంచి మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళలు మచిలీపట్నంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 'మీకోసం' కార్యక్రమంలో తమ అర్జీలను అందచేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. సుమారు 50మంది మహిళలు ముదినేపల్లి నుంచి మచిలీపట్నం తరలివెళ్ళారు. ఇదిలాఉండగా ఇళ్ళస్థలాలు కోరుతూ మహిళలు మచిలీపట్నం వెళ్ళి వచ్చిన అనంతరం సాయంత్రం ఈ అంశంపై వివాదం తలెత్తి ఉద్రిక్తతకు దారితీసింది. సత్యనారాయణ పట్ల ఇద్దరువ్యక్తులు దురుసుగా ప్రవర్తించి ఇళ్ళస్థలాల విషయంపై అనుచితంగా మాట్లాడారని పలువురు మహిళలు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఎస్ఐ రాజేంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేసి సత్యనారాయణ పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ముదినేపల్లిలో రాస్తారోకో

ముదినేపల్లికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు దాయినేని సత్యనారాయణపై కొందరు వ్యక్తులు దాడి చేసి కొట్టినందుకు నిరసనగా సోమవారం రాత్రి పలువురు మహిళలు, ఆయన మద్దతుదారులు నెంబర్ 165 పామర్రు, దిగమర్రు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. రహదారిపై బైఠాయించి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సత్యనారాయణ పట్ల దురుసుగా ప్రవర్తించి కొట్టినందుకు చిగురుకోటకు చెందిన వినోద్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గుడివాడ రూరల్ సిఐ జి.శ్రీనివాస్, ఎస్సై రాజేంద్రప్రసాద్ తదితరులు ఆందోళన కారులతో చర్చించి దీనిపై కేసు నమోదు చేశామని నిందితుడిని అరెస్టు చేస్తామని చెప్పడంతో రాస్తారోకో విరమించారు.

నేడు మంత్రి కామినేని రాక

కైకలూరు : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మంగళవారం కైకలూరు రానున్నారు. సాయంత్రం 4 గంటలకు ట్రావెలర్స్ బంగ్లాలో చంద్రన్న బీమా చెక్కులను, సీఎం సహాయనిధి చెక్కులు, కలిదిండి మండలం కొండంగి సొసైటీ సభ్యులకు వలల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రికి స్వగ్రామమైన వరహాపట్నంలో ఉంటారు. 2న కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మండలానికి అదనపు ఉపాధ్యాయులు

కైకలూరు : ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలతో కైకలూరు మండలానికి అదనంగా 27 మంది ఉపాధ్యాయులు పెరిగినట్టు ఎంఈవో డి. రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 45, ప్రాథమికోన్నత పాఠశాలలు 11 మొత్తం 56 స్కూల్‌లకు గాను మొత్తం 188మంది ఉపాధ్యాయులు ఉన్నట్టు తెలిపారు. గతంలో 161మంది ఉపాధ్యాయులు ఉండేవారని, కొన్ని ఖాళీ పోస్టులు భర్తీ కావడంతో పూర్తిస్థాయి సిబ్బంది విధులకు హాజరవుతారని తెలిపారు.

'మీకోసం'కు 8 అర్జీలు

కలిదిండి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'కు 8 అర్జీలు వచ్చాయి. గృహనిర్మాణాల కొరకు 4, పింఛన్‌ల కోసం 3, రేషన్‌కార్డు కొరకు ఒక అర్జీ వచ్చాయని ఎంపీడీవో సాయిబాబు వివరించారు.

నేటి నుంచి 'మీ ఇంటికి మీ భూమి'

కలిదిండి : మండలంలో ఆగస్టు 1న నుంచి మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ వెన్నెల శ్రీను తెలిపారు. 1న తాడినాడ, 2న కొండూరు, కాళ్ళపాలెం, 4న పోతుమర్రు, వెంకటాపురం, 5న కొచ్చర్ల, ఆవకూరు, 8న కోరుకొల్లు, తానారుద్రవరం, 9న కలిదిండి, 11 కొండంగి, మట్టగుంట, 14న పెదలంక, అమరావతి గ్రామాల్లో 'మీ ఇంటికి మీ భూమి' గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ వివరించారు.

'కాపు' రిజర్వేషన్లపై ప్రదర్శన

ముదినేపల్లి : కాపులకు బీసీ రిజర్వేషన్‌లు కల్పిస్తామన్న ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని కాపు ఉద్యమ ముదినేపల్లి మండల కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ముదినేపల్లి మండలంలోని పలువురు కాపు ఉద్యమ నాయకులు సింగరాయపాలెం వద్ద ప్రదర్శన నిర్వహించి కాపులను బీసీల్లో చేర్చే అంశంపై జాప్యం, ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి నిరాకరణను నిరసిస్తూ ప్రదర్శన నిర్వహించారు. మండల కాపు సంఘం నేతలు గొనుకుల నారాయణ, సూదాబత్తుల వెంకటేశ్వరావు, శీలం మాణిక్యాలరావు, రంగిశెట్టి గోవర్ధనరావు తదితర నాయకులతో పలువురు సామాజిక వర్గీయులు ప్రదర్శన నిర్వహించి సింగరాయపాలెంలో తమ నిరసన ప్రకటించారు.

పవన్ అభిమానుల ర్యాలీ..

కైకలూరు : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ రాజధాని అమరావతికి వచ్చిన సందర్భంగా కైకలూరు నుంచి జనసేన పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. 20 కార్లలో కైకలూరు తాలూకా సెంటర్ నుంచి గన్నవరం విమానాశ్రయం, వెలగపూడి సచివాలయానికి ర్యాలీగా వెళ్ళారు. మంత్రి కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్షుడి సూచనల మేరకు గ్రామాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

గ్రామ సభల నిర్వహణపై ఫిర్యాదు

కైకలూరు : గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు నిర్వహించాల్సిన గ్రామసభలను అధికారులు చేపట్టడం లేదని మండల సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు కెవిఎస్ఎన్.మూర్తి అన్నారు. సోమవారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన 'మీ-కోసం' కార్యక్రమంలో ఈ మేరకు అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన తేదీల్లో గ్రామసభలను నిర్వహించాల్సి ఉండగా అధికారులు చేపట్టడం లేదని, సమీపాన ఉన్న మండలాల్లో నిర్వహించినప్పటికీ కైకలూరులో చేపట్టలేదని పేర్కొన్నారు.

అదనపు నిర్మాణం కోసం..

ఉన్న భవనాన్ని కూల్చారు!

- అధికారుల చర్యలపై సర్వత్రా విమర్శలు



కూలగొట్టిన్న పీహెచ్‌సీ భవనం

ముదినేపల్లి : ముదినేపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు భవన నిర్మాణం కోసం వైద్య ఆరోగ్య శాఖ ఉన్న భవనాన్నే కూలగొడుతోంది. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద ముదినేపల్లి పీహెచ్‌సీకి రూ. 1.18 కోట్ల నిధులు మంజూరుకాగా కొత్త భవనాన్ని నిర్మించేందుకు స్థలం అవసరం ఉన్న కారణంతో ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీ భవనంలోని సగభాగాన్ని కూలగొడుతున్నారు. సుమారు రూ.30 లక్షల విలువైన పీహెచ్‌సీ భవనాన్ని పడగొట్టి అదే ఆవరణలో నూతన భవనం నిర్మించేందుకు పనులు చేపట్టారు. అధికారుల చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంజూరైన నిధులతో శంకుస్థాపన చేసే సమయంలో కొత్త భవనాన్ని పీహెచ్‌సీ ఆవరణలోని ఖాళీస్థలంలో నిర్మిస్తామని చెప్పిన అధికారులు ఇప్పుడు పూర్తిగా వినియోగంలో ఉన్న ప్రస్తుత భవనాన్ని పడగొడుతున్నారు. అప్పట్లో స్థలం కోసం ఉన్న పీహెచ్‌సీ భవనం జోలికి వచ్చేది లేదని స్పష్టంగా చెప్పిన అధికారులు ఇప్పుడు ఉన్న భవనంలో సగభాగం పడగొడుతుండడం విచిత్రంగా ఉంది. విలువైన భవనాన్ని చెడగొట్టడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు.

తల్లిపాల వారోత్సవాలు నేటి నుంచి

కూచిపూడి : తల్లిపాల ఆవశ్యకత, తల్లిపాల ఉపయోగాల గురించి తల్లులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీవో గాయత్రిదేవి తెలిపారు. పిల్లలకు తల్లిపాలు తాగించటం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, పలు రకాల వ్యాధుల నుంచి చిన్నారుల నుంచి కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ అంశం ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించి చైతన్య పర్చనున్నట్లు సీడీపీవో తెలిపారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయినిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

తోట్లవల్లూరు : ఉపాధ్యాయ వృత్తిని 36 సంవత్సరాల పాటు ఎంతో పవిత్రంగా నిర్వహించిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఎంఈవో జి. వెంటేశ్వరరావు అన్నారు. తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో సోషల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయిని పి. అరుంధతి, ల్యాబ్ అసిస్టెంట్ జి సాల్మన్‌రాజు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. దాంతో తోటి ఉపాధ్యాయులు వారికి సన్మానం చేసి వీడ్కోలు పలికి సేవలను కొనియాడారు. ఎంఈవో జి. వెంకటేశ్వరరావు, హెచ్ఎం ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మీ-కోసం'కు గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు

కూచిపూడి : మీ-కోసంకు గైర్హాజరయ్యే అధికారులపై తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తహసీల్దార్ రామానాయక్ తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం మండల పరిధిలోని అధికారులందరూ సమావేశం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిఉంది. 19 శాఖల అధికారులు ఈ సమావేశానికి 10.30 గంటలకు హాజరుకావాల్సి ఉండగా, సగం మంది అధికారులు కూడా సమావేశానికి హాజరుకావటం లేదు. కొంతమంది హాజరైనప్పటికీ రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెంటనే వెళ్లిపోతున్నారు. అధికారులు గైర్హాజరవ్వటం వల్ల అర్జీదారుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది. తాజాగా సోమవారం కేవలం మూడు అర్జీలు మాత్రమే దాఖలయ్యాయి. బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించటం విమర్శలకు తావిస్తోంది.

222ఎస్‌కెలతో ప్రయాణికులకు సౌకర్యం

పమిడిముక్కల: ప్రయాణికుల అవసరాలను గుర్తించి వారికి అనుకూలంగా సర్వీసులు నడిపితే ఆర్టీసికి ఆదాయం, ప్రయాణికులకు సౌకర్యం ఏర్పడుతుంది. క్షేత్ర స్థాయిలో ప్రయాణికులతో సమావేశాలు జరపటం వలన మంచి నిర్ణయాలు తీసికొనేందుకు అవకాశం ఏర్పడుతోంది. దానిలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న పల్లె వెలుగుల స్థానంలో సిటీ బస్‌లు వేసి, రైల్వేస్టేషన్‌కు నడుపుతుండటంతో ప్రయాణికులకు సౌకర్యం ఏర్పడింది. ఇటీవల ఉయ్యూరు డిపో అధికారులు శ్రీకాకుళం-విజయవాడ వయా కృష్ణాపురం, వీరంకిలాకు మంటాడ, ఉయ్యూరు మీదుగా నడిచే పల్లె వెలుగుల స్థానంలో కొన్నింటిని 222ఎస్‌కె పేరుతో సిటీ సర్వీసులుగా మార్చింది. ఈ బస్‌లు శ్రీకాకుళం నుంచి విజయవాడ రైల్వే స్టేషన్ వరకు నడుపుతున్నారు. దాంతో నేరుగా రైల్వే స్టేషన్‌కు వెళ్లే వారికి వెసులుబాటు ఏర్పడింది. చోరగుడి, లంకపల్లి, శ్రీకాకుళం, వీరంకిలాకు, కృష్ణాపురం తదితర గ్రామాలకు చెందిన పలువురు ప్రయాణికులకు ఎంతో సౌకర్యం ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు దూర ప్రాంత ప్రయాణాలు చేసే సందర్భంలో తప్పని సరిగా రైల్వే స్టేషన్‌కు వెళ్లి రైలు ప్రయాణం చేస్తుంటారు. ఇలాంటి ప్రయాణికులకు ఎంతో వీలుపడింది. వ్యాపారులు, దూరం ప్రాంతంలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు, ఉద్యోగులకు వెసులుబాటు కలిగింది.



రైల్వే స్టేషన్‌కు నడుపుతున్న ఉయ్యూరు డిపో ఆర్టీసీ బస్

దళితవాడలో డ్రైనేజీల ఆక్రమణ

- వర్షం వస్తే మురుగు సమస్య తీవ్రం
- సీసీ రోడ్లకు తూములు లేకపోవటం ప్రధాన లోపం
- డ్రైనేజీలను తవ్వకుండా అడ్డుకున్న స్థానికులు



దళితవాడ అంగన్‌వాడీ కేంద్రం ముందురోడ్డులో రక్షిత మంచినీటి కుళాయి వద్ద నిలిచిన మురుగు



డ్రైనేజీకి తూము ఏర్పాటు చేయకుండా నిర్మించిన సిమెంటురోడ్డు



అంగన్‌వాడీ కేంద్రం రోడ్డుపై మురుగు వెళ్లకుండా డ్రైనేజీని పూడ్చిన స్థానికులు

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు) : మండలంలోని వల్లూరుపాలెం దళితవాడ అంగన్‌వాడీ కేంద్రం రోడ్డులో కొందరు డ్రైనేజీని ఆక్రమించి మురుగు పారకుండా అడ్డుకట్టలు వేయటం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల బొడ్డపాడులో జ్వరాలు విజృంభించటంతో వల్లూరుపాలెంలో పారిశుధ్య చర్యలకు గ్రామ పంచాయతీ శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా దళితవాడ అంగన్‌వాడీ కేంద్రం ముందు రోడ్డుపై వర్షం వస్తే రెండడుగుల నీరు నిలిచిపోతోంది. ఎటూ చుక్కనీరు వెళ్లే అవకాశం లేకుండా ఉంది. కొంతమంది రోడ్డువరకు దడులు కట్టి సిమెంటు రోడ్డుపైకి మట్టిని తన్నుడు పోశారు. డ్రైనేజీ ఆనవాళ్లు లేకుండా ఉంది. దీంతో సర్పంచ్ మాదల రంగారావు, కార్యదర్శి గంగాధర్ జేసీబీని తీసుకువచ్చి డ్రైనేజీని తవ్వించేందుకు ప్రయత్నించారు. అయితే స్థానికులు కొందరు డ్రైనేజీ తవ్వకాన్ని అడ్డుకున్నారు. పోలీసులను పిలిచినా ప్రయోజనం లేకుండా పోయింది. డ్రైనేజీ తవ్వకుండా వదిలివేశారు. అయితే మురుగు సమస్య అలాగే ఉండిపోయింది. రక్షిత మంచినీటి కుళాయి వద్ద మురుగులో నిలిచి మంచినీరు పట్టుకోవలసి వస్తోందని కొందరు మహిళలు వాపోతున్నారు. డ్రైనేజీ పంచాయతీది. దీనిని ప్రజలు ఆక్రమించి అడ్డుకట్టలు వేయటం నేరం. వారు వద్దని వారిస్తే అందరూ వెనుతిరిగి వచ్చేయటం అధికారుల బలహీనతను చాటుతోంది. విష జ్వరాలు ప్రబలితే ఆ ఏరియా ప్రజలకే నష్టం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసైనా మురుగు వెళ్ళేందుకు డ్రైనేజీలను తవ్వించాల్సిన అవసరం ఉంది.



రోడ్డుకు రెండోవైపున డ్రైనేజీని పూడ్చిన దృశ్యం

వెనుతిరిగి వచ్చాం

దళితవాడలో డ్రైనేజీ తవ్వకాన్ని కొందరు తీవ్రంగా అడ్డుకున్నారు. పోలీసుల సహాయం తీసుకున్నా ప్రజలు మాట వినలేదు. రోడ్డుపై మురుగు నిలుస్తోందని చెప్పినా మాకు డ్రైనేజీలు అవసరం లేదని ఎదురు తిరిగారు. దాంతో ఏమిచేయలేక మిన్నకుండాల్సి వచ్చింది.

- గంగాధర్,
పంచాయతీ కార్యదర్శి

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం





బల్లిపర్రులో ఉపాధ్యాయిని వర్ధనమ్మకు సన్మానం, పామర్రు హైస్కూల్‌లో బదిలీ ఉపాధ్యాయులకు అభినందన

పామర్రు : మండలంలో వివిధ పాఠశాలలనుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను సోమవారం సన్మానించి, అభినందనలు తెలిపారు. బల్లిపర్రు ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె.వర్ధనమ్మ పమిడిముక్కల మండలం, కపిలేశ్వరపురానికి బదిలీ అయిన సందర్భంగా సోమవారం హెచ్ఎం కెవివి. ప్రసాదరావు దంపతులు నూతన వస్త్రాలతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దున్నా నాగేశ్వరరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ కవిత, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

పామర్రు హైస్కూల్‌లో...

కెఆర్ఆర్ జడ్పి ఉన్నత పాఠశాలనుంచి 13 మంది ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాలకు బదిలీకాగా, ప్రధానోపాధ్యాయుడు బి. జేమ్స్, నైట్ వాచ్‌మెన్ సత్యనారాయణ ఉద్యోగ విరమణ చేశారు. వీరందరిని పాఠశాల స్టాఫ్ కార్యదర్శి అప్పికట్ల జవహర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు. పాఠశాల విద్యాపరంగా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వీరందరూ కృషి చేశారని పలువురు అభినందించారు. బదిలీ అయిన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి పరిశి యానాదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర వెంకయ్యచౌదరి, పి. మధుసూదనరావు, సిహెచ్, రవికుమార్, శ్రీనివాసమూర్తి, హేమలత, వాణి, నాగేశ్వరరావు, సిహెచ్. దుర్గారావు, సల్మాపర్వీన్, శివకుమారి, నాగకన్య తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్ఞానకుమారి, మాధవీలత, కృష్ణకుమారి, లావణ్య, జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
పామర్రు
కృష్ణా ● మంగళవారం 1 ఆగస్టు 2017
పామర్రు । తోట్లవల్లూరు । పమిడిముక్కల । మొవ్వ । పెదపారుపూడి

పామర్రులో సినిమాలు
శివరామ: గౌతమ్‌నంద
గగన్‌మహల్ : బాహుబలి-2

గ్యాస్ సమాచారం
శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు
టమాట 32.00, వంగ 30.00, బెండ 18.00, పచ్చిమిర్చి 29.00, కాకర 20.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 16.00, క్యారెట్ 52.00, దొండ 19.00, బంగాళాదుంప 15.00, ఉల్లిపాయలు 16.00, గోరుచిక్కుళ్ళు 26.00, దోస 18.00, సొర 12/10.00, పొట్ల 12/10.00, అరటి 7/6.00, చిక్కుళ్ల హైబ్రిడ్ 32.00, చామదుంప 26.00, మునగ 5/6, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 27.00, బీన్స్ 58.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

బాలలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలి




ప్రదర్శన నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు

పామర్రు : బాలలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలని, ఆగస్టు 1 నుంచి ప్రారంభమవుతున్న కార్యక్రమానికి తల్లిదండ్రులు సహకరించాలని పామర్రు ప్రభుత్వ వైద్యాధికారి ఆర్. నాగజ్యోత్స్న అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక కెఆర్‌ఆర్ జడ్‌పి హైస్కూల్ విద్యార్థులతో ప్రధాన వీధుల్లో సోమవారం వ్యాక్సిన్‌పై అవగాహన కలిగిస్తూ ప్లేకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక టీకాతో రెండు వ్యాధులను నివారించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను బాలలందరికి ఇవ్వాలన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వారందరికి వీటిని ఇస్తామని తొలిదశలో అన్ని పాఠశాలలకు వైద్య సిబ్బంది వెళ్ళి వ్యాక్సిన్ ఇస్తారన్నారు. న్యుమోనియా, అతిసారా, అంధత్వం, వినికిడి లోపం, బుద్ధిమాంద్యత, పుట్టుకతో వచ్చే గుండె వ్యాధులు రాకుండా ఈ వ్యాక్సిన్ కాపాడుతుందన్నారు. వ్యాక్సిన్ ఇచ్చేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు హాఫీజా, సుధారాణి, పద్మజ, ఎంఈవో పి.విజయలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మలత, హెల్త్ విజిటర్ రాజరాజేశ్వరిదేవి, హెల్త్ సూపర్‌వైజర్ కె.వి.శంకరరావు, శివశంకర్, పిహెచ్‌ఎన్ ఇందిరాకుమారి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి వ్యాక్సిన్లు...

పామర్రు కెఆర్‌ఆర్ జడ్‌పీ హైస్కూల్ విద్యార్థులకు, అరండల్‌పేట 1, 2 ప్రాథమిక పాఠశాలలు, కంచర్లవానిపురం, కొరముక్కువానిపురం, చాట్లవానిపురం, బాలురు, బాలికలు, ఉర్దూ, చెన్నువానిపురం పాఠశాలల విద్యార్థులకు ఎఎన్‌ఎంల ఆధ్వర్యంలోని బృందాలు ఆగస్టు 1న ఎంఆర్ వ్యాక్సిన్లు ఇస్తాయని హెల్త్ విజిటర్ రాజరాజేశ్వరిదేవి వివరించారు. పామర్రు పాఠశాలలో మూడు బృందాలు పనిచేస్తాయన్నారు. స్థానిక అస్సెస్సీ పాఠశాలలో ఆగస్టు 3న వ్యాక్సిన్లు ఇస్తామని, అన్ని బృందాలు ఆ రోజు అక్కడే విధులు నిర్వహిస్తాయన్నారు.

● **పెదపారుపూడి :** మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రుబెల్లా వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందని వెంట్రప్రగడ పీహెచ్‌సీ అధికారిణి అర్పిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వ్యాధులకు ఒకే టీకా మందును కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 1న ప్రారంభించనున్నట్లు తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లందరికి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘ ఎన్నికలు నేడు

పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో మండల నాయీబ్రాహ్మణ సంఘ ఎన్నికలు మంగళవారం జరుగు తాయని సంఘ నాయకులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వెంట్రప్రగడ సాయిబాబా గుడి ప్రాంగణంలో ఉన్న కల్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మండ లంలో ఉన్న నాయీ బ్రాహ్మణులందరూ కార్యక్రమానికి హాజరుకావా లన్నారు.

'మీ-కోసం'కు అధికారులు హాజరు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ

పెదపారుపూడి : ప్రజా సమస్యలు పరిష్కరించే మీకోసం కార్యక్రమానికి అధికారులందరూ తప్ప కుండా హాజరు కావాలని ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 'మీ-కోసం' నిర్వహించారు. ఈ సందర్భంగా 'మీ-కోసం'లో మూడు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసం 'మీ-కోసం' ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. 'మీ-కోసం'కు రాని అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీఎంఎ ఆదిల్, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, ఏపీఎం కృపావేణి, సూపరింటెండెంట్ జానకిదేవి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలి

పెదపారుపూడి : ప్రభుత్వం ఇళ్లను ఆన్‌లైన్ సర్వే చేపట్టడం జరిగిందని, ఈ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు కార్యదర్శులను, సర్వే సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో సోమవారం జరుగుతున్న ఆన్‌లైన్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని, ఇంటిపన్నులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో బిల్లులు కట్టుకోవాలన్నారు. ఆధార్ నెంబర్‌తో ప్రతి ఒక్కరి డేటా వస్తుందన్నారు. తద్వారా ఏ వివరాలు కావాలన్నా ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే రెండు రోజుల్లో పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఎలీషారావు, రాధిక, ఈశ్వరి, పిచ్చియ్య, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



వెంట్రప్రగడలో ఆన్‌లైన్ సర్వేను పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు

సమస్యలపై సమర్థవంతంగా పనిచేయాలి

పమిడిముక్కల: నూతనంగా ఎంపికైన కమిటీలు దళిత, గిరిజన సమస్యలపై సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రాయవరపు వెంకటేశ్వరరావు తెలిపారు. వీరంకిలాకు ఇరిగేషన్ బంగ్లా ఆవరణలో సోమవారం దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా కోశాధికారి పెనుమెత్స ఏషయ్యబాబు మాట్లాడుతూ డీజీహెచ్ పీఎస్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొలగాని రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. నూతనంగా బాధ్యతలు తీసుకొన్న వారు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.కె.ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ కట్టా వెంకటేశ్వర రావు, పులి అజయ్‌కుమార్, రాజనాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు



జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీషను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెదపారుపూడి : కష్టపడి పనిచేసే వారికి ఎక్కడైనా గుర్తింపు వస్తుందని ఎంపీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష పేర్కొన్నారు. మండలంలోని దోసపాడు జడ్పీ హైస్కూల్‌లో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా భవిష్యత్‌లో వారు మంచి పౌరులుగా గుర్తింపు పొందుతారన్నారు. ఎంతోమంది మేధావులను, శాస్త్రవేత్తలను తయారుచేసిన ఘనత ఉపాధ్యాయులకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను ఆమె ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులందరూ జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీషను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


'మీ భూమి-మీ ఇంటికి' నేటినుంచి

పెదపారుపూడి : 'మీ భూమి-మీ ఇంటికి' మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎండీఎంఎ ఆదిల్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న పెదపారుపూడిలోని తహసీల్దార్ 'మీ భూమి మీఇంటికి' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. భూములకు సంబంధించి మార్పులు చేర్పులు సరిచేయించుకోవాలన్నారు. కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 18వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ ఆదిల్ తెలిపారు.



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎండీఎంఎ ఆదిల్

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఉష్ణం

1. **ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?**
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. **పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?**
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. **ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?**
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. **కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?**
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. **ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?**
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. **కింది వానిలో సరైన దానిని గుర్తించండి**
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. **ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్**
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. **ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్స్‌లో**
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. **బాహ్య పీడనం పెరిగితే**
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. **విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది**
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. **α, β, γ మధ్య సంబంధం?**
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. **పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?**
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. **సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?**
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. **అధమ ఉష్ణ శోషకాలు?**
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. **వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం**
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. **సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?**
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. **ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?**
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. **మానవ శరీర ఉష్ణోగ్రత?**
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. **ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?**
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. **$10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?**
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. **సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?**
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. **సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?**
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. **వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?**
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. **ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?**
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. **ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా**
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. **తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?**
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. **నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$**
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. **స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?**
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. **అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?**
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. **ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?**
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. **అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?**
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. **ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?**
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. **ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?**
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. **ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో**
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. **$pv = nRT$ సమీకరణంలో n అనేది?**
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. **టార్ అనేది దేని ప్రమాణం?**
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. **వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?**
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. **ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?**
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. **కింది వాటిలో శీతలీకరణ పదార్థం?**
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. **స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది**
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. **వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు**
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. **వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?**
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

43. **పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?**
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. **గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?**
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. **O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?**
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. **కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?**
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. **రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?**
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. **గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. **హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. **సీబెక్ ప్రభావానికి విపర్యం?**
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

మౌలిక వసతులకు ప్రాముఖ్యం ఇవ్వాలి

గుడివాడ రూరల్: గ్రామాలలో మౌలిక వసతులకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం సందర్భంగా వివిధ అంశాలపై ఎంపీడీవో అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటిని సరఫరా చేసేటప్పుడు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంటా చిన వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు ఎన్ కృష్ణారావును సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

అంకితభావంతో పనిచేస్తే...మెండుగా ఆదరణ

గుడివాడ (రాజేంద్రనగర్): ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావం కలిగి ఉంటే తప్పనిసరిగా అందరి మన్ననలు పొందుతారని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక మున్సిపల్ పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఎం.వి.ఎస్.బి. ప్రసూనాంబ, ఎన్. కృష్ణారావులను ఎస్టీయూ పట్టణ శాఖ సోమవారం సన్మానించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఎస్టీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పరసా శ్రీను, పి.వి.ఎన్.డి. ప్రసాద్, హెచ్‌ఎంలు ఇందిర, షేక్ జానీసాహెబ్, పి.వి.వి. లక్ష్మి, వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా తుమ్మల రత్న



తుమ్మల రత్నను అభినందిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

గుడివాడ (రాజేంద్రనగర్): ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఉషోదయ పబ్లిక్ స్కూల్ అధినేత తుమ్మల రత్నను సంఘ నాయకులు సోమవారం ఉషోదయ పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో గుడివాడకు మంచిపేరుందని,ఈ క్రమంలో గుడివాడకు చెందిన రత్నను జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నుకోవడంతో సంఘం మరింత బలపడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ అధ్యక్షులు మాదాసు సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.పి. రామకృష్ణ, త్రివేణి విద్యా సంస్థల అధినేత ఎన్. శివశంకర్, వికాస్ రెయిన్‌బో స్కూల్ అధినేత పి. రామచంద్రశేఖర్, అర్జా ప్రసాద్, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి హుండీ ఆదాయం రూ. 4.85 లక్షలు



గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురంలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో ఆలయధర్మకర్తలు హుండీని లెక్కించగా రూ. 4,85,320లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి కె. సురేష్‌బాబు, ఆలయ ఛైర్మన్ కామినేని బాబు రాజేంద్రప్రసాద్, ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర ఘనం...ఆదరణ శూన్యం

● పెచ్చులూడిపోతున్న గదులు ● మూతపడిన ప్రయోగశాల ● నీడలేని సైకిల్‌స్టాండ్ ● ఇదీ రుద్రపాక పాఠశాల దుస్థితి



భవనం పైకప్పులో మొలిచిన పిచ్చిమొక్కలు



పాఠశాలకు వచ్చేందుకు బురదలో విద్యార్థుల పాట్లు



తరగతి గదుల్లో పెచ్చులూడిన శ్లాబ్

నందివాడ: ఎందరో మేధావులను దేశానికి అందించిన రుద్రపాక జిల్లా పరిషత్ పాఠశాల నేడు దయనీయ స్థితిలో ఉంది. పాఠశాల ప్రధాన భవనం శిథిలావస్థకు చేరింది. గోడలు బీటలువారి, పైకప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. భవనంపై పిచ్చిమొక్కలు మొలిచి రూపు కోల్పోయింది.

రుద్రపాకలో ఆరు దశాబ్దాల క్రితం పిన్నమనేని కుటుంబీకుల చొరవతో జిల్లా పరిషత్ పాఠశాల ఏర్పాటైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పరిసర ప్రాంతాలలోని గ్రామాలలోని ఎంతోమందికి చదువునిచ్చింది. ఈ పాఠశాల జాతీయస్థాయిలో ఉన్నతాధికారులు, మంత్రులు, ఎందరో మేధావులను జాతికి అందించింది. ఎంతో ఘనమైన చరిత్రకలిగిన పాఠశాల పరిస్థితి ప్రస్తుతం దారుణంగా తయారైంది. పాఠశాల ప్రధాన భవనం శిథిలావస్థకు చేరింది. ప్రతి తరగతిలో పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. దీనివలన విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతిలో కూర్చోవాలంటే భయపడుతున్నారు. గోడలు సైతం బీటలువారి ప్రమాదకరంగా మారాయి. ప్రతి తరగతి గదికి కిటికీలు, తలుపులు ఊడిపోయి వర్షాలు వచ్చినప్పుడు లోపలికి నీళ్లు వచ్చేస్తున్నాయి. భవనం పైకప్పులో పిచ్చిమొక్కలు మొలిచి భవనం రూపు కోల్పోయింది. పాఠశాలలోని ప్రయోగశాల భవనం పైకప్పుకు కూడా పెచ్చులూడి పోయాయి. దీంతో దానిని మూసేశారు. ఆటస్థలం పల్లంలో ఉండి వర్షాలు వచ్చినప్పుడు తటాకంలా మారుతుంది. రోజులతరబడి నీరు నిల్వ ఉండి ఆడుకోవడానికి వీలులేని విధంగా మారింది. పాఠశాల ఎదురుగా ఉన్న ఆవరణసైతం ఇదే పరిస్థితి తలెత్తడంతో విద్యార్థులు పాఠశాలకు రావడానికి బురదలో నాన తంటాలు పడుతున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సైకిళ్ళు పెట్టుకోవడానికి సౌకర్యంలేకపోవడంతో ఆరు బయటే నిలపవలసిన దుస్థితి ఉంది. జిల్లా విద్యాధికారులు గమనించి పాఠశాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరారు.


నిధులు వచ్చాయి

ఆర్.వి.ఎల్. నరసింహారావు,ఉపాధ్యాయుడు



పాఠశాల శిథిలావస్థకు చేరిన మాట వాస్తవమే. ఇటీవల కాలంలో పాఠశాల అభివృద్ధికి నిధులు వచ్చాయి. పాఠశాలలో అసంపూర్తిగా నిర్మాణం నిలిచిపోయిన ఆడిటోరియంకు ఓఎన్‌జీపీ నుంచి రూ. 22 లక్షలు వచ్చాయి. కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కొసరాజు వీరయ్యచౌదరి చొరవతో ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి నిధుల నుంచి రూ. 5 లక్షలు, సర్వశిక్ష అభియాన్ నుంచి బాలుర, బాలికల మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు వచ్చాయి. పెచ్చులూడిన శ్లాబ్, కిటికీల తలుపులు మరమ్మతులకు రూ. 5 లక్షలు మంజూరయ్యాయి. మండల అభివృద్ధి నిధుల నుంచి పాఠశాల ఆవరణ మెరక చేసేందుకు నిధులు వచ్చాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి.

భయమేస్తోంది



తరగతిలో పైకప్పులు పెచ్చులూడి పడుతున్నాయి. పాఠాలు చెప్పేటప్పుడు పెచ్చులు పడిన సంఘటనలు చాలా ఉన్నాయి. తరగతి గదుల్లో ఉండాలంటేనే భయమేస్తోంది. మా తరగతే కాదు అన్ని తరగతుల్లోను ఇలాంటి పరిస్థితే ఉంది.

శేషసాయి, విద్యార్థి

రూబెల్లా నివారణకు పిల్లలకు టీకాలు

గుడ్లవల్లేరు: తట్టు, రుబెల్లా నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం, లయన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్టు గుడ్లవల్లేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చాపరాల రాజేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం దీనిపై గుడ్లవల్లేరు పీహెచ్‌సీ నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, గుడ్లవల్లేరు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ జిల్లా ఉపగవర్నర్ -2 వై.పి.సి ప్రసాద్ మాట్లాడుతూ వీటి నివారణ కోసం ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ 300 కోట్ల రూపాయలను ఇచ్చిందన్నారు. గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు, కె. బాపయ్యచౌదరి, కె.వెంకటాద్రిచౌదరి, ఎ. శ్రీరామచంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షులు ముప్పిరిశెట్టి శ్రీహరి, కార్యదర్శి ఈడ్పుగంటి ప్రసాద్, కె. రాధాకృష్ణనాయుడు, మోహన్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు నేటి నుంచి

గుడివాడ రూరల్: తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేదీ నుంచి ఏడు వరకు జరుగుతాయని సీడీపీవో ఎం.సముద్రవేణి సోమవారం తెలిపారు. వీటిని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు సంయుక్తంగా కలిసి నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 1వ తేదీన వలివర్తిపాడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18	మిర్చి	26	గోరుచిక్కుడు	26	కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: గౌతమ్ నంద
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,700 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,320 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,800 (కేజీ)

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు

జగ్గయ్యపేట: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చంద్రశేఖర్, సీఐ వీవీవీఎల్ నాయుడు, ఎంవీఐ నారాయణరాజులు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లను హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వారితో సమావేశం నిర్వహించారు. జగ్గయ్యపేట ఇసుకరీచ్‌ల నుంచి తెలంగాణా రాష్ట్రానికి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయని, ఇసుక అక్రమ రవాణాలో పట్టుబడితే పీడీ యాక్టు పెడతామని, భారీ జరిమానాలు ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ రీచ్‌లపై నిఘా నిత్యం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరరావు, డీటీ కొండలరావులు పాల్గొన్నారు.

గోశాల షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



తిరుపతమ్మ దేవస్థాన గోశాలలో సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న రెండు షెడ్ల నిర్మాణానికి ఈవో ఎం రఘునాథ్, చైర్మన్ కర్ల వెంకట నారాయణలు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కోడే వెంకటేశ్వర్లు, పెనుగొండ కోటేశ్వరరావు, డీఈ రమా, ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు. **-పెనుగంచిప్రోలు**

'మీ-కోసం'లో ఎనిమిది అర్జీలు

వత్సవాయి: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ-కోసం సదస్సులో ఎనిమిది అర్జీలు అందినట్లు ఎమ్డీవో జయచంద్ర తెలిపారు. రేషన్‌కార్డు ఒకటి, వృద్ధులు ఒకటి, వితంతువులు ఒకటి, గృహాల కోసం ఒకటితోపాటు మరో మూడు సమస్యలపై అర్జీలు అందాయని తెలిపారు. సదస్సులో తహసీల్దార్ ప్రసాదరావు, ఎంఈవో నాగరాజు హౌసింగ్ ఏఈ అప్పారావు, ఏవో కిరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైర్మన్ రాజీనామాపై కౌన్సిల్ సమావేశం

కమిషనర్ వెంకటరమణ

జగ్గయ్యపేట: మునిసిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు రాజీనామా పై మునిసిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని కమిషనర్ పీ.వెంకట రమణ చెప్పారు. సోమవారం చైర్మన్ రాజీనామా విషయమై ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ చైర్మన్ రాజీనామా పత్రం అందజేశారని, ఈ అంశాన్ని కౌన్సిల్ సమావేశంలో పెట్టి ఆమోదం పొందాల్సి ఉందని తెలిపారు. రెండు, మూడు రోజుల్లో అందరితో చర్చించి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

పులిసేరికుంట కళింగ రోడ్డు పనులు ప్రారంభం

ఆగిరిపల్లి : చిన్నాగిరిపల్లి నుంచి పులిసేరికుంట కళింగకు వెళ్ళే రోడు పనులను గ్రామ సర్పంచ్ బడుగు సమాధానం భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. కిలో మీటరు పొడవున గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి ప్రత్యేక గ్రాంటు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంటుతో కలిపి ఈ పనులను చేపట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొండా మం గయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పలగాని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీర్ల అడివియ్య, చిన్నాగిరిపల్లి ఉపసర్పంచ్ మేడేపూడి రవి, టీడీపీ నాయకులు చిన్ని వెంకటేశ్వరరావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరం

విస్సన్నపేట : ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరమని ఎంఈవో వెంకటరత్నం అన్నారు. విస్సన్నపేట మెయిన్ స్కూల్లోని భవిత సెంటర్లో సోమవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. 16మంది దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేశారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను జయప్రదం చేయాలి



ఆగస్టు ఒకటవ తేదీ నుంచి నిర్వహించనున్న టీకా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర వైద్యాధికారి ఎన్. అనిల్‌కుమార్, చైర్మన్ చుంచు రమేష్‌బాబుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కె నాగిరెడ్డి, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. **-పెనుగంచిప్రోలు**

జీఎస్టీ ఫార్మట్ బిల్లులు లేకుంటే జరిమానా

జగ్గయ్యపేట: జీఎస్టీ రిజిస్టర్ డీలర్లు తప్పనిసరిగా జీఎస్టీ ఫార్మట్‌లను బిల్‌బుక్‌లను అందుబాటులో ఉంచుకోవాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తాడేపల్లి సోమేశ్వరరావు, తుమ్మేపల్లి నరేంద్రరావు, మానేపల్లి నాగ బ్రహ్మంలు చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తనిఖీకి వచ్చిన సమయంలో పాత వ్యాట్ డీలర్లు, టీవోటీ డీలర్లు జీఎస్టీ ఫార్మట్ బిల్లులు చూపకపోతే రూ.10వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వారు తెలిపారు. జీఎస్టీ రిజిస్టర్ డీలర్లు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, జీఎస్టీ అమలును వేగవంతం చేసిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యాపారులకు ఏమైన సందేహాలు ఉంటే చాంబర్‌ను సంప్రదించవచ్చని కోరారు.

గ్రామసభలు నేటినుంచి

జగ్గయ్యపేటరూరల్: రైతుసేవ రెవెన్యూ శాఖ గ్రామసభలను మంగళవారం నుంచి మండలంలో మొదలు పెడుతున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఉదయం వేదాద్రి గ్రామంలో గ్రామసభలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నూజివీడు టౌన్ : అనారోగ్య బాధితునకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2లక్షలు మంజూరు అయ్యింది. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఈ మొత్తాన్ని సోమవారం లబ్ధిదారునికి అందజేశారు. నూజివీడు పట్టణానికి చెందిన మందపాటి తిరుపతయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.2లక్షలు మంజూరు కాగా, చెక్కును లాంఛనంగా అందించారు. నూజివీడు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తలపంటి రాజశేఖర్,ర గొల్లపల్లి ఎంపీటీసీ యలవర్తి ప్రభాకర్ రావు, మొర్సపూడి పీఏసీఎస్ అధ్యక్షులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక నేటి నుంచి

ముసునూరు : ప్రజాసాధికా సర్వే ప్రకారం గృహాల్లేని లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళ వారం నుండి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీ డీవో కె.పార్థసారథి తెలిపారు. మంగళవారం గుళ్ళ వూడి, వలసపల్లి, 2న లోపూడి, చింతలవల్లి, 3న చెక్కపల్లి, కాట్రేనిపాడు, 4న కాట్రేనిపాడు, 5న ము సునూరు, కొర్లకుంట పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. అధికారులందరూ ఈ గ్రామసభలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆ యన కోరారు.

స్వాభిమాన్ సర్వే వేగవంతం చేయాలి

ముసునూరు : స్వాభిమాన్ సర్వే ద్వారా సమగ్ర మరుగు దొడ్ల జాబితాను త్వరితగతిన తయారు చేయాలని ఎంపీడీవో కె.పార్థసారథి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెలుగుసిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాభిమాన్‌సర్వేను వేగ వంతం చేసి అర్హుల జాబితాను తయారు చేయాలని సూచిం చారు. ఇప్పటివరకు 3,427 మరుగుదొడ్ల నిర్మాణాల మంజూ రుకు అనుమతులు రాగా 2,122 మరుగుదొడ్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను సద్వినియోగం చేసుకుని మరుగుదొడ్లు నిర్మాణాలను చేపట్టాలన్నారు.

'మీ భూమి మీ ఇంటికి' నేడు

ముసునూరు : రైతుల పంట భూములకు సంబంధించి రికార్డుల్లోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి మీభూమి గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.బి. సీతారామ్ అన్నారు.

ఎస్జీఎస్ ఆంగ్లశాఖాధ్యక్షులకు ఘన వీడ్కోలు



వెంకటరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఎస్జీఎస్ కళాశాల అధ్యాపకులు

జగ్గయ్యపేట: ఎస్జీఎస్ కళాశాల ఆంగ్లశాఖాధ్యక్షుడు, నాక్ కో ఆర్డినేటర్ ఎస్.వెంకటరెడ్డి పదవీ విరమణ సందర్భంగా సోమవారం కళాశాల ఇండోర్ స్టేడియంలో ఘన సన్మానం జరిగింది. కళాశాల అధ్యాపక వర్గం, పాలకవర్గం, అధ్యాపకేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని కళాశాల అభ్యున్నతికి, విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు వెంకటరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కళాశాల చైర్మన్ సతీమణి విమలాభాను, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యశెట్టి, ఏవో కె.సత్యనారాయణ, జీడీవీ ప్రసాద్, మన్నె స్వామి, రెవరెంట్ ప్రభుదాస్, కళాశాల సెక్రటరీ కలవకుంట్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

● విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కల్యాణం భాస్కర ప్రసాద్ అన్నారు. సోమవారం మల్కాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయోమ పాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన కొత్లపల్లి కోటేశ్వరరావు దంపతులను హెచ్ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బాబూరావు, సరోజ, నాగేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**



గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
జయసంతోషిమాత (ఇండేన్)	23.7.17వరకు	08654 - 222359 223492	9848824365
అన్నపూర్ణ (హెచ్‌పీ)	24.7.17 వరకు	225500, 225400	9666023456
శ్రీరామసత్య (ఇండేన్)	29.7.17 వరకు	08654 - 225666	9848824365

గుడివాడు మాజీ సర్పంచ్ సత్యనారాయణ మృతి

ముసునూరు : గుడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మందలపు సత్యనారాయణ (96) సోమవారం మృతి చెందారు. గుడిపాడు గ్రామ టీడీపీ అధ్య క్షులు మునసబు మందలపు వెంకటేశ్వర రావు తండ్రి సత్యనారాయణ 1958 నుంచి 1964 వరకు గ్రామ సర్పంచ్‌గా పని చేసి ఏటికాలువ నిర్మాణంలో కీలకపాత్ర పోషిం చడంతో పాటు గ్రామాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయ మధుసూదన రావు, జడ్పీటీసీ సభ్యురాలు చిలుకూరి వెంకటేశ్వరరావు, అట్లూరి చారిట బుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి రమేష్, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటనర్సమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు దేవినేని ధలరామ్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గద్దె రఘుబాబు నివాళులర్పించారు.

బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు



జీవీజే బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 18 మంది టీచర్లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారికి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. హైస్కూల్‌కు జిల్లా స్థాయిలో గుర్తింపు తేవటంలో కృషి చేశారని వారి సేవలను స్మరించుకున్నారు. బదిలీపై వెళ్తున్న వారిలో హెచ్ఎం రఘు, వై.భద్రారావు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, వినయవాణి, మురళీకృష్ణ, రంగాచార్యులు, ఇందిరా, తాండవ కృష్ణ, శ్రీనివాసరావు, శ్రీనివాసనాయక్, రమణ, భవాని, శైలజా, శారద, నాగేశ్వరరావు, నాగుల్‌మీరా, రామ్మోహనరావులు ఉన్నారు. - **జగ్గయ్యపేట**

విద్యార్థులకు ధీటుగా విద్యావిధానం

కళాశాల సెక్రటరీ మండవ శ్రీధర్



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న మైట్ సెక్రటరీ మండవ శ్రీధర్



పరిచయం చేసుకుంటున్న విద్యార్థిని

జగ్గయ్యపేట:
మైట్ కాలేజిలో ఎంబీఏ విద్యార్థుల పరిచయ కార్యక్రమం సోమవారం జరిగింది. కళాశాల సెక్రటరీ మండవ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జగ్గయ్యపేట వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులను పట్టణ, నగర విద్యార్థులకు ధీటుగా తీర్చిదిద్దేందుకు అనువుగా విద్యావిధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యాస్థాయి ఆధారంగా కళాశాలలో బోధన ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్లేస్‌మెంట్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మైట్ ఎంబీఏ హెచ్‌వోడీ బి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. అనంతరం విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

ఆగిరిపల్లి : ఎం.ఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం ఆగిరిపల్లిలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, జడ్పీ పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు విధిగా ఎం.ఆర్ వ్యాక్సిన్ వేయించి తట్టు, రుబెల్లా వ్యా ధులు రాకుండా నివారించాలని నినదించారు. మంగళవారం నుంచి ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు చెప్పారు. ఆసుపత్రి హెచ్ఎస్ ఇంటి శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 32, వంగ 25, వంగ (గుండ్రం)25, బెండ 22, పచ్చిమిర్చి 29, బజ్జి మిర్చి 18, కాకర 22, బీర 12, క్యాబేజి 17, క్యారెట్ 52, దొండ 18, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్ళు, 25, దోస 16, సొర 12/10, పొట --, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 32, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 24, కీర దోస 26 ఫ్రెంచ్ బీన్స్ 55, కాప్సికం 46, బఠాణి కాయలు--, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 23, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 12/10, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, ముల్లంగిదుంప --, పచ్చి మామిడి (పెద్దది/చిన్నది) 10/8, స్వీట్‌కార్న్ --, కోడిగుడ్డు -1 రూ.3.30.

టిష్యూ కల్చర్ సబ్సిడీ ఎత్తివేయడం సరికాదు

నూజివీడు : ఉద్యానవనశాఖ పరిధిలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు అసలు సబ్సిడీనే ఎత్తి వేయడం సన్న, చిన్న కారు రైతులను దెబ్బతీయటమేనని ముసు నూరు మండలానికి చెందిన పలువురు రైతులు నూజివీడు ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో మొత్తం ఆరు అర్జీలు దాఖలు అయ్యాయి. ముసునూరు మండలంలో ఉద్యానవనశాఖ పరిధిలో టిష్యూకల్చర్ అరటి సబ్సిడీలో చోటు చేసుకున్న అక్రమాలపై చెక్కపల్లి రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా నూజివీడు వెలమపేటకు చెందిన ఎదురేసి నాగేశ్వరమ్మ, నూజివీడు ఆర్.ఎస్.నంబర్ 343 -5లో తనకు గల 75 సెంట్ల భూమిని రెవెన్యూరి కార్డుల్లో 30 సెంట్లుగా నమో దైందని, తప్పును సరిచేయాల్సిందిగా ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు. నూజివీడు మం డలం హనుమంతులగూడెంకు చెందిన యం ట్రపాటి ఏసేబు, తనకు గల 50 సెంట్ల భూ మిని అదేగ్రామానికి చెందిన గద్దల వెంకట రత్నం దొంగతనంగా రిజిష్టర్ చేయిం చుకుని ఆక్రమించాడని, ఆక్రమణలు తొలగిం చి తనకు న్యాయం చేయాలని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో ఎం.ఎస్.బాలయోగి, ఈఈ వి.ఎస్. సత్య నారాయణ, వ్యవసాయశాఖ డీడీ డి.ఎన్.ఎఫ్ విజయ్ కుమారి, హార్టికల్చర్ ఏ.డి కె.అజయ్‌బాబు పాల్గొన్నారు.

మీకోసంలో 25 అర్జీలు

ముసునూరు : మీకోసంలో 25 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో కె.పార్థసారథి, తహసీల్దార్ కె.బిసీతారామ్ తెలి పారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి రెండు అర్జీలు, వృద్దాప్య పింఛన్‌కు 13 అర్జీలు, వితంతు పింఛన్‌కు రెండు అర్జీలు, తహసీల్దార్ కార్యాలయం లో రమణ క్క‌పేట గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు పోరంబోకు భూమికి పట్టాలు ఇవ్వాలనికోరుతూ మూడు అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు.

విస్సన్నపేటలో....

మీకోసం కార్యక్రమానికి సోమవారం 43 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జి.రాణి తెలిపారు. నివాస స్థలాలు కోరు తూ 12 దరఖాస్తులు, రేషన్ కార్డుల కోసం 8, ప్రభుత్వ గృహాలు కోరుతూ 8, పింఛన్‌ల కోసం 13, మరుగుదొడ్డి నిర్మా ణం కోరుతూ ఒకటి దరఖాస్తులు వచ్చాయన్నారు.

మండలంలో నలుగురికి సీఎం సాయం

చాట్రాయి : మండలంలోని నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం అందింది. పోలవరం గ్రామానికి చెందిన సత్తెనపల్లిసుధకి రూ.15వేలు, తాళ్ళూరి మారేశ్వరరావుకు రూ.80వేలు, మర్లపాలెం గ్రామా నికి చెందిన దానికొండ రామారావుకు రూ.50వేలు, ఓబిళ్ళనేని సుభాష్ చంద్రబోస్‌కు రూ.15వేలు సీఎం సహాయనిధి చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అందజేశారు. ఎమ్డీవో లలిత కుమారి, తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం, జిల్లా టీడీపీ కార్యదర్శి అబీద్ హుసేన్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు భద్రునాయక్, టీడీపీ నాయకులు కందుల కృష్ణ, అత్తునూరి శ్రీనివాసరావు, చాగంటి నరసింహారావు, కోట జోషి, కొత్తపల్లి రామదాసు, చల్లగుళ్ళ రాజారత్నం, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలి

చాట్రాయి : చాట్రాయి కాసా కార్యాలయంలో సోమవారం తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏఎన్ఎం నీరజ మాట్లాడుతూ బిడ్డపుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు తాగిన పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. కాసా రాష్ట్ర కోఆర్డినేటర్ వరకుమార్ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో ప్రతి గ్రామంలో తమ సంస్థ గ్రామ స్థాయి సంఘాల లీడర్లు పాల్గొని సేవలు అందిస్తారని చెప్పారు. కాసా మండల కో-ఆర్డినేటర్ సంధ్యా నాని, కాసా సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే జన్మభూమిలో ఇళ్ల స్థలాలు

చాట్రాయి : వచ్చే జన్మభూమిలో అర్హతగల పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నూజివీడు నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు చెప్పారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆయన సోమ వారం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారు లకు తగిన సూచనలు చేశారు. కొందరు పేదలు ఇళ్ళస్థలాలు ఇప్పిం చాలని ముద్దరబోయినను కోరారు. మండలంలో భూసేకరణ జరిగి నిరుపయోగంగా స్థలాలు లేఅవుట్ చేసి అర్హత కలిగిన పేదలను గుర్తించాలని తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగంకు ముద్దరబోయిన సూచించారు. దమ్ముచక్రాల ట్రాక్టర్లకు పట్టాలు వున్నా అధికారులు పట్టుకుంటున్నారని, దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరుగొలనుపేట రైతు పుచ్చకాయల సత్యనారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయలతో వేసిన రోడ్లు దమ్ము చక్రాల వల్ల కొన్ని నెలలకే నాశనమవుతున్నాయని, మన రోడ్లను మనమే కాపాడుకోవాలని హితవుప లికారు. చింతలపూడి ఎత్తిపోతల పొడిగింపు పథకం పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయని కొందరు రైతులు ప్రశ్నించారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభించి, 2018 ఖరీఫ్ నాటికి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు అను సంధానం చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకం వినియోగంలోకి వస్తే 2.10 లక్షల ఎకరాలు సస్యశ్యామలమవుతుందన్నారు.

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సొ మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు పీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్‌ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్‌ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

రైతుకు నష్టం జరగకుండా చూడాలి

నందిగామ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముక్త్యాల-విజయవాడ-కాకినాడ వాటర్ వే పనుల వల్ల రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు కోరారు. వాటర్ వే కోసం కృష్ణానదిలో నిర్వహిస్తున్న డ్రెడ్జింగ్ పనులపై ఆయన పార్టీ నాయకులతో కలసి మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. కృష్ణానదిలో గుంటూరు వైపు ఏర్పాటు చేస్తున్న వాటర్ వే వల్ల చందర్లపాడు, కంచికచర్ల మండలాలలోని పలు ఎత్తిపోతల, మంచి నీటి పథకాలకు నీరు అందదన్నారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. నాయకులు చిరుమామిళ్ల చైతన్యకుమార్, చిరుమామిళ్ల అశోక్‌బాబు, కోట బుచ్చయ్య, యార్లగడ్డ సత్యనారాణప్రసాద్, ఎంపీపీ కస్తాల రవిబాబు, కందుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతమైన విద్యుత్ అందించేందుకు చర్యలు

కంచికచర్ల: నందిగామ నియోజకవర్గంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నాణ్యతమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. కంచికచర్ల మండలం కీసర మునేటి వద్ద అదనపు 33 కేవీ లైను ఏర్పాటుకు సోమవారం ఆమె భూమి పూజ చేశారు. నందిగామ మండలం చందాపురం 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి 33 కేవీ లైను ద్వారా కంచికచర్ల, కీసర, మోగులూరు, అల్లూరు, వీరులపాడు సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ లైనులో కీసర మునేటి వద్ద ప్రత్యేకంగా రెండు టవర్లు ఏర్పాటు చేశారు. 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ లైను తరుచుగా మరమ్మతులకు గురవుతున్నది. కొద్దికాలంగా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతున్నది. దీనిపై జూలై నెల మొదటి వారంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ప్రచురించిన సంగతి విదితమే. ఇబ్బందులకు చెక్ పెట్టి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను ఆటంకం లేకుండా అందించేందుకు చందాపురం సబ్‌స్టేషన్ నుంచి కీసర సబ్ స్టేషన్‌కు ప్రత్యేకంగా మరొక 33 కేవీ లైను వేస్తున్నారు. దీనిలో భాగంగా మునేటివద్ద రెండు టవర్లు నిర్మించనున్నారు. ఇందుకోసం 90 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. పాత లైనును తొలగించకుండానే కొత్త లైను వేయటం వల్ల విద్యుత్ సరఫరాలో ఆటంకం ఉండదని అధికారులు చెపుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరిటాల దివ్య, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ట్రాన్స్‌కో నందిగామ ఏడీ శివనాగేశ్వరరావు, ఏఈలు జి. రామకృష్ణ, రామారావు, వేల్పుల రమేష్, షేక్ బాషా, కుక్కల శ్రీనివాసరావు, వరదబోయిన వెంకటేశ్వరరావు, మార్త నరసింహారావు, పరిటాల రాము, మండాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

33 కేవీ లైను ఏర్పాటుకు భూమి పూజ



కీసర వద్ద భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ప్రజాప్రతినిధులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నందిగామ: నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ శివారు అనాసాగరం, హనుమంతుపాలెం పాఠశాలలో ఆరు వేల రూపాయల విలువైన పుస్తకాలు పంపిణీ చేశారు. సోమవారం క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లక్ష్మీకాంత్, మారం వెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయుడు గంటా రంగారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఎంపీపీ వితరణ

నందిగామరూరల్: మండలంలోని లింగాలపాడు, తక్కెళ్లపాడు ఎంపీపీ పాఠశాలల విద్యార్థులకు సోమవారం తక్కెళ్లపాడు సర్పంచ్ మార్కపూడి వీరాస్వామి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి సాయమందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.



లింగాలపాడు పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వీరాస్వామి

సత్యమ్మ ఆలయ ఈవోగా వాసిరెడ్డి భూపాల్

నందిగామరూరల్: మండలంలోని అంబారుపేట సత్యమ్మ వారి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా వాసిరెడ్డి భూపాల్ నియమితులయ్యారు. జగ్గయ్యపేట మండలం వేదాద్రి ఆలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం

వీరులపాడు: వీరులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల పాటు పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను గ్రామసర్పంచ్ గడ్డం కోటేశ్వరరావుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడిని విద్యార్థులు ఎన్నటికి మరచిపోరన్నారు. ఎంపీపీ జయపాల్, ఎంపీటీసీ సభ్యుడు పొందుగుల వెంకట్రావు, కుసుమరాజు ప్రకాశరావు, అల్లు దుర్గయ్యతోపాటు పలువురు ఉన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

వీరులపాడు: మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని, ఎంపీడీవో కె. రామకృష్ణ అన్నారు. సోమవారం వీరులపాడు మండలం పొన్నవరంలో సర్పంచ్ కోయా సాయిరాజాతో కలసి గ్రామంలోని పలు కాలనీల్లో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అంతర్గత రహదారుల వెంట గానుగ, పచ్చతురాయి, ఎర్రతురాయి మొక్కలతోపాటు పలు మొక్కలను నాటాలన్నారు. ప్రతి ఇంట్లో పండ్ల మొక్కలను కూడా పెంచేందుకు ప్రభుత్వం మొక్కలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు కడియాల నరసింహారావు, జన్మభూమి కమిటీ సభ్యులు కంఠమనేని రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్‌తో పాటు పలువురు ఉన్నారు.



పొన్నవరంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో తదితరులు

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలి

పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ

కంచికచర్లరూరల్: పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాల్సిందిగా పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు చెప్పారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాక్సిన్ వేయించటం వల్ల తట్టు, పొంగు, న్యుమోనియా, మెదడు వాపు వ్యాధులు రావన్నారు. తొమ్మిది నెలల నుంచి గరిష్టంగా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. సిబ్బంది ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లి వ్యాక్సిన్ వేస్తారని చెప్పారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్; కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.వి.బి.స్వామి, సూపర్‌వైజర్లు ఎం. బిక్షాలు, యు. రోశయ్య, బి. శారద, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

టీకాలతో ప్రాణాంతక వ్యాధులు దూరం

నందిగామరూరల్: ప్రతి ఒక్కరూ ఎమ్మార్ టీకాలు వేయించుకోవటం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులను నిరోధించవచ్చునని గోళ్లమూడి పీహెచ్‌సీ వైద్యురాలు దీప్తి సలోని చెప్పారు. మంగళవారం నుంచి సెప్టెంబర్ ఎనిమిదో తేదీ వరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని చెప్పారు. గతంలో తట్టు, రూబెల్లా టీకాలు వేయించుకున్నప్పటికీ ఎమ్మార్ టీకాలను కూడా వేయించుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తలు టీకాలు వేస్తారని చెప్పారు. మండలంలోని పీహెచ్‌సీ, ఆరోగ్య ఉపకేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఎమ్మార్ టీకాలు వేస్తారన్నారు.

నిరుపయోగంగా బయోమెట్రిక్

- ఔట్‌సోర్సింగ్ కార్మికుల చెల్లింపులు మాన్యువల్‌గానే
- విజిలెన్స్ తనిఖీలు జరిగినా మారని మున్సిపల్ అధికారుల తీరు

నందిగామ: ఆరోపణలు, విజిలెన్స్ దాడులు ఎదురౌతున్నప్పటికీ నందిగామ మునిసిపల్ సిబ్బంది తీరు మారడం లేదు. కార్మికుల హాజరు, వారికి చెల్లింపుల విషయంలో ఇప్పటికే మునిసిపాలిటీ పలు ఆరోపణలు ఎదుర్కొంటోంది. బయట వ్యక్తులతో పాటు అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు కూడా ఈ అంశంపై పలు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. నందిగామ మునిసిపాలిటీలో మొత్తం 120 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఉన్నారు. ప్రతి నెలా పూర్తి స్థాయిలో వారికి జీతాలు చెల్లిస్తున్నారు. వాస్తవానికి నిత్యం ఇరవై శాతం వరకూ కార్మికులు విధులకు గైర్హాజరౌతుండగా, కాంట్రాక్టర్‌కు చెల్లింపులు మాత్రం పూర్తి స్థాయిలో చేస్తున్నారు. దీనిపై పలు సమావేశాల్లో సభ్యులు నిలదీస్తుండడంతో సంవత్సరం క్రితం బయోమెట్రిక్ పరికరాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా విధులకు హాజరైన వారికి మాత్రమే బిల్లులు చెల్లిస్తామంటూ కౌన్సిల్ సమావేశాల్లో చైర్‌పర్సన్, కమిషనర్లు ప్రకటించారు. కానీ బయోమెట్రిక్ హాజరు ఆధారంగా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడం లేదు.... అసలు బయోమెట్రిక్‌ను వినియోగించడం లేదు. దీనిపై సిబ్బందిని ప్రశ్నించగా, బయోమెట్రిక్ వినియోగిస్తున్నప్పటికీ మాన్యువల్‌గానే చెల్లింపులు చేస్తున్నామని నిస్సిగ్గుగా జవాబిస్తున్నారు. కొందరి కార్మికుల వేలి ముద్రలు సరిగా నమోదు కావడం లేదని, అందు వల్లనే మాన్యువల్‌గా తాము చెల్లింపులు చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు. కార్మికుల చెల్లింపుల విషయంలో భారీ కుంభకోణం జరుగుతోందంటూ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఇటీవల విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయగా, అధికారులు దాడులు నిర్వహించి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అయినా మునిసిపల్ అధికారుల తీరు మారలేదు. వేలి ముద్రలు నమోదు కావడం లేదన్న కారణం చూపుతూ పాత పద్ధతినే అనుసరిసున్నారు. వేలి ముద్రలు పడకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పాత విధానం కొనసాగించడంపై ఇటు ప్రజలు, అటు కౌన్సిలర్లు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



నందిగామ మునిసిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న బయోమెట్రిక్

రైతుకు నష్టం జరగకుండా చూడాలి

నందిగామ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముక్త్యాల-విజయవాడ-కాకినాడ వాటర్ వే పనుల వల్ల రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు కోరారు. వాటర్ వే కోసం కృష్ణానదిలో నిర్వహిస్తున్న డ్రెడ్జింగ్ పనులపై ఆయన పార్టీ నాయకులతో కలసి మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. కృష్ణానదిలో గుంటూరు వైపు ఏర్పాటు చేస్తున్న వాటర్ వే వల్ల చందర్లపాడు, కంచికచర్ల మండలాలలోని పలు ఎత్తిపోతల, మంచి నీటి పథకాలకు నీరు అందదన్నారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. నాయకులు చిరుమామిళ్ల చైతన్యకుమార్, చిరుమామిళ్ల అశోక్‌బాబు, కోట బుచ్చయ్య, యార్లగడ్డ సత్యనారాణప్రసాద్, ఎంపీపీ కస్తాల రవిబాబు, కందుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతమైన విద్యుత్ అందించేందుకు చర్యలు

కంచికచర్ల: నందిగామ నియోజకవర్గంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నాణ్యతమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. కంచికచర్ల మండలం కీసర మునేటి వద్ద అదనపు 33 కేవీ లైను ఏర్పాటుకు సోమవారం ఆమె భూమి పూజ చేశారు. నందిగామ మండలం చందాపురం 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి 33 కేవీ లైను ద్వారా కంచికచర్ల, కీసర, మోగులూరు, అల్లూరు, వీరులపాడు సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ లైనులో కీసర మునేటి వద్ద ప్రత్యేకంగా రెండు టవర్లు ఏర్పాటు చేశారు. 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ లైను తరుచుగా మరమ్మతులకు గురవుతున్నది. కొద్దికాలంగా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతున్నది. దీనిపై జూలై నెల మొదటి వారంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ప్రచురించిన సంగతి విదితమే. ఇబ్బందులకు చెక్ పెట్టి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను ఆటంకం లేకుండా అందించేందుకు చందాపురం సబ్‌స్టేషన్ నుంచి కీసర సబ్ స్టేషన్‌కు ప్రత్యేకంగా మరొక 33 కేవీ లైను వేస్తున్నారు. దీనిలో భాగంగా మునేటివద్ద రెండు టవర్లు నిర్మించనున్నారు. ఇందుకోసం 90 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. పాత లైనును తొలగించకుండానే కొత్త లైను వేయటం వల్ల విద్యుత్ సరఫరాలో ఆటంకం ఉండదని అధికారులు చెపుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరిటాల దివ్య, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ట్రాన్స్‌కో నందిగామ ఏడీ శివనాగేశ్వరరావు, ఏఈలు జి. రామకృష్ణ, రామారావు, వేల్పుల రమేష్, షేక్ బాషా, కుక్కల శ్రీనివాసరావు, వరదబోయిన వెంకటేశ్వరరావు, మార్త నరసింహారావు, పరిటాల రాము, మండాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

33 కేవీ లైను ఏర్పాటుకు భూమి పూజ



కీసర వద్ద భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ప్రజాప్రతినిధులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నందిగామ: నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ శివారు అనాసాగరం, హనుమంతుపాలెం పాఠశాలలో ఆరు వేల రూపాయల విలువైన పుస్తకాలు పంపిణీ చేశారు. సోమవారం క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లక్ష్మీకాంత్, మారం వెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయుడు గంటా రంగారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఎంపీపీ వితరణ

నందిగామరూరల్: మండలంలోని లింగాలపాడు, తక్కెళ్లపాడు ఎంపీపీ పాఠశాలల విద్యార్థులకు సోమవారం తక్కెళ్లపాడు సర్పంచ్ మార్కపూడి వీరాస్వామి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి సాయమందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.



లింగాలపాడు పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వీరాస్వామి

సత్యమ్మ ఆలయ ఈవోగా వాసిరెడ్డి భూపాల్

నందిగామరూరల్: మండలంలోని అంబారుపేట సత్యమ్మ వారి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా వాసిరెడ్డి భూపాల్ నియమితులయ్యారు. జగ్గయ్యపేట మండలం వేదాద్రి ఆలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం

వీరులపాడు: వీరులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల పాటు పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను గ్రామసర్పంచ్ గడ్డం కోటేశ్వరరావుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడిని విద్యార్థులు ఎన్నటికి మరచిపోరన్నారు. ఎంపీపీ జయపాల్, ఎంపీటీసీ సభ్యుడు పొందుగుల వెంకట్రావు, కుసుమరాజు ప్రకాశరావు, అల్లు దుర్గయ్యతోపాటు పలువురు ఉన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

వీరులపాడు: మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని, ఎంపీడీవో కె. రామకృష్ణ అన్నారు. సోమవారం వీరులపాడు మండలం పొన్నవరంలో సర్పంచ్ కోయా సాయిరాజాతో కలసి గ్రామంలోని పలు కాలనీల్లో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అంతర్గత రహదారుల వెంట గానుగ, పచ్చతురాయి, ఎర్రతురాయి మొక్కలతోపాటు పలు మొక్కలను నాటాలన్నారు. ప్రతి ఇంట్లో పండ్ల మొక్కలను కూడా పెంచేందుకు ప్రభుత్వం మొక్కలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు కడియాల నరసింహారావు, జన్మభూమి కమిటీ సభ్యులు కంఠమనేని రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్‌తో పాటు పలువురు ఉన్నారు.



పొన్నవరంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో తదితరులు

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలి

పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ

కంచికచర్లరూరల్: పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాల్సిందిగా పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు చెప్పారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాక్సిన్ వేయించటం వల్ల తట్టు, పొంగు, న్యుమోనియా, మెదడు వాపు వ్యాధులు రావన్నారు. తొమ్మిది నెలల నుంచి గరిష్టంగా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. సిబ్బంది ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లి వ్యాక్సిన్ వేస్తారని చెప్పారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్; కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.వి.బి.స్వామి, సూపర్‌వైజర్లు ఎం. బిక్షాలు, యు. రోశయ్య, బి. శారద, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

టీకాలతో ప్రాణాంతక వ్యాధులు దూరం

నందిగామరూరల్: ప్రతి ఒక్కరూ ఎమ్మార్ టీకాలు వేయించుకోవటం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులను నిరోధించవచ్చునని గోళ్లమూడి పీహెచ్‌సీ వైద్యురాలు దీప్తి సలోని చెప్పారు. మంగళవారం నుంచి సెప్టెంబర్ ఎనిమిదో తేదీ వరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని చెప్పారు. గతంలో తట్టు, రూబెల్లా టీకాలు వేయించుకున్నప్పటికీ ఎమ్మార్ టీకాలను కూడా వేయించుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తలు టీకాలు వేస్తారని చెప్పారు. మండలంలోని పీహెచ్‌సీ, ఆరోగ్య ఉపకేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఎమ్మార్ టీకాలు వేస్తారన్నారు.

నిరుపయోగంగా బయోమెట్రిక్

- ఔట్‌సోర్సింగ్ కార్మికుల చెల్లింపులు మాన్యువల్‌గానే
- విజిలెన్స్ తనిఖీలు జరిగినా మారని మున్సిపల్ అధికారుల తీరు

నందిగామ: ఆరోపణలు, విజిలెన్స్ దాడులు ఎదురౌతున్నప్పటికీ నందిగామ మునిసిపల్ సిబ్బంది తీరు మారడం లేదు. కార్మికుల హాజరు, వారికి చెల్లింపుల విషయంలో ఇప్పటికే మునిసిపాలిటీ పలు ఆరోపణలు ఎదుర్కొంటోంది. బయట వ్యక్తులతో పాటు అధికార, ప్రతి పక్ష పార్టీల కౌన్సిలర్లు కూడా ఈ అంశంపై పలు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. నందిగామ మునిసిపాలిటీలో మొత్తం 120 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఉన్నారు. ప్రతి నెలా పూర్తి స్థాయిలో వారికి జీతాలు చెల్లిస్తున్నారు. వాస్తవానికి నిత్యం ఇరవై శాతం వరకూ కార్మికులు విధులకు గైర్హాజరౌతుండగా, కాంట్రాక్టర్‌కు చెల్లింపులు మాత్రం పూర్తి స్థాయిలో చేస్తున్నారు. దీనిపై పలు సమావేశాల్లో సభ్యులు నిలదీస్తుండడంతో సంవత్సరం కిత్రం బయోమెట్రిక్ పరికరాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా విధులకు హాజరైన వారికి మాత్రమే బిల్లులు చెల్లిస్తామంటూ కౌన్సిల్ సమావేశాల్లో చైర్‌పర్సన్, కమిషనర్లు ప్రకటించారు. కానీ బయోమెట్రిక్ హాజరు ఆధారంగా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడం లేదు.... అసలు బయోమెట్రిక్‌ను వినియోగించడం లేదు. దీనిపై సిబ్బందిని ప్రశ్నించగా, బయోమెట్రిక్ వినియోగిస్తున్నప్పటికీ మాన్యువల్‌గానే చెల్లింపులు చేస్తున్నామని నిస్సిగ్గుగా జవాబిస్తున్నారు. కొందరి కార్మికుల వేలి ముద్రలు సరిగా నమోదు కావడం లేదని, అందు వల్లనే మాన్యువల్‌గా తాము చెల్లింపులు చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు. కార్మికుల చెల్లింపుల విషయంలో భారీ కుంభకోణం జరుగుతోందంటూ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఇటీవల విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయగా, అధికారులు దాడులు నిర్వహించి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అయినా మునిసిపల్ అధికారుల తీరు మారలేదు. వేలి ముద్రలు నమోదు కావడం లేదన్న కారణం చూపుతూ పాత పద్ధతినే అనుసరిసున్నారు. వేలి ముద్రలు పడకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పాత విధానం కొనసాగించడంపై ఇటు ప్రజలు, అటు కౌన్సిలర్లు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



నందిగామ మునిసిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న బయోమెట్రిక్

ఆంధ్రజ్యోతి
నందిగామ
5
కృష్ణా ● మంగళవారం 1 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నిన్నుకోరి
విజయ : గౌతమ్‌నంద
మయూరి : ఫిదా

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ : వాసుకీ
శ్రీనివాస ఏసీ : ఫిదా

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	30 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	30 వరకు	275238	9848824365

గంపెడాశతో రైతులు

●భూముల రికార్డుల తప్పుల సవరణ జరిగేనా ● రైతుల సేవలో రెవెన్యూ శాఖ నేటి నుంచి

(కంచికచర్ల)

నేటి నుంచి ప్రారంభం కానున్న రెవెన్యూ గ్రామ సభల్లో పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయన్న ఆశతో రైతులు ఉన్నారు. ప్రభుత్వం రెండు సార్లు నిర్వహించిన మీ ఇంటికి - మీ భూమిలో సమస్యలు పెద్దగా పరిష్కారం కాలేదు. ఆన్‌లైన్ ఆర్ఓఆర్, వన్‌బీలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ రైతులకు సక్రమంగా అంద చేయలేదు. అప్పట్లో రైతుల ఆర్జీలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి మిగతా వాటిని పక్కన పడేశారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీ కాంతం రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇంతకు ముందు రెండు దఫాలు జరిగిన మీ ఇంటికి - మీభూమి కార్యక్రమంలో ఇంకనూ పరిష్కారం కాకుండ పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ రైతుల సేవలో రెవెన్యూ శాఖ పేరుతో కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం మన జిల్లాలో మాత్రమే జరగనున్నది. రైతుల భూముల వివరాలు పూర్తి స్థాయిలో వెబ్ ల్యాండులో నమోదు కానం దున ఎదరువుతున్న ఇబ్బందులను పరిష్కరించటం దీని ముఖ్య ఉద్దేశ్యం. అన్ని రకాల భూ సమస్య లను ఈ గ్రామ సభల్లో పరిష్కరించటమే కాకుండ భూమి వివరాలను ఆధార్ నెంబర్లతో అనుసంధానం చేయనున్నారు. వెబ్ ల్యాండ్‌లోని తప్పుల సవరణ కోసం ఒకటికి నాలుగు సార్లు రెవె న్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. రైతులు ముందుగా వెబ్ ల్యాండ్‌లో తమ భూమి వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి. ఒకవేళ తప్పులు ఉన్నట్లయితే సవరణల కోసం గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలి. ప్రతి దరఖాస్తుకు అధికారులు రశీదు అందజేస్తారు. తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తారు. తప్పులు లేనట్లయితే అధికారుల నుంచి ఆన్‌లైన్ ఆర్ఓఆర్, వన్‌బీలు తీ సుకోవాలి. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం మంచి దైనప్పటికీ ఎంత వరకు రైతులకు ఉపయోగ పడుతుందో, అధికా రులు ఏమేరకు సహకరిస్తారో అర్థం కావటం లేదు. కొంతమంది రెవెన్యూ అధికా రులు చెపుతున్నట్టుగా గ్రామ సభల్లో సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు. పొలం సరిహద్దులు తేడా ఉన్న, విస్తీర్ణం తగ్గినా గ్రామ సభల్లో అర్జీ ఇస్తే ఉపయోగం లేదు. సర్వే కోసం తప్పనిసరిగా మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేయా ల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉంది. ఎప్పటి నుంచో సర్వే దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ, వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని రైతుల పేర్లు నమోదుకు, ఇంటి పేరు లేదా రైతు పేరులో దొర్లిన తప్పులను సరిచేసేందుకు ఆర్జీలు ఇచ్చిన వెంటనే పరిష్కారం కావు. మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని అధికారులు చెపుతున్నారు. కాగా ఈ గ్రామ సభలకు రెవెన్యూ అధికారులతో పాటుగా అటవీ, పంచాయతీరాజ్, వక్ఫ్‌బోర్డు, దేవాదాయ ధర్మాదాయ శాఖల అధికా రులు హాజరు కావాల్సి ఉంది. సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు.

పరిటాలలో నేడు

కంచికచర్లరూరల్ : కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో మంగళవారం ఉదయం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ప్రారంభమవుతుందని తహసీల్దార్ విజయకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ జరుగుతుందని, వ్యవసాయ భూములకు సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రైతులు అర్జీలు అందజేయాల్సిందిగా ఆయన కోరారు.

వీరులపాడు మండలంలో షెడ్యూల్ ఇలా..

వీరులపాడు : ఆగస్టు ఒకటో తేదీ నుండి 24వ తేదీ వరకు మండలంలో మీ ఇంటికి మీ భూమి నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాజకుమారి సోమవారం తెలిపారు. ఒకటో తేదీన జమ్మవరం, రెండో తేదీప బోడవాడ, గోకరాజుపల్లి, మూడున నందలూరు, తాటిగుమ్మి, నాల్గవతేదీ వెల్లంకి, లక్ష్మీపురం, ఐదున దాచవరం, కొణతాలపల్లి, 8న పల్లెంపల్లి, వీరులపాడు, 9న వి.అన్నవరం, దొడ్డదేవరపాడు, 10న జయంతి, 11న పెద్దాపురం, 16న అల్లూరు, 17న గూడెం మాధవరం, 18న జుజ్జూరు, రంగారావు, 19న చెన్నారావుపాల్లెం, తిమ్మాపురం, 22న నరసింహారావుపాలం, జగన్నాథపురం, 23న చట్టన్నవరం, 24న చౌటపల్లి, గ్రామాల్లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. భూ రికార్డుల సమస్యలుంటే గ్రామసభలో పరిష్కరించుకోవచ్చునన్నారు.

మీ కోసంలో 63 అర్జీలు



అర్జీలు అందజేస్తున్న ప్రజలు

కంచికచర్ల :కంచికచర్లలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో మొత్తం 63 ఆర్జీలు వచ్చాయని ఎంపీడీవో వైపీ రెడ్డి చెప్పారు. పక్కాగృహాల కోసం తొమ్మిది, నివేశన స్థలాల కోసం ఎనిమిది, రేషన్ కార్డుల కోసం ఎనిమిది, జాతీయ కుటుంబ సంక్షేమ పథకం కోసం 26, పింఛన్ల కోసం 12 ఆర్జీలు అందాయి.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	31	31
వంగ	30	30
బెండ	18	18
పచ్చిమిర్చి	29	29
బజ్జీ మిర్చి	17	16
కాకర	20	20
బీర	16	11
కాలిఫ్లవర్	14	13
క్యాబేజి	16	16
క్యారెట్	51	50
దొండ	20	20
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	16	16
గోరు చిక్కుళ్లు	25	25
దోస	17	17
సొరకాయ	14	14
అరటికాయ	8	8
చామ దుంప	26	26
మునగకాయ	6	4
కంద	25	26
బీట్‌రూట్	26	24
కీరదోస	26	28
బీన్స్	56	60
కాప్సికం	46	46
చిలకడ దుంప	22	22

దళితవాడలో పారిశుధ్య చర్యలు



వీరులపాడు : గ్రామంలో సాగునీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నరసింహారావు పేర్కొన్నారు. 'దళితవాడ లో దుర్గంధం - కలుషిత నీరు' అని ప్రచురితమైన కథనానికి అర్‌డబ్ల్యుఎస్ పంచాయతీ అధికారులు స్పందించారు. డ్రైనేజీలోని పైప్‌లైన్‌లను తక్షణమే తొల గించారు. నీరు కలుషితమయ్యే ప్రాంతాలలో ప్రజల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైప్‌లైన్‌లను పక్కకు మార్చి కనెక్షన్ ఇస్తామన్నారు. గ్రామంలో శానిటేషన్‌పై పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్ చర్యలు చేపట్టారు. వీధులలో బ్లీచింగ్ చల్లించారు. దోమల నివారణకు మంగళవారం ఎబేట్ మందు పిచకారి చేయించనున్నట్లు తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



తుర్లపాడులో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

చందర్లపాడు : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తుర్లపాడు, చింతలపాడు గ్రామాల్లో పలు సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు,, జడ్‌పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, సర్పంచ్‌లు, తుంగం శ్రీనివాసరావు, దాసరి నరసమ్మ, సొసైటి అధ్యక్షుడు బొందలపాటి లింగయ్య, డీసీ చైర్మన్ వెంకట్రావు, మాజీ ఎంపీపీ బొందలపాటి రామకృష్ణ, జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షుడు దాసరి ఏసుప్రభు తదితరులు పాల్గొన్నారు.



ఐడీసీ డీఈ జగదీష్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

ఎత్తిపోతలకు సప్లయి చానల్ నిర్మించాలి

నందిగామ : చందర్లపాడు, కంచికచర్ల మండలాల్లోని ఎత్తిపోతల పథకాలకు సప్లై చానల్ నిర్మించి నీటిని అందించాలని రైతు సంఘం నాయకులు ఐడీసీ అధికారులను కోరారు. రైతు సంఘం నాయకుడు పి.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు ఐడీసీ డీఈ జగదీష్‌కు వినతి పత్రం అందజేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ఎత్తిపోతల పథకాలకు నీరందడం లేదని, ప్రభుత్వం స్పందించి సప్లై చానళ్ల ద్వారా నీటిని అందించాలని కోరారు. సీపీఎం నాయకుల సయ్యద్ ఖాశీం, కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పశుగ్రాసం కోతను ప్రారంభించిన అయ్యప్ప స్వామి ఆలయ పాలకవర్గ సభ్యులు

ముక్కోటి దేవతలకు ప్రతిరూపం గోవు

నందిగామరూరల్ : ముక్కోటి దేవతలకు ప్రతిరూపమైన గోవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీకరం కల్యాణ మండలం అధినేత బోడేపూడి వంశీకృష్ణ చెప్పారు. రామలింగేశ్వరనగర్ అయ్యప్పస్వామి దేవాలయం ప్రాం గణంలో గోశాల గోవులకు పశుగ్రాసం అందిం చేందుకు ఆయన నడుంబిగించారు. ఐదు ఎకరాల పొలం కౌలుకు తీసుకుని ప్రత్యేకంగా పశుగ్రాసం పెంచుతున్నారు. సోమవారం అర్చకులు పూజలు నిర్వహించి, పశు గ్రాసం కటింగ్ ప్రారంభించారు. ఆలయ చైర్మన్ శాఖమూరి వంశీ, పాలకవర్గ సభ్యులు గజేంద్ర, ముక్కపాటి నాగయ్య, చిరుమామిళ్ల నారాయణ, కనగాల విజయకుమార్, కృష్ణమూర్తి, చిన్నబ్బాయి పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగులకు కంటి వైద్య పరీక్షలు

పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలి

నందిగామ : పీఆర్‌సీ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకుడు నీరుకొండ నరసింహారావు డిమాండ్ చేశారు ఎస్‌టీయూ భవన్‌లో సోమవారం జరిగిన విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పది నెలల పీఆర్‌సీని, కేంద్ర ప్రభుత్వంతో సమానంగా రెండు విడతల కరు వు భత్యాన్ని తక్షణమే విడుదల చేయాలని కోరారు. మండల కేంద్రాలలో ఉండే విశ్రాంత ఉద్యోగులకు కార్యాలయాల నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. అకీర నేత్ర వైద్యశాల వైద్యులు విశ్రాంత ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. నాయకులు షేక్ మౌలాలీ సాహెబ్, అప్పారావు, సుదర్శనం, కనకరత్నం, కోటయ్య పాల్గొన్నారు.

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) ఫైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింద వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \le 1\ ^0F$ డి) $1^0C \ge 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2 x 10^3 డి) 4.186 x 10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. ఫైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైక్రో మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$


20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టీమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సొ మీటర్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) 0°C బి) 32°C సి) -40°C డి) 40°F

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) 0°C బి) 273°C సి) -273°C డి) 546°C

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) వికిరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) పారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) పారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

నోటిఫికేషన్స్

బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రిషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

సినిమాలు

కమల	: గౌతమ్ నంద
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,700 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,320 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,800 (కేజీ)

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు

జగ్గయ్యపేట: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చంద్రశేఖర్, సీఐ వీవీవీఎల్ నాయుడు, ఎంపీడీఓ నారాయణరాజులు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లను హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వారితో సమావేశం నిర్వహించారు. జగ్గయ్యపేట ఇసుకరీచ్‌ల నుంచి తెలంగాణా రాష్ట్రానికి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని, ఇసుక అక్రమ రవాణాలో పట్టుబడితే పీడీ యాక్టు పెడతామని, భారీ జరిమానాలు ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ రీచ్‌లపై నిఘా నిత్యం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరరావు, డీటీ కొండలరావులు పాల్గొన్నారు.

గోశాల షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



తిరుపతమ్మ దేవస్థాన గోశాలలో సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న రెండు షెడ్ల నిర్మాణానికి ఈవో ఎం రఘునాథ్, చైర్మన్ కర్ల వెంకట నారాయణలు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కోడే వెంకటేశ్వర్లు, పెనుగొండ కోటేశ్వరరావు, డీఈ రమా, ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు. -పెనుగంచిప్రోలు

'మీ-కోసం'లో ఎనిమిది అర్జీలు

వత్సవాయి: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ-కోసం సదస్సులో ఎనిమిది అర్జీలు అందినట్లు ఎమ్పీడీవో జయచంద్ర తెలిపారు. రేషన్‌కార్డు ఒకటి, వృద్ధులు ఒకటి, వితంతువులు ఒకటి, గృహాల కోసం ఒకటితోపాటు మరో మూడు సమస్యలపై అర్జీలు అందాయని తెలిపారు. సదస్సులో తహసీల్దార్ ప్రసాదరావు, ఎంఈవో నాగరాజు హౌసింగ్ ఏఈ అప్పారావు, ఏవో కిరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైర్మన్ రాజీనామాపై కౌన్సిల్ సమావేశం

కమిషనర్ వెంకటరమణ

జగ్గయ్యపేట: మునిసిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు రాజీనామాపై మునిసిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని కమిషనర్ పీ.వెంకట రమణ చెప్పారు. సోమవారం చైర్మన్ రాజీనామా విషయమై ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ చైర్మన్ రాజీనామా పత్రం అందజేశారని, ఈ అంశాన్ని కౌన్సిల్ సమావేశంలో పెట్టి ఆమోదం పొందాల్సి ఉందని తెలిపారు. రెండు, మూడు రోజుల్లో అందరితో చర్చించి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

పులిసేరికుంట కళింగ రోడ్డు పనులు ప్రారంభం

ఆగిరిపల్లి : చిన్నాగిరిపల్లి నుంచి పులిసేరికుంట కళింగకు వెళ్ళే రోడు పనులను గ్రామ సర్పంచ్ బడుగు సమాధానం భూమి పూజ చేసి పనులను లాంచనంగా ప్రారంభించారు. కిలో మీటరు పొడవున గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి ప్రత్యేక గ్రాంటు, ఎన్ఆర్ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంటుతో కలిపి ఈ పనులను చేపట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొండా మం గయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పలగాని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీర్ల అడివియ్య, చిన్నాగిరిపల్లి ఉపసర్పంచ్ మేడేపూడి రవి, టీడీపీ నాయకులు చిన్ని వెంకటేశ్వరరావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరం

విస్సన్నపేట : ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరమని ఎంఈవో వెంకటరత్నం అన్నారు. విస్సన్నపేట మెయిన్ స్కూల్లోని భవిత సెంటర్లో సోమవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. 16మంది దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేశారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను జయప్రదం చేయాలి



ఆగస్టు ఒకటవ తేదీ నుంచి నిర్వహించనున్న టీకా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర వైద్యాధికారి ఎన్. అనిల్‌కుమార్, చైర్మన్ మంచు రమేష్‌బాబుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కె నాగిరెడ్డి, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. -పెనుగంచిప్రోలు

జీఎస్టీ ఫార్మట్ బిల్లులు లేకుంటే జరిమానా

జగ్గయ్యపేట: జీఎస్టీ రిజిస్టర్ డీలర్లు తప్పనిసరిగా జీఎస్టీ ఫార్మట్‌లను బిల్‌బుక్‌లను అందుబాటులో ఉంచుకోవాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తాడేపల్లి సోమేశ్వరరావు, తుమ్మేపల్లి నరేంద్రరావు, మానేపల్లి నాగ బ్రహ్మంలు చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తనిఖీకి వచ్చిన సమయంలో పాత వ్యాట్ డీలర్లు, టీవోటీ డీలర్లు జీఎస్టీ ఫార్మట్ బిల్లులు చూపకపోతే రూ.10వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వారు తెలిపారు. జీఎస్టీ రిజిస్టర్ డీలర్లు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, జీఎస్టీ అమలును వేగవంతం చేసిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యాపారులకు ఏమైన సందేహాలు ఉంటే చాంబర్‌ను సంప్రదించవచ్చని కోరారు.

గ్రామసభలు నేటినుంచి

జగ్గయ్యపేటరూరల్: రైతుసేవ రెవెన్యూ శాఖ గ్రామసభలను మంగళవారం నుంచి మండలంలో మొదలు పెడుతున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఉదయం వేదాద్రి గ్రామంలో గ్రామసభలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నూజివీడు టౌన్ : అనారోగ్య బాధితునకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2లక్షలు మంజూరు అయ్యింది. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఈ మొత్తాన్ని సోమవారం లబ్ధిదారునికి అందజేశారు. నూజివీడు పట్టణానికి చెందిన మందపాటి తిరుపతయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.2లక్షలు మంజూరు కాగా, చెక్కును లాంఛనంగా అందించారు. నూజివీడు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తలపంటి రాజశేఖర్,ర గొల్లపల్లి ఎంపీటీసీ యలవర్తి ప్రభాకర్ రావు, మెర్సపూడి పీఏసీఎస్ అధ్యక్షులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక నేటి నుంచి

ముసునూరు : ప్రజాసాధికా సర్వే ప్రకారం గృహాల్లేని లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళ వారం నుండి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీ డీవో కె.పార్థసారథి తెలిపారు. మంగళవారం గుళ్ళ ్పాడి, వలసపల్లి, 2న లోపూడి, చింతలవల్లి, 3న చెక్కపల్లి, కాట్రేనిపాడు, 4న కాట్రేనిపాడు, 5న ము సునూరు, కొర్లకుంట పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. అదికారులందరూ ఈ గ్రామసభలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆ యన కోరారు.

స్వాభిమాన్ సర్వే వేగవంతం చేయాలి

ముసునూరు : స్వాభిమాన్ సర్వే ద్వారా సమగ్ర మరుగు దొడ్ల జాబితాను త్వరితగతిన తయారు చేయాలని ఎంపీడీవో కె.పార్థసారథి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెలుగుసిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాభిమాన్‌సర్వేను వేగ వంతం చేసి అర్హుల జాబితాను తయారు చేయాలని సూచిం చారు. ఇప్పటివరకు 3,427 మరుగుదొడ్ల నిర్మాణాల మంజూ రుకు అనుమతులు రాగా 2,122 మరుగుదొడ్ల పూర్తి చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను సద్వినియో గం చేసుకుని మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు.

'మీ భూమి మీ ఇంటికి' నేడు

ముసునూరు : రైతుల పంట భూములకు సంబంధించి రికార్డుల్లోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి మీభూమి గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.వి. సీతారామ్ అన్నారు.

ఎస్జీఎస్ ఆంగ్లశాఖాధ్యక్షులకు ఘన వీడ్కోలు



వెంకటరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఎస్జీఎస్ కళాశాల అధ్యాపకులు

జగ్గయ్యపేట: ఎస్జీఎస్ కళాశాల ఆంగ్లశాఖాధ్యక్షుడు, నాక్ కో ఆర్డినేటర్ ఎస్.వెంకటరెడ్డి పదవీ విరమణ సందర్భంగా సోమవారం కళాశాల ఇండోర్ స్టేడియంలో ఘన సన్మానం జరిగింది. కళాశాల అధ్యాపక వర్గం, పాలకవర్గం, అధ్యాపకేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని కళాశాల అభ్యున్నతికి, విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు వెంకటరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కళాశాల చైర్మన్ సతీమణి విమలాభాను, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యశెట్టి, ఏవో కె.సత్యనారాయణ, జీడీపీ ప్రసాద్, మన్నె స్వామి, రెవరెంట్ ప్రభుదాస్, కళాశాల సెక్రటరీ కలవకుంట్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

● విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కల్యాణం బాస్కర ప్రసాద్ అన్నారు. సోమవారం మల్కాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన కొత్తపల్లి కోటేశ్వరరావు దంపతులను హెచ్ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బాబూరావు, సరోజ, నాగేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు. - జగ్గయ్యపేటరూరల్



గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 1వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 1వ తేదీ వరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - ఫిదా
తిరుమల -గౌతమ్‌నంద
సత్యనారాయణ - వాసుకి
మినీసత్యనారాయణ -మాయామాల్

అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిల్ ఆగ్రహం

మౌలిక సదుపాయాల కల్పనపై ఒక్కటైన అధికార, ప్రతిపక్షాలు

● ఎల్‌ఈడీల నిర్వహణపై అసంతృప్తి ●కాంట్రాక్టర్ నుంచి సొమ్ము రాబట్టాలని సూచన



నూజివీడు టౌన్ : ప్రజా సమస్యలపై అధికార, ప్రతిపక్షాలు ఒక్కటై అధికారులపై విమర్శనాస్త్రాలు సంధించాయి. చైర్‌పర్సన్ బసవా రేవతి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని సోమవారం పురపాలక సమావేశ మందిరంలో నిర్వహించారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారంలో అధికా రుల తీరుపై కౌన్సిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పట్టణంలో ఎల్‌ఈడి లైట్ల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలను కాంట్రాక్టర్‌కు అప్పగించగా, నామ మాత్రంగానే పనులు నిర్వహిస్తున్నాడని, మొత్తం బాధ్యత అంతా మున్సిపాల్టీపైనే వదిలేస్తున్నా డంటూ మున్సిపల్ డీఈ పి.పోలీస్‌ను కౌన్సిల్ నిలదీసింది. దీనిపై కౌన్సిల్ నిర్ణయం మేరకు నడుచుకుంటానంటూ మున్సిపల్ డీఈ వివరణ ఇవ్వబోగా కాంట్రాక్ట్ సమయం ముగిసేదాకా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి, నెపాన్ని కౌన్సిల్‌పై నెట్టి వేయటం సరికాదన్నారు. కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలంటూ కౌన్సిలర్లు పట్టుబట్టారు. చివరికి సంవత్సర కాలంగా ఎల్‌ఈడీ లైట్ల నిర్వహణకు చెల్లించిన మున్సిపల్ సిబ్బంది జీతభత్యాలను కాంట్రాక్టర్ నుండి వసూలు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. పందుల సంచారాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పందుల పెంపకందారులు తమను బెదిరిస్తున్నారంటూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చాడు. విధి నిర్వహణకు అడ్డతగులుతున్న వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా తప్పులను కప్పిపుచ్చుకో వద్దంటూ కౌన్సిలర్ సురేష్, అశోక్, ఇందుపల్లి సత్యప్రకాష్, పాదం సత్యనారాయణ తదితరులు తీవ్రంగా ఆక్షేపించారు.

రెండు సార్లు నమోదైన పన్ను రద్దు

సాంకేతిక లోపం కారణంగా రెండు సార్లు వినియోగదారులపై భారం పడిన పన్నును రద్దు చేయాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. మొత్తం 180 మందిపై విధించిన ఇంటిపన్ను, అపరాధ వడ్డీ కలిపి రూ.57 లక్షలు, ఖాళీ భూమి పన్ను 39మందికి సంబంధించి రూ.5.2 లక్షలు, 281 మందిపై విధించిన రూ.11లక్షల నీటిపన్ను రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానించింది.

అంగన్‌వాడీల నిర్మాణం వేగవంతం చేయాలి

ముసునూరు : అంగన్‌వాడీభవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని ఈవోపీఆర్డి పి.శంకర్‌రావు అన్నారు. కాట్రేనిపాడుతో పాటు పలుగ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. మండలంలో పది నూతన అంగన్‌వాడీ భవనాలు నిర్మించటం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ పథకం నిధులు రూ.5లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో కలిపి ఒక్కొక్క భవనం రూ.7లక్షల నిధులతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలిన భవననిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. నాణ్యతా ప్రమాణాలతో భవనాలను నిర్మించాలని వీటిలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా బిల్లు లు నిలిపివేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మజీదాబేగం, దుర్గాభవానీ, పంచాయతీరాజ్‌ఏఈ కృష్ణారావు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ బడుగు సమాధానం

పులిసేరికుంటకళింగ రోడ్డు పనులు ప్రారంభం

ఆగిరిపల్లి : చిన్నాగిరిపల్లి నుంచి పులిసేరికుంట కళింగకు వెళ్ళే రోడు పనులను గ్రామ సర్పంచ్ బడుగు సమాధానం భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. కిలో మీటరు పొడవున గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి ప్రత్యేక గ్రాంటు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంటుతో కలిపి ఈ పనులను చేపట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొండా మం గయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పలగాని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీర్ల అడివియ్య, చిన్నాగిరిపల్లి ఉపసర్పంచ్ మేడేపూడి రవి, టీడీపీ నాయకులు చిన్ని వెంకటేశ్వరరావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


నూజివీడు టౌన్ : అనారోగ్య బాధితునకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2లక్షలు మంజూరు అయ్యింది. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఈ మొత్తాన్ని సోమవారం లబ్ధిదారునికి అందజేశారు. నూజివీడు పట్టణానికి చెందిన మందపాటి తిరుపతయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.2లక్షలు మంజూరు కాగా, చెక్కును లాంఛనంగా అందించారు. నూజివీడు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తలపంటి రాజశేఖర్,ర గొల్లపల్లి ఎంపీటీసీ యలవర్తి ప్రభాకర్ రావు, మొర్సపూడి పీఏసీఎస్ అధ్యక్షులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎం.ఆర్.వ్యాక్సిన్‌పై అవగాహన

ఆగిరిపల్లి : ఎం.ఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం ఆగిరిపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, జడ్పీ పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు విధిగా ఎం.ఆర్ వ్యాక్సిన్ వేయించి తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా నివారించాలని నినదించారు. మంగళవారం నుంచి ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు చెప్పారు. ఆసుపత్రి హెచ్‌ఎస్ ఇంటి శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ...



బయోమెట్రిక్ నమోదు 40శాతమే

ఆర్.ఎస్.వి.ప్రసాద్, మండల విద్యాశాఖాధికారి, నూజివీడు

(నూజివీడు రూరల్)

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యులు బయోమెట్రిక్ అమలు ఎలా ఉంది?

జ: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అటెండెన్స్ కోసం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశౌ ఎట్టాం. కొన్ని గ్రామాల్లో సర్వర్ పనిచేయక సిగ్నల్ అందటం లేదు. 40శాతం మాత్రమే బయోమెట్రిక్ పని చేస్తోంది. సిగ్నల్ వున్న నెట్‌వర్క్ సిమ్‌లను అందిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రశ్న : కొన్నిపాఠశాలలకు ఇంకా పాఠ్యపుస్తకాలు అందలేదని ఆరోపణలు వున్నాయి?

జ: మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు మొత్తం 44,500 పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. రెండు విడతల్లో 38 వేల పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశాం. మరో 6,500 పాఠ్య పుస్తకా లు వచ్చాయి. రెండురోజుల్లో పుస్తకాల పంపిణీ పూర్తి అవుతుంది.

ప్రశ్న : కొన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన జరగాల్సి ఉంది? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

జ: మండలంలోని 52 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. తాగు నీరు అవసరాలు తీర్చేందుకు పంచాయతీ ట్యాప్‌లను ఏర్పాటు చేస్తున్నాం. సుమారు 30 పాఠశాలల్లో వంటషెడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. ఐదు షెడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి.



టిష్యూకల్చర్ సబ్సిడీపై ఆర్డీవోకి విజ్ఞాపన అందిస్తున్న చెక్కపల్లి రైతులు

టిష్యూకల్చర్ సబ్సిడీ ఎత్తివేయడం సరికాదు

ఆర్డీవోకు ముసునూరు రైతుల వేడికోలు

నూజివీడు : ఉద్యానవనశాఖ పరిధిలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు అసలు సబ్సిడీనే ఎత్తి వేయడం సన్న, చిన్న కారు రైతులను దెబ్బతీయటమేనని ముసునూరు మండలానికి చెందిన పలువురు రైతులు నూజివీడు ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు.

సోమవారం మీకోసం కార్యక్రమంలో మొత్తం ఆరు అర్జీలు దాఖలు అయ్యాయి. ముసునూరు మండలంలో ఉద్యానవనశాఖ పరిధిలో టిష్యూకల్చర్ అరటి సబ్సిడీలో చోటు చేసుకున్న అక్రమాలపై చెక్కపల్లి రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా నూజివీడు వెలమపేటకు చెందిన ఎదురేసి నాగేశ్వరమ్మ, నూజివీడు ఆర్.ఎస్.నంబర్ 343-5లో తనకు గల 75 సెంట్ల భూమిని రెవెన్యూరి కార్డుల్లో 30 సెంట్లుగా నమోదైందని, తప్పును సరిచేయాల్సిందిగా ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు. నూజివీడు మండలం హనుమంతులగూడెంకు చెందిన యంట్రపాటి ఏసేబు, తనకు గల 50 సెంట్ల భూమిని అదేగ్రామానికి చెందిన గద్దల వెంకటరత్నం దొంగతనంగా రిజిష్టర్ చేయిం చుకుని ఆక్రమించాడని, ఆక్రమణలు తొలగిం చి తనకు న్యాయం చేయాలని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో ఎం.ఎస్.బాలయోగి, ఈఈ వి.ఎస్. సత్యనారాయణ, వ్యవసాయశాఖ డీడీ డి.ఎన్.ఎఫ్ విజయ్ కుమారి, హార్టికల్చర్ ఏ.డి కె.అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మీకోసంలో 25 అర్జీలు

ముసునూరు : మీకోసంలో 25 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో కె.పార్థసారధి, తహసీల్దార్ కె.బి.సీతారామ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి రెండు అర్జీలు, వృద్ధాప్య పింఛన్‌కు 13 అర్జీలు, వితంతు పింఛన్‌కు రెండు అర్జీలు, తహసీల్దార్ కార్యాలయంలో రమణ కృపేట గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు పోరంబోకు భూమికి పట్టాలు ఇవ్వాలనికోరుతూ మూడు అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు.

విస్సన్నపేటలో....

మీకోసం కార్యక్రమానికి సోమవారం 43 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జి.రాణి తెలిపారు. నివాస స్థలాలు కోరుతూ 12 దరఖాస్తులు, రేషన్ కార్డుల కోసం 8, ప్రభుత్వ గృహాలు కోరుతూ 8, పింఛన్ల కోసం 13, మరుగుదొడ్డి నిర్మాణం కోరుతూ ఒకటి దరఖాస్తులు వచ్చాయన్నారు.

వచ్చే జన్మభూమిలో ఇళ్ల స్థలాలు

చాట్రాయి : వచ్చే జన్మభూమిలో అర్హతగల పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు చెప్పారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆయన సోమవారం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు తగిన సూచనలు చేశారు. కొందరు పేదలు ఇళ్ళస్థలాలు ఇప్పించాలని ముద్దరబోయినను కోరారు. మండలంలో భూసేకరణ జరిగి నిరుపయోగంగా స్థలాలు లేఅవుట్ చేసి అర్హత కలిగిన పేదలను గుర్తించాలని తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగంకు ముద్దరబోయిన సూచించారు. దమ్ముచక్రాల ట్రాక్టర్లకు పట్టాలు వున్నా అధికారులు పట్టుకుంటున్నారని, దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరుగొలనుపేట రైతు పుచ్చకాయల సత్యనారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయలతో వేసిన రోడ్లు దమ్ము చక్రాల వల్ల కొన్ని నెలలకే నాశనమవుతున్నాయని, మన రోడ్లను మనమే కాపాడుకోవాలని హితవుపలికారు. చింతలపూడి ఎత్తిపోతల పొడిగింపు పథకం పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయని కొందరు రైతులు ప్రశ్నించారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభించి, 2018 ఖరీఫ్ నాటికి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు అనుసంధానం చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకం వినియోగంలోకి వస్తే 2.10 లక్షల ఎకరాలు సస్యశ్యామలమవుతుందన్నారు. ఈ కాలువకు కొన్ని చోట్ల లింకులు ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని అన్నిగ్రామాలకు సాగునీరు అందిస్తామన్నారు. మండలంలో 14 గ్రామాలకు 92 సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.4.60 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. జడ్పీ రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని పీఆర్ ఏఈ వెంకటకృష్ణను ముద్దరబోయిన కోరారు. ఎమ్డీవో లలిత కుమారి, తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం, మండల టీడీపీ అధ్యక్షప్రధాన కార్యదర్శులు బొట్టు రామచంద్రరావు, పలగాని దుర్గారావు, టీడీపీ నాయకులు మరిడి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.




చాట్రాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ముద్దరబోయిన



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ముద్దరబోయిన

మండలంలో నలుగురికి సీఎం సాయం

చాట్రాయి : మండలంలోని నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం అందింది. పోలవరం గ్రామానికి చెందిన సత్తెనపల్లిసుధకి రూ.15వేలు, తాళ్ళూరి మారేశ్వరరావుకు రూ.80వేలు, మర్లపాలెం గ్రామానికి చెందిన దానికొండ రామారావుకు రూ.50వేలు, ఓబిళ్ళనేని సుభాష్ చంద్రబోస్‌కు రూ.15వేలు సీఎం సహాయనిధి చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అందజేశారు. ఎమ్డీవో లలిత కుమారి, తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం, జిల్లా టీడీపీ కార్యదర్శి అబీద్ హుసేన్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు భద్రునాయక్, టీడీపీ నాయకులు కందుల కృష్ణ, అత్తునూరి శ్రీనివాసరావు, చాగంటి నరసింహారావు, కోట జోషి, కొత్తపల్లి రామదాసు, చల్లగుళ్ళ రాజారత్నం, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చాట్రాయిలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

చాట్రాయి: చాట్రాయి,-చనుబండ జడ్పీ ఉన్న పాఠశాలలు, చనుబండ మెయిన్ ఎలిమెంటరీ పాఠశాలలో పని చేసిన బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం ఆయా పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, గ్రామాల ప్రముఖులు సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. చాట్రాయి హైస్కూల్లో హెచ్‌ఎమ్ లక్ష్మీ సుజాత, పీడీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అమరయ్య, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, సరస్వతి, మాధవిలను జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎమ్డీవో లలితకుమారి, తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగం, గ్రామప్రముఖుడు వీసం నరసింహారావు, సర్పంచ్ కోట జోషి ఘనంగా సన్మానించారు.

చనుబండ మెయిన్ ఎలి మెంటరీ పాఠశాలలో పనిచేసి సిగుడి పాడు స్కూల్‌కు బదిలీ అయిన కవితా కుమారిని హెచ్.ఎం.రత్తయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి వీడ్కోలు పలికారు. చనుబండ హైస్కూల్ నుండి బదిలీ అయిన ఎనిమిది మంది ఉపాధ్యాయులకు హెచ్‌ఎం చంద్రకుమార్, గ్రామప్రముఖులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

విస్సన్నపేటలో...

జిల్లాపరిషత్ హైస్కూల్ నుండి 19మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఉపాధ్యాయులు పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు అరుణ, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యా యురాలు కృష్ణకుమారితో సహ బదిలీ అయిన 19మంది ఉపాధ్యాయులను అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. రేషనలైజేషన్‌లో భాగంగా 11 ఉపాధ్యాయ పోస్టు తొలగించటం జరిగిందని తెలిపారు. పుట్రేల జిల్లాపరిషత్ హైస్కూల్ నుండి పదిమంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీ అయిన పది మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.



విస్సన్నపేట హైస్కూల్ నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు

పక్కా గృహాలకు లబ్ధిదారుల ఎంపిక నేటి నుంచి

ముసునూరు : ప్రజాసాధికా సర్వే ప్రకారం గృహాల్లేని లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళ వారం నుండి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీ డీవో కె.పార్థసారథి తెలిపారు. మంగళవారం గుళ్ళ‌పూడి, వలసపల్లి, 2న లోపూడి, చింతలవల్లి, 3న చెక్కపల్లి, కాట్రేనిపాడు, 4న కాట్రేనిపాడు, 5న ము సునూరు, కొర్లకుంట పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. అధికారు లందరూ ఈ గ్రామసభలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆ యన కోరారు.

బలివేలో మీ ఇంటికి మీ భూమి నేడు

ముసునూరు : రైతుల పంట భూముల కు సంబంధించి రికార్డుల్లోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి మీభూమి గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని తహసీల్దార్ కె.బి. సీతారామ్ అన్నారు. మంగళవారం బలివే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి 5 గంటల వరకు మీ ఇం టికి మీభూమి గ్రామసభ జరుగుతుందన్నారు. రైతులకు గ్రామ వీఆర్వో అందించిన 1బి కాపీల్లో సమస్యలు ఉంటే పరిష్కరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



ఫిజియోథెరపీ శిబిరంలో ఎంఈవో వెంకటరత్నం

ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరం

విస్సన్నపేట : ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరమని ఎంఈవో వెంకటరత్నం అన్నారు. విస్సన్నపేట మెయిన్ స్కూల్లోని భవిత సెంటర్లో సోమవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. 16మంది దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేశారు. ఉపాధ్యాయులు కె.ఝాన్సీ, ఎస్.కె షమీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కాసా రాష్ట్ర కోఆర్డినేటర్ వరకుమార్

పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలి

చాట్రాయి : చాట్రాయి కాసా కార్యాలయంలో సోమవారం తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏఎన్‌ఎం నీరజ మాట్లాడుతూ బిడ్డపుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు తాగిన పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. కాసా రాష్ట్ర కోఆర్డినేటర్ వరకుమార్ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో ప్రతి గ్రామంలో తమ సంస్థ గ్రామ స్థాయి సంఘాల లీడర్లు పాల్గొని సేవలు అందిస్తారని చెప్పారు. కాసా మండల కో-ఆర్డినేటర్ సంధ్యా నాని, కాసా సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపాడు మాజీ సర్పంచ్ సత్యనారాయణ మృతి



ముసునూరు : గుడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మందలపు సత్యనారాయణ (96) సోమవారం మృతి చెందారు. గుడిపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు మునసబు మందలపు వెంకటేశ్వరరావు తండ్రి సత్యనారాయణ 1958 నుంచి 1964 వరకు గ్రామ సర్పంచ్‌గా పని చేసి ఏటికాలువ నిర్మాణంలో కీలకపాత్ర పోషించడంతో పాటు గ్రామాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యురాలు చిలు కూరి వెంకటేశ్వరరావు, అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి రమేష్, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటనర్సమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు దేవినేని ఢలరామ్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గద్దె రఘుబాబు, టీడీపీ నాయకులు శ్యామలరావు, రాధాకృష్ణ, బొల్లినేని బుజ్జిలతో పాటు కాంగ్రెస్ నాయకులు వలసపల్లి రామచంద్రప్రసాద్ (రాముడు), మాదల వీర వెంకయ్య, వలసపల్లి సొసైటీ అధ్యక్షులు దేవినేని సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు సత్యనారాయణ భౌతికకయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వాభిమాన్ సర్వే వేగవంతం చేయాలి

ముసునూరు : స్వాభిమాన్ సర్వే ద్వారా సమగ్ర మరుగు దొడ్ల జాబితాను త్వరితగతిన తయారు చేయాలని ఎంపీడీవో కె.పార్థసారథి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెలుగుసిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాభిమాన్‌సర్వేను వేగవంతం చేసి అర్హుల జాబితాను తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను సద్వినియోగం చేసుకుని మరుగుదొడ్లు నిర్మాణాలను చేపట్టాలన్నారు.

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరీ/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కి.గ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2 x 10^3 డి) 4.186 x 10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం---------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1


12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైక్రో మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టీమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్ల మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర- మాయామాల్
న్యూప్యాలెస్ - దండుపాళ్యం-2
శ్రీకృష్ణ - గౌతమ్‌నంద
వెంకట్రామా - ఫిదా

వాడివేడిగా.. కౌన్సిల్ సమావేశం

● ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్
● అంతా ఒక్కటైన టీడీపీ కౌన్సిలర్లు



అధికార.. ప్రతిపక్ష సభ్యుల వాద ప్రతివాదనలు

తిరువూరు: సభలో అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని అధికారపక్షం... మహిళా కౌన్సిలర్‌ను అగౌరవపర్చారని ప్రతిపక్ష సభ్యుల వాదనలు, విమర్శలు, ప్రతి విమర్శలతో మున్సిపల్ సమావేశం ఆద్యంతం వాడివేడిగా జరిగింది. దీంతో సమావేశ మందిరం సభ్యుల వాగ్వాదాలతో దద్ధరిల్లింది. సోమవారం ఛైర్‌పర్సన్ మరకాల కృష్ణ కుమారి అధ్యక్షతన మున్సిపల్ సమావేశం జరిగింది. ప్రతి సమావేశంలో ప్రతిపక్ష వైసీపీ సభ్యులు పాలకవర్గంపై పలు అవినీతి ఆరోపణలు చేస్తున్నా అంతగా పట్టించుకోని టీడీపీ కౌన్సిలర్లు ఈ సమావేశంలో తొలిసారిగా ఒక్కటై ప్రతిపక్ష సభ్యులకు దీటుగా సమాధానం చెప్పారు. అధికార పక్ష సభ్యులు ఛైర్‌పర్సన్‌కు అండగా.. ప్రతిపక్ష సభ్యులతో తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చేశారు. అజెండాలో తొలి అంశం 12వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన 26 పనుల్లో కొన్నింటిని రద్దుచేసి మరొక ప్రాంతంలో పనులు చేపట్టే విషయంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదనలు చోటు చేసుకున్నాయి. ఎంపిక అయిన పనుల్ని రద్దుచేసే అధికారం కౌన్సిల్‌కు లేదని ప్రతిపక్ష సభ్యులు రామవరపు లక్ష్మణరావు, ఏరువ ప్రకాష్‌రెడ్డి, చిట్టిపోతుల లక్ష్మీనారాయణలు అభ్యంతరం వ్యక్తం చేయ్యడంతో కౌన్సిల్‌కు పనులు రద్దుచేసి తిరిగి అవసరం అయిన ప్రాంతాల్లో నిర్వహించే అధికారం ఉందని వైస్ ఛైర్మన్ సోమవరపు నరసింహారావు, షేక్ అబ్దుల్ హుస్సేన్‌లు వాదించారు. ఇదే సందర్భంలో మిడిమిడి జ్ఞానంతో సభ్యులు సూచనలు ఇస్తున్నారని వైసీపీ కౌన్సిలర్ లక్ష్మణరావు అనడంతో అధికార పార్టీ కౌన్సిలర్లు యండ్రాతి మాధవి, నాళ్ళా లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు గుడిమెట్ల మురళి, అబ్దుల్‌కరీమ్‌లు ప్రతిపక్ష సభ్యుల వ్యాక్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సభ్యులు తమతమ స్థానాలు విడిచి సభమధ్యలో వాదనకు దిగారు, ఇదే సందర్భంలో వైసీపీ మహిళ కౌన్సిలర్ నదియ పట్ల అధికారపార్టీ కోఆప్షన్ సభ్యుడు అమర్యాదగా మాట్లాడరాని ప్రతిపక్ష సభ్యులు వాదించడంతో కొంత సేపు గందరగోళం నెలకొంది. దీంతో కొద్దిసేపు సమావేశం వాయిదా వేశారు. తిరిగి సమావేశం ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు పాలకవర్గం అవినీతిపై చర్చకు పట్టుబట్టడంతో, పట్టణంలో కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేస్తుంటే ప్రతిపక్షంకు కనిపించటం లేదా అని టీడీపీ మహిళా కౌన్సిలర్లు ప్రశ్నించారు. ప్రతి సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించకుండా అడ్డపడుతుండటం, సమావేశం జరుగుతున్న సమయంలో పోడియం వద్దకు వచ్చి సభ సజావుగా జరగకుండా అడ్డుకుంటున్నారంటే ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి ప్రతిపక్షానికి చెందిన వైసీపీ ఫ్లోర్ లీడర్ రామవరపు లక్ష్మణరావు, గత్తం కస్తూరిబాయి, ఏరువ ప్రకాష్ రెడ్డి, చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, షేక్ నదియాలను మూడునెలలు కౌన్సిల్ సమావేశాలకు హాజరు కాకుండా సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. పలు అంశాలపై చర్చించే ధైర్యంలేకనే తమను అక్రమంగా సస్పెండ్ చేశారని, ఇది అధికార పాలకర్గం పతనానికి నాంది అని ప్రతిపక్ష సభ్యులు పేర్కొనడంతో పాటు దమ్ము, ధైర్యం ఉంటే పలు అంశాలపై చర్చకు రావలని వారు సవాల్ చేశారు. అనంతరం సమావేశపు అజెండాలోని పలు అంశాలు అమోదించారు. కమిషనర్ జి.రఘుకుమార్, మేనేజర్ మనోజ, శానిటరిఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసిన ఇన్‌చార్జి గీతోపదేశం

తిరువూరు: స్థానిక మున్సిపాలిటీలో టీడీపీ కౌన్సిలర్ల మధ్య నెలకొన్న విభేదాలను తొలగించి వారు ఒక్కటిగా ఉండేలా ఆ పార్టీ నియోజక వర్గం ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు చేసిన కృషి ఫలించింది. సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఎప్పుడు లేని విధంగా టీడీపీ కౌన్సిలర్లు ఒక్కతాటిపై ఉండి ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలను దీటుగా ఎదుర్కొనడంతో ప్రతిపక్ష సభ్యులు ఖంగుతిన్నారు. టీడీపీ సభ్యుల పాలన సాగుతున్న నాటినుంచి ప్రతి సమావేశంలోను ప్రతిపక్ష సభ్యులు ఛైర్‌పర్సన్, మిగిలిన టీడీపీ కౌన్సిలర్లపై ఆరోపణలు చేస్తున్న కొందరు టీడీపీ కౌన్సిలర్లు మాకెందుకులే అన్న చందంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండేవి. దీనిని సాకుగా తీసుకొని ప్రతిపక్ష సభ్యులు పాలకవర్గం సభ్యుల్ని అక్రమార్కులని, అవినీతి పరులని, రాజీనామా చేయండని తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తుండేవారు. మున్సిపల్ సమావేశంలో దేశం కౌన్సిలర్ల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు ఇటీవల టీడీపీ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించినట్లు తెలిసింది. సమావేశంలో ప్రతిపక్ష సభ్యుల్ని మీరు ఎందుకు నివారించలేక పోతున్నారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా అడ్డుకుంటుంటే మీరు ఏంచేస్తున్నారని కొందరు కౌన్సిలర్లను మందలించినట్లు సమాచారం, పార్టీకి నష్టందాయకంగా ప్రవర్తిస్తే చూస్తుఊరుకోమని, పార్టీనే తనకు ముఖ్యమని, భవిష్యత్‌లో అభివృద్ధికి ప్రతిపక్షాలు అటంకం కల్పిస్తుంటే వారిని నిలదీయాలన్న ఆయన గీతోపదేశంతో టీడీపీ కౌన్సిలర్లు ఒక్కతాటిపై మున్సిపల్ సమావేశంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొని విజయం సాధించటం గమనార్హం.

నష్టపరిహారం ఇప్పించండి

● ఏడీఏ కార్యాలయం వద్ద మిర్చి రైతుల ఆందోళన



ఏడీఏ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న మిర్చి రైతులు

తిరువూరు: నష్టపోయిన మిర్చి రైతుల్ని అదుకోవడంలో ప్రభుత్వం, అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆరోపిస్తూ మిర్చి రైతులు స్థానిక వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. తమకు న్యాయం జరిగేవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని భీష్మించారు. గంపలగూడెం మండలం పెనుగొలను, ఊటుకూరు, తదితర గ్రామాలకు చెందిన మిర్చి రైతులు గత వ్యవసాయ సీజన్‌లో పెనుగొలనులోని శ్రీఅభ యాంజనేయ నర్సరీ, శ్రీలక్ష్మీతిరుపతమ్మ నర్సరీల నుంచి నారు కొనుగోలు చేసి సాగుచేశారు. పంట పూర్తిగా పండకుండాపోయింది. రైతుల ఫిర్యాదు మేరకు వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు పంటల్ని పరిశీలించి నకిలీ మిర్చినారు వల్ల పంట పండకుండా పోయిందని తేల్చారు. కలెక్టర్ అధ్యక్షతన కాంపెన్‌జేషన్ కమిటీ ఎకరానికి రూ.91 వేల చొప్పున 87 మంది రైతులకు చెందిన 161.21 ఎకరాలకు రూ.2,13,39,070 చెల్లించాలని నిర్ణయించారు. తిరిగి సీజన్ వచ్చినా నేటికి నష్టపరిహారం అందక పోవడంతో గతంలో చేసిన అప్పులకు తోడు ఈ ఏడాది తిరిగి వ్యవసాయం సాగించేందుకు కనీస పెట్టుబడిలేని స్థితిలో రైతులు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏడీఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సమస్య కమిషనరేట్ పరిధిలో ఉందని.. కమిటీ సమావేశం అనంతరం రైతులకు న్యాయం జరుగుతుందని ఏడీఏ వెంకటేశ్వరరావు రైతులకు తెలిపారు. తొలుత జేడీఏ వచ్చేవరకు తాము ఆందోళన విరమించేది లేదని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, నిమ్మగడ్డ నర్సింహ తెలిపారు.

రైతుసంఘ నాయకులు, అధికారుల చర్చల అనంతరం గుంటూరు కమిషనరేట్ వద్ద ఆందోళన చేసేందుకు నిర్ణయించి ఆందోళన విరమించారు. రైతుసంఘం నాయకులు సానికొమ్మునాగేశ్వరరెడ్డి, గుళ్ళపల్లి వెంకటరత్నం, సిహెచ్,వీరారెడ్డి, భద్రం, ఆకుల రవి, ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు. రైతులు ఏఎస్సై లక్ష్మి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



మినీ వ్యాన్‌లో సొమ్మసిల్లి పడిపోయిన ఆవులు

నిబంధనలకు విరుద్ధంగా ఆవుల తరలింపు

తిరువూరు: నిబంధలనకు విరుద్ధంగా ఆవుల్ని తరలిస్తున్న మినీ వ్యాన్‌ను బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు సోమవారం బస్టాండ్ వద్ద నిలుపుదల చేశారు. స్థానిక పశువుల సంతలో ఖమ్మం జిల్లాకు చెందిన బానోతు సోమ్లా ఆవుల్ని అమ్మగా అదే జిల్లాకు చెందిన షాన్‌బాషా కొనుగోలు చేసినట్లు రహదారి పత్రంలో పేర్కొన్నారు. అయితే అయిదు ఆవుల్ని ఒక మినీవ్యాన్‌లో తరలిస్తుండగా బస్‌స్టాండ్ సెంటర్ వద్ద నిలుపుదల చేశారు. అప్పటికే మూడు ఆవులు సొమ్మసిల్లి వ్యాన్‌లోనే పడిఉన్నాయి. పశువుల సంత మంగళ, బుధవారాలు నిర్వహించేందుకే అనుమతులు ఉండగా సోమవారం కూడా సంతలో వ్యాపారం నిర్వహించటం, చిన్న వ్యానులో పశువుల్ని తోలటం పట్ల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

లక్షలు విలువ చేసే మెటీరియల్ రూ.10 వేలకా?

● అధికారులపై చర్యలు తీసుకోవాలి
● కలెక్టర్‌కు ప్రజాప్రతినిధుల ఫిర్యాదు

గంపలగూడెం: లక్షలు ఖరీదు చేసే మెటీరియల్‌ను రూ.10 వేలకు కట్టబెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 1978లో ఎన్ఎస్‌పి కాలువలు నిర్మించే సమయంలో అధికారుల క్వార్టర్స్, ఆఫీసు కార్యాలయానికి సంబంధించి తాత్కాలిక కట్టడాలు ఏర్పాటు చేశారు. అనంతరం వాటిని మండల అధికారులు స్వాధీనం చేసుకుంటారని చెప్పారు. అయితే మండల కార్యాలయ నిర్మాణాన్ని సాకుగా చూపించి తీర్మానం కూడా లేకుండా ఎంతో నాణ్యమైన లక్షలు విలువ చేసే సిమెంట్ రేకులు, ఐరన్ షట్టర్స్, నాపరాయిని వేలంపాట లేకుండానే రూ.10వేలకు ఎన్ఎస్‌పి ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్‌కు కట్టబెట్టడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈవిషయమై విచారణ జరిపి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని కోరారు. ఫిర్యాదు నకలును జాయింట్ కలెక్టర్, నూజివీడు ఆర్డీఓ, జిల్లాపంచాయతీ ఆఫీసర్‌కు, తహసీల్దార్‌కు అందజేశారు. మేడూరు, కొణిజర్ల, తునికిపాడు, కనుమూరు, నెమలి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అరిగెల ఏసోబు, రామకృష్ణ, సామ్యూల్, కృష్ణకుమారి, బొల్లా కరుణాకర్, ముత్తయ్య, మాజీ సర్పంచ్‌లు కావూరి వినయ్‌కుమార్, చావా వెంకటేశ్వరరావు, చెరుకు నర్సారెడ్డి తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

బిజారి మరణం టీడీపీకి తీరని లోటు

● సంతాప సభలో నేతల ఘన నివాళి



బిజారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఎ.కొండూరు: టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జరబల బిజారి అకాల మరణం పార్టీకి, గిరిజనులకు తీరని లోటని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. సోమవారం చీమలపాడు శివారు పెద్దతండాలో బిజారి సంతాపసభ జరిగింది. ఈసందర్భంగా బచ్చుల మాట్లాడుతూ, బిజారి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని తెలిపారు. సీసీ రోడ్లు నిర్మాణం పూర్తిచేస్తామని, అర్హులైన వారికి గిరిజన హక్కు పత్రాలు అందించడంతోపాటు తండాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పార్టీ నిర్ణయించిందన్నారు. ఎన్. స్వామిదాసు, ఏఎంసీ ఛైర్మన్ తాళ్ళూరి రామారావు, తాంతియాకుమారి, రమేష్‌రెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ వాసం మునియ్య నివాళులర్పించారు.